ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ
: fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
3-9-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 215 పేజీలు: 12 వెల: 6.50

ఇరాన్‌పై దాడులు భద్రతకు పెనుముప్పు
అయోధ్య రామమందిర్ సిఇఒగా జితేంద్ర మిశ్రా 9లో

## 'ఉత్తమ ఆంధ్ర!
యావత్ దేశం చూపు విశాఖ- అనకాపల్లి వైపే
మాట ఇచ్చానంటే కట్టుబడి పనిచేస్తా: సిఎం చంద్రబాబు
గొడ్డలి పార్టీకి ఉత్తరాంధ్ర ప్రజలు గట్టి సమాధానం చెప్పాలని పిలుపు 2లో



బుధవారం పాయకరావుపేట క్రాస్ రెగ్యులేటర్ వద్ద అడిక్ట్ గేట్‌ను స్విచ్‌ఆన్ ద్వారా ఎత్తి గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు విడుదల చేస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, బిజెపి చీఫ్ మాధవ్ తదితరులు

# ఉత్తరాంధ్రకు గోదావరి జలహారం

- అనకాపల్లికి చేరిన గోదారమ్మకు సిఎం జలహారతి
- జలం జీవం, జీవితం.. నీరుంటేనే సాగు బాగు
- సిఎంగా ఉన్న ప్రతిసారీ ప్రాజెక్టులకు, జలసంరక్షణకే ప్రాధాన్యం
- పాయకరావుపేట క్రాస్ రెగ్యులేటర్ వద్ద ఉత్తరాంధ్రకు నీటి విడుదల
- 4 జిల్లాల్లో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు
- పోలవరం ఎడమ కాలువలో జలాలకు సిఎం ప్రత్యేక పూజలు.. సాష్టాంగ నమస్కారం
- గోదావరి నీళ్లు తీసుకొచ్చిన ముఖ్యమంత్రికి ఉత్తరాంధ్ర రైతుల ధన్యవాదాలు

**నక్కపల్లి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్రలోకి అడుగుపెట్టాయి. పాయకరావుపేట వద్ద క్రాస్ రెగ్యులేటర్ నుంచి ప్రవహించిన గోదారమ్మకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించి జల హారతి ఇచ్చారు. పవిత్ర జలాలను శిరస్సుపై చల్లుకుని అనంతరం అక్కడే శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనకాపల్లికి గోదారమ్మ తరలి వచ్చిన భావోద్వేగ వాతావరణం మధ్య పోలవరం ఎడమ కాలువలో నిల్చుని గోదావరి జలాలకు పుష్పాలు, పసుపు కుంకుమ సమర్పించిన సిఎం చంద్రబాబు జలహారతి ఇచ్చారు. కాలువకు ఇరువైపులా పెద్ద సంఖ్యలో చేరిన స్థానికులు, రైతులు, మహిళలు పుష్పాలతో జలాలకు స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చారు. అరుణవర్ణంలో పరవళ్లు తొక్కుతూ వస్తున్న గోదావరి జలాలకు సిఎం సాష్టాంగ నమస్కారం చేశారు. గోదావరి జలాలు ఉత్తరాంధ్రకు చేరడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. గోదావరి జలాలకు జలహారతి అనంతరం క్రాస్ రెగ్యులేటర్ వద్దకు చేరుకుని స్థానిక రైతులతో కలిసి రెగ్యులేటర్ గేట్లను ఎత్తారు. ప్రస్తుతం ఎడమ కాలువ ద్వారా విడుదల చేసిన నీటితో తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, అనకాపల్లి జిల్లాల్లోని 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9.23 లక్షల మందికి తాగునీరు ఇచ్చేలా ప్రభుత్వం ప్రణాళిక చేసింది. తాండవ, వరహా, శారదా నదులతో పాటు ఏలేరు కాలువలపై సైఫన్లు, ఆక్విడెక్టులను నిర్మించింది. ఎడమ కాలువ కోసం ఇప్పటి వరకూ రూ.4192 కోట్లను ప్రభుత్వం వ్యయం చేసింది. ఎడమ కాలువ ద్వారా వచ్చిన నీటితో అనకాపల్లి వద్ద ఏలేరు కాలువతో పాటు జిల్లాలోని 110 చెరువులను నింపేలా జల వనరుల శాఖ ప్రణాళిక చేసింది. గోదావరి జలాలతో పుష్కర ఆయకట్టు పరిధిలో 1.48 లక్షల ఎకరాలు, ఏలేరు కింద 80 వేల ఎకరాలు, పంపా కింద 12 వేల ఎకరాలు, తాండవ, వరహా, మామిడి గెడ్డ ఆయకట్టు పరిధిలో ఉన్న 46,620 ఎకరాల స్థిరీకరణ జరుగనుంది. దీంతో పాటు విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని పారిశ్రామిక అవసరాలకు, తాగు, సాగునీటి అవసరాల కోసం 23.44 టిఎంసిల నీటిని తరలించేలా ప్రణాళిక చేసినట్టు సిఎంకు జల వనరుల శాఖ అధికారులు వివరించారు.

**ఉత్తరాంధ్రలో బీళ్లన్నీ ఇక పంటలే**

అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఉత్తరాంధ్రకు గోదావరి నీళ్లు వచ్చాయి. ఇక ఈ ప్రాంతంలోని బీళ్లన్నీ పంటలు పండుతాయని అన్నారు. అనకాపల్లి జిల్లాలో అడుగుపెట్టి ఉత్తరాంధ్రకు తరలి వచ్చిన గోదారమ్మకు ప్రణమిల్లుతున్నానని తెలిపారు. గోదావరి మూడు పాయలు గౌతమి, వశిష్ఠ, వైనతేయ సముద్రంలో కలుస్తుంటే.. ఇప్పుడు పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి గోదావరి తరలి వచ్చిందన్నారు. తూర్పు కనుమలు, అడవులు, నదులు, వాగులు, వంకలు, హైవేలను దాటుకుని అన్నవరం సత్య దేవుడి ఆశీస్సుల కోసం గోదారమ్మ ఇక్కడకు వచ్చిందని పేర్కొన్నారు. వచ్చే ఏడాదికి సింహాచలం అప్పన్న చెంతకు గోదావరి జలాలను తీసుకువెళతామని ఆపై అరసవల్లి సూర్యనారాయణ స్వామి వద్దకు తరలించి వంశధార వరకూ గోదావరిని జలాలను తరలిస్తామని చెప్పారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ, అనకాపల్లి జిల్లాల్లో సాగు, తాగునీటి అవసరాలు తీర్చేలా ప్రణాళిక రూపొందించామని సిఎం తెలిపారు. తొలి దశలో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల >>2

## నేతన్నలకు పెట్టుబడిగా నూలు సరఫరా

- చేనేతలపై ఆర్థిక భారం పడకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యం
- అర్హులందరికీ 'నేతన్నల సేవలో' సాయమందించండి
- 10 రోజుల్లోగా కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయండి
- 6న పెనుకొండలో ఆప్కో షో రూమ్ ఏర్పాటు
- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత



**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** చేనేతలకు ఆర్థిక మేలు కలిగించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, ఇందులో భాగంగా పెట్టుబడిగా నూలు అందజేయనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. దీనివల్ల నేతన్నలపై పెట్టుబడి భారం పడకుండా ఉంటుందన్నారు. నేతన్నల సేవలో పథకం కింద కొత్తగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, పది రోజుల్లోగా లబ్ధిదారులను ఎంపిక చేసి, ఆర్థికసాయం అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆప్కో, లేపాక్షి షోరూమ్‌ల్లో చేనేత ఉత్పత్తులు, హస్త కళారూపాల అమ్మకాలు >>2



- ప్రజలు, అధికారుల సహకారంతోనే సంక్షేమం, అభివృద్ధి పరుగులు
- ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్
- ఉండవల్లి నివాసంలో అధికారులు, కుటుంబ సభ్యులతో ఆత్మీయ విందు
- నర్సరావుపేట జెఎన్‌టియుకె కాలేజీలో నూతన హాస్టల్ భవనాలు ప్రారంభం
- రూ.70 కోట్ల వ్యయంతో విద్యార్థినీ, విద్యార్థులకు వసతి గృహాలు నిర్మాణం
- విద్యార్థినీ విద్యార్థులతో మంత్రి లోకేష్ మాటామంతీ, ఆపై సెల్ఫీ

## మోడల్ నియోజకవర్గంగా మంగళగిరి

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోనే అత్యుత్తమ నియోజకవర్గంగా మంగళగిరిని తీర్చిదిద్దుతామని నియోజకవర్గ ఎమ్మెల్యే, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అన్ని రంగాల్లో మంగళగిరి నెం.1గా ఉండాలనేది లక్ష్యమన్నారు. ఇందుకు అధికారుల సహకారం కావాలని పిలుపునిచ్చారు. మంగళగిరి నియోజకవర్గంలో పేదలకు శాశ్వత ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం విజయవంతానికి కృషిచేసిన అధికారులు, ఎంటిఎంసి, రెవెన్యూ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులతో మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసం వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వేదికలో ఆత్మీయ విందు సమావేశం నిర్వహించారు. ఇళ్ల పట్టాలపంపిణీ కార్యక్రమం విజయవంతానికి కృషిచేసిన అధికారులకు మంగళగిరి ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'నేను మంగళగిరిలో పుట్టలేదు, మంగళగిరిలో పెరగలేదు. 2019లో మంగళగిరిని నాసొంతం చేసుకున్నా. ఎన్నికలకు 21 రోజుల ముందు వచ్చాను. నేనెంటో ప్రజలకు అర్థంకాలేదు. ప్రజల సమస్యలు నేను తెలుసుకోలేకపోయాను. ఇంటి పట్టా హామీ ఇస్తే గెలుస్తానని చాలామంది నాయకులు చెప్పారు. సమస్యను అర్థం చేసుకోకుండా హామీ ఇవ్వలేనని చెప్పా. హామీ ఇస్తే నిలబెట్టుకోవడం నాకున్న అలవాటు. ఫలితంగా 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. ఐదేళ్ల ప్రజలతో కలిసి ప్రయాణించా. వారి సమస్యలు నేరుగా అర్థం >>2



## మంత్రి సత్యకుమార్‌కు బిజెపి కీలక బాధ్యతలు
'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాలకు దక్షిణాది రాష్ట్రాల ఇన్‌చార్జిగా నియామకం

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు బిజెపి అధిష్ఠానం కీలక బాధ్యతలు అప్పగించింది. ప్రధాని నరేంద్ర మోడీ 25 యేళ్ల ప్రజాసేవను పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించనున్న 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాలకు దక్షిణాది రాష్ట్రాల ఇన్‌చార్జిగా మంత్రి సత్యకుమార్‌ను నియమించింది. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు బిజెపి, ఎన్డీయే ప్రభుత్వాల ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంక్షేమ, సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ప్రజాసేవ, దేశాభివృద్ధి, 'వికసిత్ భారత్-2047' సంకల్పాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా ఈ అభియాన్‌లో పలు కార్యక్రమాలను రూపొందించారు. >>2

## జిఎస్ఎల్‌వి ఎఫ్17 విజయవంతం కావాలి


బుధవారం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో చైర్మన్

**తిరుమల,సెప్టెంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి ఆశీస్సులతో నేడు ప్రయోగించనున్న జిఎస్ఎల్‌విఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని కోరుకుంటూ ఇస్రో చైర్మన్ డివి నారాయణన్ తిరుమల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం శ్రీవారి పాదాల చెంత నమూనా రాకెట్‌ను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ఇస్రో చైర్మన్ డివి నారాయణన్,వెల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వీర ముత్తు ,డైరెక్టర్ ,మోహన్, యశోదలతో కలిసి ఆయన విఐపి దర్శన సమయంలో ఇస్రో చైర్మన్ నారాయణన్ తన బృందంతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు.

### టిటిడిలో కలకలం
## డిప్యూటీ ఇఒ ఇంట్లో ఎసిబి సోదాలు

- ఏకకాలంలో 4 చోట్ల తనిఖీలు
- భారీగా బంగారు డాలర్లు, ఆభరణాలు, వెండి వస్తువులున్నట్లు గుర్తింపు
- కీలక డాక్యుమెంట్లు, ఆస్తులు సీజ్
- నెల్లూరు కోర్టుకు లోక్‌నాథం తరలింపు
- ఆదాయానికి మించి ఆస్తులున్నాయని ఆరోపణలు

**తిరుమల, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలపై తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ మెండు లోకనాథం ఇంట్లో అవినీతి నిరోధకశాఖ (ఎసిబి) అధికారులు సోదాలు చేశారు. ఏడు బృందాలు బుధవారం ఉదయంనుండి రాత్రి వరకు ఈ సోదాలు ఏక కాలంలో నాలుగుచోట్ల చేపట్టడం కలకలంగా మారింది. ఈ సోదాల్లో భారీగా బంగారు డాలర్లు, ఆభరణాలు, వెండి ఆభరణాలున్నట్లు గుర్తించారు. తిరుపతిలోని ఎస్టీవినగర్ శాఖ ఎస్‌బిఐలో లాకర్‌ఉన్నట్లు కనుగొన్నారు. బుధవారం ఉదయం తిరుమల నుండి తిరుపతి పెద్ద కాపు లేఔట్‌లోని ఆయన ఇంటికి చేరుకున్న డిప్యూటీ ఇఒ లోకనాథం ఇంట్లో ఉన్న సమయం లోనే ఎసిబి అధికారులు ఈ >>2

### యువత కోసం
## 'జైకొట్టు'
జనసేన పార్టీ యువజన విభాగం ఆవిష్కరణ



- 'జైకొట్టు' పేరుతో లోగో, గేయం విడుదల
- ఇన్నాళ్లు నాయకులు, పార్టీల కోసం జిందాబాద్ కొట్టాం
- ఇకపై యువత కోసం జై కొడదాం అంటూ జనసేనాని పిలుపు
- జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆడియో సందేశం వినిపించిన మంత్రి నాదెండ్ల
- పిఠాపురం గడ్డపై దద్దరిల్లిన 'జై జనసేన'... వేలాది బైకులతో భారీ ర్యాలీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** పవన్ కల్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి, జై జనసేన, జిందాబాద్ తదితర జైజై ధ్వానాలు, మరోవైపు భారీ మోటార్ సైకిల్ ర్యాలీల వంటి హర్షాతిరేకాలు మధ్య జనసేన పార్టీ యువజన విభాగం 'జై కొట్టు' ఆవిష్కరణ కాకినాడ జిల్లా పిఠాపురంలో ఎంతో అట్టహాసంగా జరిగింది. ప్రతిష్ఠాత్మకంగా పండుగ వాతావరణంగా ఏర్పాటు చేసిన ఈ ఆవిష్కరణోత్సవానికి పిఠాపురం పట్టణం జనసేన నినాదాలతో హోరెత్తింది. పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ >>2

### తెలుగురాష్ట్రాల్లో పెరగనున్న
## సిమెంట్ ధరలు
సెప్టెంబరు 5 నుంచి బస్తాకు రూ.30-40 పెంపు

**హైదరాబాద్, సెప్టెంబరు 2:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో సిమెంట్ ధరలు మరోసారి పెరిగే అవకాశం కనిపిస్తోంది. సెప్టెంబర్ 5 నుంచి 50 కిలోల సిమెంట్ బస్తాపై హోల్‌సేల్ ధరలను రూ.3040 వరకు పెంచేందుకు సిమెంట్ తయారీ సంస్థలు సిద్ధమవుతున్నట్లు డీలర్ల సమాచారం. పెరిగిన ముడిసరుకు వ్యయాలు, ప్యాకేజింగ్, రవాణా ఖర్చులతో పాటు రానున్న పండుగల సీజన్‌లో డిమాండ్ పుంజుకుంటుందన్న అంచనాలు ఈ ధరల పెంపునకు కారణంగా తెలుస్తోంది. ప్రతిపాదించిన ధరల పెంపు అమల్లోకి వస్తే ఏపీ, తెలంగాణలో హోల్‌సేల్ సిమెంట్ ధరలు సుమారు 10 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది.ప్రస్తుతం 50 కిలోల బస్తా సుమారు రూ.285గా ఉన్న ఏ కేటగిరీ సిమెంట్ ధర రూ.315కు చేరే అవకాశం ఉంది. అంటే బస్తాకు రూ.30 లేదా దాదాపు 10.5 శాతం పెంపు ఉండొచ్చు.అలగే ప్రస్తుతం రూ.250 వద్ద ఉన్న బీకేటగిరీ సిమెంట్ ధర రూ.275కు పెరిగే అవకాశం ఉంది. ఇది సుమారు 10 శాతం పెరుగుదల.అయితే కంపెనీలు బస్తాకు రూ.3040 వరకు పెంచాలని భావిస్తున్నప్పటికీ, వాస్తవ పెంపు బ్రాండ్, కేటగిరీని బట్టి మారే అవకాశం ఉందని డీలర్లు చెబుతున్నారు.దక్షిణ భారతంలో ఇప్పటివరకు ఇదే భారీ పెంపుఏపీ, తెలంగాణలో ప్రతిపాదించిన ధరల పెంపు దక్షిణ భారతంలోని ఇతర రాష్ట్రాల్లో ఇటీ >>2






# ఉత్తరాంధ్రకు గోదావరి జలహారం

>> మందికి తాగునీరు అందేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. పోలవరం ఎడమ కాలువ నిర్మాణానికి ఇప్పటివరకు రూ.4,192 కోట్లు ఖర్చు చేశామని చంద్రబాబు తెలిపారు. మరో రూ.800 కోట్లు ఖర్చు చేసి మొత్తం పనులు పూర్తి చేస్తామన్నారు. ఏలేరు కాలువపై సైఫన్, పంపా, తాండవ, వరాహ నదులపై ఆక్విడెక్టులు నిర్మించి కాలువ పనులు పూర్తి చేశామని చెప్పారు. తాళ్లపాలెంలో భూ వివాదాన్ని పరిష్కరించి నిర్వాసితులకు పునరావాసం కల్పించామన్నారు. లెఫ్ట్ కెనాల్‌లో ప్రవహిస్తున్న ప్రతి నీటి చుక్క వెనుక ఇంజినీర్ల ప్రతిభ, కార్మికుల కష్టం, రైతుల నిరీక్షణ, నిర్వాసితుల త్యాగం, ప్రభుత్వ సమర్థత ఉన్నాయని సిఎం పేర్కొన్నారు.

**కూటమి వచ్చాక పోలవరానికి శాప విముక్తి**

2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం ప్రాజెక్టు సాకారం కావడానికి ఏడు ముంపు మండలాలను రాష్ట్రంలో విలీనం చేసేలా కృషి చేశానని సిఎం చంద్రబాబు తెలిపారు. ప్రతి సోమవారాన్ని పోల వారంగా మార్చుకుని 2019 వరకు 72 శాతం పనులు పూర్తి చేశామని చెప్పారు. 2019లో అధికారంలోకి వచ్చిన గొడ్డలి పార్టీ పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసిందన్నారు. డయాఫ్రాం వాల్ కొట్టుకు పోయిందని అన్నారు. 2024లో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించడం ద్వారా ప్రజలే పోలవరానికి శాప విముక్తి కల్పించారని అన్నారు. రాష్ట్రంలో ఏ మంచి జరిగినా తామే చేశామంటూ గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారానికి పాల్పడుతోందని అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు, వెలిగొండ ప్రాజెక్టులు తామే కట్టామని చెప్పుకుంటోందని అన్నారు. ప్రజలు ఛీ కొట్టినా ఆ పార్టీకి సిగ్గు రావటం లేదన్నారు. అనకాపల్లికి నీరు కూడా తామే చేశామని చెప్పుకుంటారని పోలవరం పూర్తి అయితే మా గొప్పే అంటారన్నవారు. నేర చరిత్ర ఉన్న గొడ్డలి పార్టీది విధ్వంసమే అసలు నైజమని ముఖ్యమంత్రి అన్నారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తీసుకురావడం అంత సులభంగా జరగలేదని, గంటలు, రోజుల వారీగా లక్ష్యాలు పెట్టుకుని పనులు పరుగులు పెట్టించామని తెలిపారు. ఎడమ ప్రధాన కాలువను మరింత విస్తరించి ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి అనుసంధానం చేస్తామని చంద్రబాబు చెప్పారు. రూ.3,200 కోట్లతో ఉత్తరాంధ్రలోని 12 ప్రధాన ప్రాజెక్టులను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. వచ్చే మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని తెలిపారు. గత రెండేళ్లలో సాగునీటి రంగంలో రూ.25 వేల కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. గోదావరి కృష్ణా సహా రాష్ట్రంలోని అన్ని నదులను అనుసంధానం చేసి తెలుగు తల్లికి జల హారతి ఇస్తానని సిఎం చంద్రబాబు ప్రకటించారు. చంద్రబాబు అనే నేను 2015 సెప్టెంబరు 16న పట్టిసీమ ప్రాజెక్టును పూర్తి చేసి గోదావరి జలాలను కృష్ణాడెల్టాకు తీసుకెళ్ళానని, 2017 ఆగస్టు 15న పురుషోత్తపట్నం ఎత్తిపోతలను ప్రారంభించామని గుర్తుచేశారు. ఇప్పుడు చంద్రబాబు అనే నేను 2026 సెప్టెంబరు 2న గోదావరి జలాలను అనకాపల్లికి తీసుకువచ్చానని ముఖ్యమంత్రి అన్నారు. తాను సిఎంగా ఉన్న ప్రతిసారీ సాగునీటి ప్రాజెక్టులు, నీటి సంరక్షణ కోసమే పనిచేశానని వివరించారు.

**ఇక ఉత్తరాంధ్రకే వలసలు**

నీరు పుష్కలంగా ఉంటే పరిశ్రమలు, ఉద్యోగాలు, ఉపాధికి భద్రత ఉంటుందని సిఎం చంద్రబాబు చెప్పారు. విశాఖ, అనకాపల్లి ప్రాంతాల్లో భారీ పెట్టుబడులు రానున్నాయని తెలిపారు. ఆరు నెలల క్రితం అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశామని గుర్తుచేశారు. పెద్ద డేటా సెంటర్లు, ఐటీ కంపెనీలు వస్తున్నాయని, ఆసియా మొత్తాన్ని అనుసంధానించే సబ్‌సీ కేబుల్ కనెక్టివిటీ కూడా రానుందని తెలిపారు. హార్బర్లు, మూలపేట పోర్టుల ద్వారా తూర్పు తీరాన్ని మధ్య భారత్‌తో అనుసంధానిస్తామన్నారు. హైదరాబాద్ సమీపంలోని రంగారెడ్డి తరహాలో అనకాపల్లి అభివృద్ధికి చిరునామాగా మారుతుందని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర నుంచి వలసలు వెళ్లడం కాదు.. ఉత్తరాంధ్రకే వలసలు వచ్చే పరిస్థితి వస్తుందని. ఉత్తరాంధ్ర ఉన్నతాంధ్రగా మారుతుందని ముఖ్యమంత్రి వివరించారు. విశాఖ ఇక ఏఐ పట్నంగా మారుతుందని సిఎం తెలిపారు. గూగుల్ హబ్‌గా, నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా, పరిశ్రమలు, వ్యవసాయ రంగాలతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి చిరునామాగా నిలుస్తుందని చెప్పారు. డేటా సెంటర్లకు నీరు, విద్యుత్ కొరత వస్తుందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

డేటా సెంటర్లకు అవసరమైన నీటితో పోలిస్తే పోలవరం ఎడమ కాలువ ద్వారా వచ్చే నీటి సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. అన్ని డేటా సెంటర్లకూ కేవలం 5 టిఎంసిల నీరు సరిపోతుందని, ఎడమ కాలువ ద్వారా రోజుకు 2 టిఎంసిల నీరు తీసుకెళ్లే సామర్థ్యం ఉందని అన్నారు.

అనంతరం డి.సిఎం పవన్ కల్యాణ్‌కు సభా వేదిక నుంచి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి, ఎడమ కాలువను వేగంగా పూర్తి చేసేందుకు కృషి చేసిన జలవనరులశాఖ ఇంజనీర్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు సహా మంత్రులు నిమ్మల రామా నాయుడు, వంగలపూడి అనిత, పి.నారాయణ, కె.అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, కె.పార్థసారధి, ఎంపిలు విజయ్, సిఎం రమేశ్ సహా ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

# 'ఉత్తమ ఆంధ్ర!

**నక్కపల్లి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** భారతదేశ మొత్తం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ-అనకాపల్లి వైపు చూసే విధంగా అభివృద్ధి కనిపిస్తుందని మాట ఇచ్చారంటే ఆ మాటను అనుకున్న సమయానికి నెరవేర్చడమే ప్రధాన ఆశయమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పోలవరం ఎడమ కాలువ జల హారతి కార్యక్రమంలో భాగంగా పిఎల్ పురం మార్కెట్ వద్ద జరిగిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా తర్వాత తలసరి ఆదాయం విశాఖపట్నం దేనిని అసూయపడి విధంగా ఉంటుందని అన్నారు. అనకాపల్లి అభివృద్ధి ఒక విజన్ అని ఉపయోగించుకోవాలని ఉపయోగించుకోకపోతే నష్టపోతారని, ఉత్తరాంధ్రకు వలసలు అధికంగా ఉండడని ఆ వలసలు రానున్నకాలంలో ఉండవని ఇది రాసిపెట్టుకోవాలని ప్రజలు పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర 'ఉత్తమ ఆంధ్ర' అవుతుందని జోష్యం చెప్పారు. గొడ్డలి పార్టీ నాయకుడు రూ.500 కోట్లు ఖర్చుపెట్టి రుచుకుంటలో ప్యాలెస్ పట్టుకున్నారని, ఆ రూ.500 కోట్లు అభివృద్ధికి ఉపయోగిస్తే ఎంతో ఉపయోగపడేదని అన్నారు. పేటిఎం బ్యాచ్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వాళ్లకు అభివృద్ధి కనిపించదని అన్నారు.

**జల విజయం.. ప్రజల విజయం**

'హామీ ఇచ్చాను చేసి చూపానని, నీటి విలువ తెలుసు సాగు నీరు ఉంటే ఎన్ని అభివృద్ధి మన కళ్ల ముందు చూడవచ్చు. ఒక్కసారి ఆలోచించాలని ఆ ఆలోచనతోనే గోదావరి నుంచి పోలవరానికి నీరు తీసుకురావడం జరుగుతుందని ఇదొక చరిత్రలో నిలిచిపోయిన రోజు అని సిఎం చంద్రబాబు అన్నారు. నిర్వాసితులకు ఒక్క పైసా కూడా ఇవ్వలేని గొడ్డలి పార్టీ పేటిఎం బ్యాచ్ ద్వారా అంతా మేమే చేశామనే ప్రగల్బాలు పలకడానికి సిద్ధంగా ఉంటారని వారికి సిగ్గులేదని అన్నారు. రైతులు అందరి త్యాగంతో పాటు అధికారులు కృషి నిర్వాసితులు త్యాగం ఉన్నదని అన్నారు. ఈ గోదావరి జలాలు పోలవరం ద్వారా ఉత్తరాంధ్ర నదులు అన్నిటికీ అనుసంధానం చేస్తామని 12 ప్రాజెక్టులను పూర్తి చేస్తామని అన్నారు. 3200 కోట్లు ఖర్చు చేయనున్నామని 2028 నాటికి ఈ 12 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టులను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తానని చంద్రబాబు నాయుడు సభలో చెప్పారు. ఒకసారి రాష్ట్ర ప్రజలకు మాటిచ్చాను అంటే ఆరు నూరైనా ఆ మాట నెరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తానని పునరుద్ఘాటించారు.

**సభలో హోరెత్తిన ఎత్తున నినాదాలు:**

పోలవరం ఎడమ కాలువకి జలహారతి కార్యక్రమంలో భాగంగా జల హారతి ఇచ్చేందుకు పాయకరావుపేట ప్రాంతానికి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిఎల్‌పురం వద్ద జరిగిన సభలో భారత్ మాతాకీ జై తెలుగు తల్లికి జై అంటూ ఇచ్చిన నినాదాలు సభ మొత్తం మారుమ్రోగింది.

# యువత కోసం 'జైకొట్టు

>> కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం వేదికగా యువజన విభాగం కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ముఖ్యఅతిథి, జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా 'జై కొట్టు' యువజన విభాగాన్ని ఆవిష్కరించారు. యువజన విభాగం ఆవిష్కరణ పురస్కరించుకుని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా ఆడియో సందేశం అందించారు. యువత రాజకీయ, సామాజిక మార్పులో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కేవలం నాయకులు, రాజకీయ పార్టీల కోసం నినాదాలు చేయడం కాకుండా సమాజం, యువత భవిష్యత్తు, మార్పు కోసం పనిచేసే దిశగా ముందుకు సాగాలని సూచించారు.

'దేహీ అని దేనికైనా చేతులు చాపవద్దు.. దేశం కోసం పనిచేసే చేతులు కావాలి" అంటూ యువతలో సేవాభావం, స్వావలంబన పెరగాలని ఆకాంక్షించారు. 'నేను ఎక్కడ ఉన్నాను అని ప్రశ్నార్థకం వద్దు... ఇక్కడే ఉన్నాను అని అస్తిత్వం పిడికిలి కావాలి' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఇన్నాళ్లూ నాయకులు, రాజకీయ పార్టీల కోసం నినాదాలు చేశామని, ఇకపై యువత కోసం, వారి భవిత కోసం, మార్పు కోసం, ప్రజల తీర్పు కోసం 'జైకొట్టు' అని నినదించాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. పట్టువదలని ప్రజల కోసం పోరాడే సేనకు జై కొట్టాలని, సమాజంలో మార్పు కోసం యువత ముందుండాలని ఆకాంక్షించారు. యువతలో రాజకీయ చైతన్యంతోపాటు బాధ్యత, సేవా దృక్పథం పెంపొందించాలని తన సందేశం ద్వారా స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా జనసైనికులు, యువత తరలివచ్చారు. వేలాది బైకులతో నిర్వహించిన ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జెండాలు చేతబూనిన యువకులు 'జై జనసేన', 'జై పవన్‌కల్యాణ్' నినాదాలతో పిఠాపురం పురవీధులను హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంపి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తలాటం సత్య, జనసేన నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెరగనున్న సిమెంట్ ధరలు

>> వల జరిగిన పెంపుతో పోలిస్తే గణనీయంగా ఎక్కువగా ఉంది. ఆగస్టులో తమిళనాడు, కేరళ, కర్ణాటకలో సిమెంట్ తయారీ సంస్థలు బస్తాకు సుమారు రూ.10 వరకు ధరలు పెంచాయి.ప్రస్తుతం తమిళనాడులో సిమెంట్ బస్తా ధర రూ.310-315, కేరళలో రూ.320, కర్ణాటకలో రూ.320-330 వరకు ఉంది.ఈ నేపథ్యంలో ఏపీ, తెలంగాణలో రూ.3040 పెంపు అమలైతే, దక్షిణ భారతంలోని ఇతర మార్కెట్లలో ఇటీవలి ధరల పెరుగుదల కంటే ఇది చాలా ఎక్కువగా ఉంటుంది.ప్యాకేజింగ్, రవాణా ఖర్చుల భారంప్యాకేజింగ్, రవాణా ఖర్చులు పెరగడంతో సిమెంట్ కంపెనీలపై ఇన్‌పుట్ వ్యయాల భారం పెరిగింది. ఈ నేపథ్యంలో ధరలను పెంచేందుకు కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి.

ఇప్పటికే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో సిమెంట్ ధరలు సగటున 50 కిలోల బస్తాకు సుమారు రూ.15 మేర పెరిగాయి. ప్రాంతాల వారీగా చూస్తే తూర్పు భారత్‌లో బస్తాకు సుమారు రూ.27 వరకు పెంపు నమోదైంది. పశ్చిమ, ఉత్తర, దక్షిణ భారతావనిలో రూ.13-15 వరకు, మధ్య భారత్‌లో రూ.79 వరకు ధరలు పెరిగాయి. పెరిగిన ఇన్‌పుట్ వ్యయాల ప్రభావాన్ని భర్తీ చేసేందుకు సిమెంట్ కంపెనీలు 50 కిలోల బస్తాకు మరో రూ.35-40 వరకు ధర పెంచాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.పెరిగిన వ్యయాల ప్రభావం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి, రెండో త్రైమాసికాల్లోనూ కొనసాగవచ్చని, అందువల్ల కంపెనీల మార్జిన్లను కాపాడుకోవడంలో ధరల పెంపు కీలక అంశంగా మారుతుందని వారు పేర్కొంటున్నారు.

హైదరాబాద్‌కు చెందిన సిమెంట్ డిస్ట్రిబ్యూటర్స్ డీలర్ ఒకరు మాట్లాడుతూ ఏపీ, తెలంగాణలో ప్రతిపాదించిన ధరల పెంపునకు పెరుగుతున్న వ్యయాలతో పాటు పండుగల సీజన్‌లో డిమాండ్ పెరుగుతుందన్న అంచనా కూడా కారణమని తెలిపారు. పండుగల సీజన్ కంపెనీలకు అధిక ధరలను అమలు చేసేందుకు అనుకూలమైన అవకాశాన్ని కల్పించవచ్చని పేర్కొన్నారు.



# సజావుగా జిఎస్ఎల్‌వి ఎఫ్-17 కౌంట్ డౌన్ - రేపే ప్రయోగం

**సూళ్లూరుపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట నుంచి శుక్రవారం వేకువ జామున 2 గంటల 55 నిమిషాలకు జిఎస్ఎల్వి ఎఫ్ 17 రాకెట్ ప్రయోగం జరుగునున్నది. ఇందుకు సంబంధించి కౌంట్ డౌన్ బుధవారం రాత్రి 11 గంటల 25 నిమిషాలకు ప్రారంభమైంది. ఈ ప్రయోగం ద్వారా అత్యంత ఆధునిక నితతయారైన భారతదేశ ప్రప్రథమ భూ పరిశీలన ఇఒఎస్05 ఉపగ్రహాన్ని కక్షలోకి ప్రవేశపెట్టనున్నారు. శ్రీహరికోటలోని రెండవ లాంచ్ పాడ్ నుంచి ఈ ప్రయోగం జరగనున్నది. మూడు దశల్లో ఈ ప్రయోగం ఉంటుంది. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. గత జిఎస్ఎల్వి ప్రయోగాల్లో ఎదురైన సాంకేతిక లోపాలను అధిగమించి ప్రస్తుత ప్రయోగాన్ని విజయవంతం చేసేందుకు ఇస్రోశాస్త్రవేత్తలు శ్రమిస్తున్నారు. ఇఓఎస్ 5 ఉపగ్రహం సబ్ జిఒ సింక్రోనోస్ ట్రాన్స్ఫర్ ఆర్బిట్ లోకి ప్రవేశపెట్టిన అనంతరం అక్కడి నుంచి భూస్థిర కక్షలోకి చేరుకుంటుంది. అత్యంత కీలకమైన ఈ ఉపగ్రహం 2367 బరువు కలిగి రోదసిలో 36 వేల కిలోమీటర్ల ఎత్తు నుంచి తన సేవలను అందిస్తుంది. రోదసిలో 7 నుండి 10 సంవత్సరాల కాలం ఉండి సేవలందించే విధంగా ఈ ఉపగ్రహానికి శాస్త్రవేత్తలు రూపకల్పన చేశారు. భారతదేశ రక్షణ రంగానికి కవచముల పని చేయనున్నది. అలాగే ప్రకృతి వైపరీత్యాలు, వ్యవసాయం, వాతావరణ మార్పులు అనే అంశాలపై ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించిచేరవేస్తుంది. గతంలో విఫలమైన జిసాట్ 1మిషన్‌కు ప్రత్యామ్నాయంగా ఈ ఉపగ్రహాన్ని రూపొందించారు.

# డిప్యూటీ ఇఒ ఇంట్లో ఎసిబి సోదాలు

>> సోదాలకు దిగారు. ఎసిబి కేంద్ర కార్యాలయానికి అందిన ఫిర్యాదులపై నెల్లూరు ఎసిబి న్యాయస్థానం వారెంట్‌పై తిరుపతి ఎసిబి డిఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆలయ డిప్యూటీ ఇఒపై ఎసిబి అధికారులు ఈ సోదాలు చేపట్టారు. దీంతో టిటిడిలో మిగిలిన అవినీతి తిమింగళాలైన పరిపాలన భవనంలోని కొందరు ఎఇఒలు, సూపరింటెండెంట్లు, తిరుమలలో ఆలయంలో ఓ ఉద్యోగి, అదనపు ఇఒ కార్యాలయంలో ఒక సూపరింటెండెంట్, గతంలో తిరుమలలో జెఇఒ కార్యాలయంలో పనిచేసిన ఇద్దరు సూపరింటెండెంట్‌లు కూడా ఇదివరకే ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలు రావడంతో వీరందరికీ ఇప్పుడు ఎసిబి దడ పుట్టించేలా మారింది. టిటిడిపై ఎసిబి కొరఢా ఝుళిపించడానికి సాధారణంగానే సాహసం చేయదు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనాలు ప్రోటోకాల్ ప్రధానంగా నడుస్తుంది. టిటిడి వ్యవహారాల్లో బోర్డు కీలకం. ఆ తరువాత ఐఎఎస్ స్థాయి అధికారి ఇఒగా వ్యవహరిస్తుంటారు. వీరి అనుమతితోనే టిటిడిలో అవినీతి తిమింగళాలపై ఎసిబి నిఘా ఉంచడం జరుగుతుంది. అలాంటిది అటెండర్ స్థాయి ఉద్యోగి కూడా టిటిడిలో లక్షలాదికారుల జాబితాలో ఉన్నారంటే అతిశయోక్తి లేదు.

**15 యేళ్ల తరువాత ఎసిబి దాడులు:**

రాష్ట్రప్రభుత్వ పరిపాలన తరహాలో ధార్మిక సంస్థ టిటిడిలో మినీ సచివాలయం నడుస్తోంది. ఇక్కడ దేవుని దర్శనాలే అత్యంత ప్రధానం. అలాంటిది ఎసిబి అధికారులు 15 యేళ్ల తరువాత మళ్లీ టిటిడిలో డిప్యూటీ ఇఒ హోదా అధికారిపై ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే సోదాలు చేయడం విశేషం. 2011వ సంవత్సరంలో తిరుపతిలోని కోదండరామస్వామి ఆలయ డిప్యూటీ ఇఒగా పనిచేసిన భూపతిరెడ్డిపై ఇదే ఆరోపణలపై ఎసిబి దాడులు చేసిన విషయం విదితమే. తాజాగా తిరుమల ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ఇంటిపై ఎసిబి సోదాలకు దిగింది. బుధవారం ఉదయం నుండి రాత్రి వరకు కొనసాగిన ఈ దాడుల్లో లోకనాథం ఇంటితోబాటు ఆయన బావమరుదుల ఇళ్లపై, తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం చెల్లూరులోని ఆయన సోదరుడు ఇంటిపై ఈ దాడులు జరిగాయి. రాత్రి వరకు ఇంట్లో భారీగా వెండి ఆభరణాలు, బంగారు డాలర్లు, ఆభరణాలు, ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు. ఈ ఆస్తులు విలువ ఏ మేరకు ఉంటుందనేది ఎసిబి నిర్ధారించలేదు. తిరుమల ఆలయ డిప్యూటీ ఇఒపై ఎసిబి సోదాలు మాత్రం పెద్ద దుమారం రేపింది.

**సుదీర్ఘకాలంగా పలు కీలక హోదాల్లోనే:**

టిటిడిలో ఎఇఒ స్థాయి అధికారి నుండి డిప్యూటీ ఇఒ స్థాయివరకు ఎదిగిన లోకనాథం విధి నిర్వహణలో కొంతవరకు నిక్కచ్చిగా వ్యవహరించేవాడని ఉద్యోగవర్గాల్లో చర్చ. అంతేగాక టిటిడిపై పట్టు కూడా కలిగి ఉన్నాడని, ఎక్కడా తన విధి నిర్వహణలో ఆరోపణలు కూడా లేవనేది ఉద్యోగుల వాదన. డిప్యూటీ ఇఒ హోదాలో మెండు లోకనాథం గత వైసిపి ప్రభుత్వ హయాం నుండి గత ఏడాది అక్టోబర్ వరకు తిరుమల శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒగా పనిచేశారు. ఆయనకు ఆలయంపై పట్టు కూడా ఉంది. పై అధికారులతో సఖ్యతగా మెలిగేవాడని చెబుతున్నారు. ఆ సమయంలో ఆయన్ను తిరుమల ఆలయం నుండి తిరుపతి గోవిందరాజస్వామి ఆలయానికి డిప్యూటీ ఇఒగా బదిలీ చేశారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్‌ను తిరుమల శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒగా అప్పటి ఇఒ సింఘాల్ నియమించారు. అయితే ఆ తర్వాత మళ్లీ బదిలీలు చేపట్టగా లోకనాథం తిరుచానూరు ఆలయం నుండి తిరుమల శ్రీవారి ఆలయానికి డిప్యూటీ ఇఒగానే కొనసాగుతున్నారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్లు ఎసిబి అధికారులు వెల్లడించినా ఏమేరకు ఉన్నాయనేది మీడియాకు వివరాలు ఇవ్వలేదు. కాగా రాత్రి డిప్యూటీ ఇఒ లోకనాథంను నెల్లూరు ఎసిబి కోర్టుకు తరలించారు.

# కీలక బాధ్యతలు

>> దక్షిణాది రాష్ట్రాల్లో ఈ కార్యక్రమాల సమన్వయం, అమలు, పర్యవేక్షణ బాధ్యతలను మంత్రి సత్యకుమార్ నిర్వహించనున్నారు. ఈ అభియాన్‌లో భాగంగా 'ఆశీర్వాద్ కా దియా', 'నమో సేవా గాథ', 'ఆంగన్ కా ఉత్సవ్', 'కహానీ బద్లావ్ కి సేవా జ్యోతి యాత్ర' వంటి పలు సేవా, ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. ప్రజలను భాగస్వామ్యంచేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా అభియాన్ కొనసాగనుంది. ఈ నేపథ్యంలో తమిళనాడులోని తిరుచిరాపల్లిలో జరగనున్న రాష్ట్రవ్యాప్త కార్యశాలలో మంత్రి సత్యకుమార్ పాల్గొననున్నారు. దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించిన కార్యక్రమాలపై ఈ కార్యశాలలో చర్చించి అభియాన్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నట్లు తెలుస్తోంది.

## వారం - వర్జ్యం

03-09-2026, గురువారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
శ్రావణం మాసం, దక్షిణాయణం,
వర్ష ఋతువు, కృష్ణపక్షం, పుబ్బ కార్తె,
తి.సప్తమి రా.2.24
న.కృత్తిక రా.12.28
వ.మ.1.05 - మ.2.36
దు.1. ఉ.10.02-ఉ.10.52
దు.2. మ.2.54-మ.3.43
రాహు. మ.1.30-మ.3.00
శుభ ఉ.8.00-ఉ.9.00

## వార్తాఫలం

**మేషం :** ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం లభిస్తుంది. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**వృషభం :** పనులలో జాప్యం జరిగినా సన్నిహితుల సహాయంతో పూర్తి చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**మిథునం :** దీర్ఘకాలిక ఋణాలు తీరి ఊరట చెందుతారు. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది.

**కర్కాటకం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. విలువైన వస్తువులు, వాహనాలు కొనుగోలు చేస్తారు.

**సింహం :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. గృహ నిర్మాణ ఆలోచనల్లో తొందరపాటు వద్దు. ధనలాభం.

**కన్య :** విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి.

**తుల :** పనులలో ఏర్పడిన ఆటంకాలు తొలగుతాయి. సోదరులతో ఏర్పడిన ఆస్తి వివాదాలు పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఉద్యోగాలలో అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు.

**ధనుస్సు :** ఉద్యోగ, వివాహ యత్నాలు సానుకూలం. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. కోపతాపాలకు దూరంగా వుండండి.

**కుంభం :** ఋణాలు తీరుస్తారు. ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు . వస్తు సేకరణ.

**మీనం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థిక ప్రగతి సాధిస్తారు.ఆస్తిలాభం పొందుతారు.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మోడల్ నియోజకవర్గంగా మంగళగిరి

>> చేసుకున్నా. అందులో ప్రధాన సమస్య శాశ్వత ఇంటి పట్టాల పంపిణీ. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత భూహక్కు కల్పించాలని ఇక్కడి ప్రజలు కోరారు. శాశ్వత ఇంటి పట్టాలు అందిస్తామని 2024 ఎన్నికల్లో హామీ ఇచ్చా. దేవుడి దయ, ప్రజల ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. సుమారు 6వేల కుటుంబాలకు అందరం కలిసికట్టుగా న్యాయం చేశాం. నేను బలంగా నమ్మేది టీమ్ వర్క్ ని. కలిసికట్టుగా పనిచేస్తే చేస్తే ఏదైనా సాధించగలుగుతాం." అని పేర్కొన్నారు.

**మంగళగిరి ప్రజల తరపున అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా**

దేశం మొత్తం మంగళగిరి వైపు చూసే విధంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చా. ప్రభుత్వం నుంచి పైసా తీసుకోకుండా నిడమర్రు పాఠశాలను అభివృద్ధి చేశాం.అంగన్వాడీ సెంటర్ల ఆధునీకరణ, పిఎం సూర్యఘర్ కింద కార్యక్రమాలు చేస్తున్నాం. సమిష్టిగా పనిచేస్తే ఎన్ని అద్భుతాలు చేయవచ్చో ఇదో ఉదాహరణ. భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించాం. తాగునీటి పైప్‌లైన్ కార్యక్రమం చేపడుతున్నాం" అని మంత్రి లోకేష్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంటిఎంసి కమిషనర్ షేక్ అలీం బాషా, అడిషనల్ కమిషనర్ కె.వెంకటేశ్వరావు, కలెక్టరేట్ ఈసెక్షన్ సూపరింటెండెంట్ రవి కుమార్, మంగళగిరి తహశీల్దార్ కే.దినేష్ రాఘవేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

**నర్సరావుపేట జెఎన్‌టియుకె కాలేజీలో నూతన హాస్టల్ భవనాలు ప్రారంభం**

పల్నాడు జిల్లాలో బుధవారం మంత్రి నారా లోకేష్ పర్యటించారు. నర్సరావుపేట మండలం కాకాని గ్రామంలోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, కాకినాడ(జెఎన్‌టియుకె) యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థినీ, విద్యార్థులకు గౌతమి, కృష్ణవేణి, నాగార్జున పేర్లతో నూతనంగా నిర్మించిన మూడు హాస్టల్ భవనాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రూ.70 కోట్ల వ్యయంతో 1,600 మంది విద్యార్థినీ, విద్యార్థులకు అత్యాధునిక వసతులతో నిర్మించిన నూతన వసతి గృహాలను మంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ వి.సంజనా సిమ్హా, జెఎన్‌టియుకె వైస్ ఛాన్సలర్ సిఎస్ఆర్కే ప్రసాద్, రాజ్యసభ ఎంపి భాష్యం రామకృష్ణ, మంత్రి గొట్టిపాటి రవికుమార్, నర్సరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు చదలవాడ అరవిందబాబు, జీవీ ఆంజనేయులు, జూలకంటి బ్రహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నలకు పెట్టుబడిగా నూలు సరఫరా

>> పండగల నేపథ్యంలో డిస్కౌంట్ సేల్స్ ప్రారంభించాలని ఆయా శాఖల అధికారులకు స్పష్టం చేశారు. ఖాదీ గ్రామీణా పారిశ్రామిభివృద్ధి బోర్డు ద్వారా అందజేసే స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుపై గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో బుధవారం చేనేత, జౌళి శాఖ, గ్రామీణ ఖాదీ బోర్డు అధికారులతో మంత్రి సవిత సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల్లో చేపట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు వివరించారు.ఇందులో భాగంగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సిఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకం అమలులో భాగంగా తొలి విడతగా 71,536 మంది నేతన్నలకు రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందించామన్నారు. అర్హులైన మరింత మందికి ఈ పథకాన్ని వర్తింపజేయాలన్న ఉద్దేశంతో దరఖాస్తులు స్వీకరించగా, 36,632 మంది అప్లయ్ చేసుకున్నారన్నారు. రాబోయే పది రోజుల్లో వారిలో అర్హులను గుర్తించి, వీలైనంత తొందరగా రెండో విడత నేతన్నల సేవలో పథకం ద్వారా వారికి ఆర్థిక సాయం అందించాలని చేనేత, జౌళి శాఖాధికారులను ఆదేశించారు.నేతన్నలు తయారు చేసిన చేనేత ఉత్పత్తులు కొనుగోలు చేసిన తరవాత ఆప్కో అధికారులు సరఫరా చేసిన నూలు మొత్తాన్ని మినహాయించుకుని మిగిలిన చెల్లింపులు చేయాలన్నారు. ముందుగా నూలు అందజేయడం వల్ల నేతన్నలపై పెట్టుబడి భారం తగ్గుందని మంత్రి సవిత తెలిపారు.

**6న పెనుకొండలో ఆప్కో షో రూమ్ ప్రారంభం:**

ఆప్కో, లేపాక్షి షో రూమల్లో చేనేత ఉత్పత్తులు, హస్త కళారూపాల విక్రయాలు పెంచాలని మంత్రి సవిత ఆదేశించారు. చేనేతలు, హస్త కళాకారులకు 365 రోజులూ ఉపాధి కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయిలో అవసరమైన చోట ఆప్కో, లేపాక్షి షో రూమ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల ఆరో తేదీన పెనుకొండలో ఆప్కో షో రూమ్ ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. భోగాపురం ఎయిర్ పోర్టులో కూడా ఆప్కో, లేపాక్షి షో రూమ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ఉపాధి యూనిట్లపై అవగాహన సదస్సులు:**

ఖాదీ గ్రామీణా పారిశ్రామిభివృద్ధి బోర్డు ద్వారా అందజేసే స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అయిదేళ్లలో రాష్ట్రంలోని 20 లక్షల మంది యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో మేనిఫెస్టోలో తెలిపిందన్నారు. ఖాదీ గ్రామీణా పారిశ్రామిభివృద్ధి బోర్డు ద్వారా అందజేసే స్వయం ఉపాధి యూనిట్ల గురించి పెద్ద ఎత్తునప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, కమిషనర్ రేఖారాణి, ఖాదీ గ్రామీణా పారిశ్రామిభివృద్ధి బోర్డు సిఇఒ సింహాచలం, లేపాక్షి ఎండీ విశ్వ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇక ఉత్తరాంధ్రకు సాగునీటి కష్టాలు దూరం: మంత్రి లోకేశ్

విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి: ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తమ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలను విడుదల చేస్తున్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఉత్తరాంధ్ర ప్రజల అభివృద్ధి ఆకాంక్షలకు తమ ప్రభుత్వం రెక్కలు తొడుగుతోందని, ఇందులో భాగంగానే పరిశ్రమల ఏర్పాటుతో పాటు ఇప్పుడు గోదావరి జలాలను అందిస్తున్నామని తెలిపారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల ఉత్తరాంధ్ర రైతుల అభివృద్ధికి ఆరంభమని లోకేశ్ అభివర్ణించారు. సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి జలాలను మళ్లించి ఈ కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు అందిస్తున్నామని వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉత్తరాంధ్రతో పాటు తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల రైతులకు కూడా ఎంతో మేలు చేకూరుతుందని చెప్పారు. మొత్తం 2.87 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరగనుందని పేర్కొన్నారు. పోలవరం కుడి కాలువ ద్వారా ఇప్పటికే రైతులు సుమారు 500 టీఎంసీల నీటిని వినియోగించుకున్నారని, అదే తరహాలో ఎడమ కాలువ ద్వారా కూడా ఉత్తరాంధ్ర రైతుల సాగునీటి కష్టాలు తీరతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి పోలవరం ఎడమ కాలువను అనుసంధానించే ప్రక్రియకు కూడా కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందని లోకేశ్ వెల్లడించారు.


**AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)**
(CIN Number: U93000AP2015SGC105535), Email: ccdmc.amaravati@gmail.com
Block No.4, Near APCRDA Project Office, Rayapudi Post,
Tulluru (Mandal), Amaravati, Guntur (Dist.), Andhra Pradesh-522237.

No.02/CE/LPS Infra/ADCL/2026-27 Dt. 01.09.2026

**E-PROCUREMENT-SHORT TENDER NOTICE**

**Name of Work:** Shifting and erection of 11 kV and 33kV Overhead Power lines in LPS Roads Zone-7 area in Amaravati Capital City, Andhra Pradesh including dismantling of existing lines and poles obstructing road development works - **Estimate Cost- Rs.99.00 Lakhs.** The bid can be downloaded on AP e-procurement portal from **03.09.2026 to 10.09.2026 up to 14.00 Hrs.** Due date for submission of Bids **10.09.2026 up to 15.00 Hrs.**, Technical bid opening **10.09.2026 @ 16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and contact **Sri. G. Lakshmi Narayana, Executive Engineer, ADCL, Amaravati, Phone No.: 8977750158.**

**Sd/- Chairperson & Managing Director, ADCL, Amaravati**



AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

# AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు)

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN: L36911RJ1996PLC011381)

## 2002 యొక్క సెక్యూరిటైజేషన్ చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్

రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా, "ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" 01 ఏప్రిల్ 2024 నుండి "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" లో విలీనం చేయబడింది. AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారిగా, రుణ ఖాతా నిరర్థక ఆస్తి (NPA)గా మారినందున, అధీకృత అధికారి "ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002" లోని సెక్షన్ 13(2) కింద, పత్రికలో ఇవ్వబడిన విధంగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/తాకట్టుదారులు/హామీదారులకు (వీరందరినీ కలిపి "రుణగ్రహీతలు"గా సూచిస్తారు) 60 రోజుల డిమాండ్ నోటీసు జారీ చేశారు. నోటీసు ప్రకారం, రుణగ్రహీతలు 60 రోజులలోపు పూర్తి మొత్తాన్ని జమ చేయకపోతే, క్రింద ఇవ్వబడిన విధంగా తాకట్టు ఆస్తులు/హామీ ఆస్తుల వేలం ద్వారా ఆ మొత్తం వసూలు చేయబడుతుంది. అందువల్ల, రుణగ్రహీతలైన మీరు డిమాండ్ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు భవిష్యత్ వడ్డీ మరియు ఖర్చులతో పాటు మొత్తం రుణ మొత్తాన్ని జమ చేయాలని తెలియజేయడమైనది, లేని పక్షంలో, సదరు చట్టంలోని 13(4) మరియు 14 నిబంధనల ప్రకారం, అధీకృత అధికారి క్రింద ఇవ్వబడిన విధంగా తనఖా ఆస్తులు/హామీ ఆస్తులను అమ్మకం కోసం స్వాధీనం చేసుకోవడానికి స్వేచ్ఛగా ఉంటారు.

రుణగ్రహీతలు గమనించవలసినది ఏమనగా, ఈ నోటీసును స్వీకరించిన తర్వాత, 2002 చట్టంలోని సెక్షన్ 13(13) నిబంధనల ప్రకారం, హామీదారు రుణదాత యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, హామీగా ఉంచిన ఆస్తులలో దేనినీ అమ్మకం, లీజు లేదా మరే ఇతర మార్గంలోనైనా బదిలీ చేయడం మీకు నిషేధించబడింది మరియు నిరోధించబడింది. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 చట్టంలోని సెక్షన్ 13(8) మరియు రూల్ 3(5) ప్రకారం, వేలం నోటీసు ప్రచురణకు ముందు క్రింద పేర్కొన్న విధంగా పూర్తి బకాయిలను చెల్లించిన మీదట రుణగ్రహీతలు తమ హామీగా ఉంచిన ఆస్తిని విడిపించుకోవడానికి అర్హులు అని, ఆ తర్వాత వేలం ఉనికిలో ఉండదని రుణగ్రహీతల దృష్టికి తీసుకురాడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు యొక్క పేరు/రుణ ఖాతా నం. | 13(2) సెక్షన్ క్రింద డిమాండ్ నోటీస్ యొక్క తేదీ మరియు సొమ్ము |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 24630000041850, అజ్మీరా లక్ష్మణ రావు (రుణగ్రహీత), అజ్మీరా దుర్గా భవాని (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 7,62,545/- ఏడు లక్షల అరవై రెండు వేల ఐదు వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** స్థిరాస్తి: NTR జిల్లా, మైలవరం మండలం, మైలవరం సబ్-రిజిస్ట్రీ పరిధిలోని కనిమెర్ల గ్రామం కనిమెర్ల తండా పంచాయతీ, D.No 4-117 వద్ద ఉన్న R.S.No. 48/1B లో 387.2 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం. | |
| (రుణ ఖాతా నెం.) 24630000011707, బండారు అంజి (రుణగ్రహీత), బండారు బాజి (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 4,62,696/- నాలుగు లక్షల అరవై రెండు వేల ఆరు వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** పల్నాడు జిల్లా, నరసరావుపేట R.D, పిడుగురాళ్ల SRO, పిడుగురాళ్ల మున్సిపాలిటీ, పిడుగురాళ్ల గ్రామం, Sy.No-1055, Door No-18-121/8, Assessment No-1132008170 వద్ద ఉన్న 52.8 చదరపు గజాలు లేదా 44.1 చదరపు మీటర్ల స్థలం మరియు దానిపై నిర్మించిన 357 చదరపు అడుగుల RCC నివాస గృహం. | |
| (రుణ ఖాతా నెం.) 23660001783977, పానుగంటి సంజన్న (రుణగ్రహీత), పానుగంటి శ్రావణి (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 5,25,526/- ఐదు లక్షల ఇరవై ఐదు వేల ఐదు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** ఇంటి నం. 5-70A (అసెస్‌మెంట్ నం. 394), పాములపాడు గ్రామం గ్రామ పంచాయితీ & మండలం, నంద్యాల జిల్లా SRO ఆత్మకూరు, RO నంద్యాల పరిధిలోని సర్వే నం. 185 పైకి గల 44.41 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం; దీనితో పాటు విద్యుత్ మరియు అన్ని రకాల సులభతర వినియోగ హక్కులు కూడా వర్తిస్తాయి. | |
| (రుణ ఖాతా నెం.) 24630000082572, మాదిగ నవరమ్మ (రుణగ్రహీత), మాదిగ తిరుపాలు (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 9,10,734/- తొమ్మిది లక్షల పది వేల ఏడు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** కొత్తగా నిర్మించిన గృహ ఆస్తి విస్తీర్ణం 113.97 చదరపు గజాలు సర్వే నం. 170 పైకి, మామిడాలపాడు గ్రామం, కర్నూలు నగరం, కర్నూలు సబ్-రిజిస్ట్రేషన్, కర్నూలు మండలం & జిల్లా SRO కర్నూలు, RO కర్నూలు పరిధిలో ఉంది. మొత్తం 1025 చదరపు అడుగుల విస్తీర్ణం మరియు అందులో ప్రస్తుతం ఉన్న లేదా భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో సహా. | |
| (రుణ ఖాతా నెం.) 23660001387743, ఎస్. లావణ్య (రుణగ్రహీత), ఎస్. శేఖర్ (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 4,91,756/- నాలుగు లక్షల తొంభై ఒక్క వేల ఏడు వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా - పాకాల సబ్-జిల్లా - చిత్తూరు జిల్లా - పుత్తలపట్టు మండలం - తలుపులపల్లె GP & గ్రామం మంజరా బండార్లపల్లె - సర్వే నం. 568/40లో గల మొత్తం 0.09 ఎకరాల విస్తీర్ణంలో 0.06 ఎకరాల విస్తీర్ణం; అసెస్‌మెంట్ నం. 327 మరియు H.D. నం. 6-34/A కింద ఉన్న R.C.C. ఇల్లు - సరిహద్దులు: తూర్పు నుండి పడమరకు 34 అడుగులు లేదా 10.37 మీటర్ల కొలత కలిగిన స్థలం. ఉత్తరం నుండి దక్షిణం వరకు 77 అడుగులు లేదా 23.48 మీటర్లు, మొత్తం 2618 చదరపు అడుగులు లేదా 291 చదరపు గజాల ఖాళీ స్థలం | |
| (రుణ ఖాతా నెం.) 23660000766607, లంకె చంద్రమ్మ (రుణగ్రహీత), లంకె తాతయ్య (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 5,20,938/- రూపాయలు ఐదు లక్షల ఇరవై వేల తొమ్మిది వందల ముప్పై ఎనిమిది మాత్రమే 04-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, రేపల్లె సబ్-జిల్లా, రేపల్లె మండలం, మొల్లగుంట గ్రామ పంచాయితీ మరియు గంగాడిపాలెం గ్రామం, సర్వే నం. 109/2 D.No. 2-129 లో 48.4 చదరపు గజాలు లేదా 40.46 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలం. | |
| (రుణ ఖాతా నెం.) 24660000442175, ఎ. మధు (రుణగ్రహీత), కె. పుణ్యవతి (సహ-రుణగ్రహీత), అతురు మురళి (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 7,71,978/- రూపాయలు ఏడు లక్షల డెబ్బై ఒక్క వేల తొమ్మిది వందల డెబ్బై ఎనిమిది మాత్రమే 04-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** చిత్తూరు జిల్లా - చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా - కార్వేటి నగరం సబ్-జిల్లా - వేదురుకుప్పం మండలం, కొమరగుంట గ్రామం, గ్రామకంఠం సర్వే నం. 146 - మొత్తం 103.11 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం; ఈ స్థలం తూర్పు నుండి పడమరకు 29 అడుగులు మరియు ఉత్తరం నుండి దక్షిణం వరకు 32 అడుగుల కొలతలతో, మొత్తం 103.11 చదరపు గజాల విస్తీర్ణాన్ని కలిగి ఉంది. | |
| (రుణ ఖాతా నెం.) 23660002401921, పాపని జనార్దన్ (రుణగ్రహీత), పాపని జానకి (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 15,08,533/- పదిహేను లక్షల ఎనిమిది వేల ఐదు వందల ముప్పై మూడు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** S.P.S.R నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, అల్లూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, విడవలూరు మండలం, వావిళ్ల గ్రామ పంచాయితీ, సర్వే నం. 324-2, L.P. నం. 557, వావిళ్ల గ్రామం, ఇంటి అసెస్‌మెంట్ నం. 64; ఆస్తి సరిహద్దులు: (ఆస్తి పన్ను రసీదు ప్రకారం ఇంటి నం. 1-64) ఈ సరిహద్దుల మధ్య 30 అంకణాలు లేదా 240 చదరపు గజాల స్థలం, అందులో గ్రౌండ్ ఫ్లోర్‌లో 546 చదరపు అడుగుల R.C.C. స్లాబ్ ఇల్లు, మరియు ఆ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపు చట్రాలు, కిటికీలు, సీలింగ్ సామాగ్రి, ఒక అడుగు స్థలం, కరెంట్ మీటర్ నం. 3251408001028 మీటర్ మరియు సెక్యూరిటీ డిపాజిట్‌తో సహా మరియు అందులోని అన్ని అనుభవ హక్కులు దీనికి వర్తిస్తాయి. | |
| (రుణ ఖాతా నెం.) 23660001479130, మాసు శ్రావణ్ (రుణగ్రహీత), మాసు వెంకట రమణమ్మ (సహ-రుణగ్రహీత), మాసు వెంకట రమణయ్య (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 నాటికి రూ. 7,09,041/- ఏడు లక్షల తొమ్మిది వేల నలభై ఒక రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా - గూడూరు సబ్-రిజిస్ట్రేషన్ - మనుబోలు మండలం - కాగితాలపూరు గ్రామ పంచాయితీ - కాగితాలపూరు గ్రామం, సర్వే నం. 93, అసెస్‌మెంట్ నం. 196 - సరిహద్దులు: విస్తీర్ణం 11 అంకణాలు లేదా 88 చదరపు గజాల స్థలం మరియు దానిలో నిర్మించిన 288 చదరపు అడుగుల విస్తీర్ణం గల RCC ఇల్లు, 72 చదరపు అడుగుల ACC వరండా మరియు బాత్రూమ్, అలాగే ఇతర నిర్మాణాలు మరియు అమరికలు; విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నం. 3112111000077 మొదలైనవి. | |
| (రుణ ఖాతా నెం.) 23630000060625, గండి అంకమ్మ (రుణగ్రహీత), గండి జేమ్స్ (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 6,12,898/- రూపాయలు ఆరు లక్షల పన్నెండు వేల ఎనిమిది వందల తొంభై ఎనిమిది మాత్రమే 04-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** ప్రకాశం జిల్లా, చీమకుర్తి ఎస్.ఆర్ మరియు మండలం, రంగసాయిపురం గ్రామం, సర్వే నం. 12/2, గడిపర్తివారిపాలెం గ్రామం, వార్డు నం. 4, అసెస్‌మెంట్ నం. 359, డోర్ నం. 2-104. ఇందులో 242 చదరపు గజాల స్థలం మరియు దానిపై ఉన్న RCC భవనం ఉన్నాయి. ఈ సరిహద్దుల మధ్య 242 చదరపు గజాలు లేదా 30.25 గదీలు లేదా 202.34 చదరపు మీటర్లు విస్తీర్ణం గల స్థలం, మరియు అందులో 250 చదరపు అడుగుల RCC భవనం, అన్ని అమరికలు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో సహా. | |
| (రుణ ఖాతా నెం.) 23660001387453, ఆర్. జయచంద్ర (రుణగ్రహీత), ఆర్. సునీత (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 6,46,537/- ఆరు లక్షల నలభై ఆరు వేల ఐదు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి సబ్-డిస్ట్రిక్ట్, శ్రీకాళహస్తి మండలం, ఒబులాయపల్లి, సర్వే నం. 30, అసెస్‌మెంట్ నం. 172 పరిధిలోని డోర్ నం. 2-41 గల RCC ఇల్లు. దీని కొలతలు: తూర్పు-పడమర 42 అడుగులు 12.8 మీటర్లు, ఉత్తర-దక్షిణం 58 అడుగులు 17.68 మీటర్లు; మొత్తం విస్తీర్ణం 2436 చదరపు అడుగులు లేదా 270.66 చదరపు గజాలు ఇందులో RCC ఇంటి కొలతలు: తూర్పు-పడమర 31 అడుగులు, ఉత్తర-దక్షిణం 20 అడుగులు; మొత్తం భవనం 620 చదరపు అడుగులు, అలాగే ఇతర నిర్మాణాలు మరియు అమరికలు మొదలైనవి. | |
| (రుణ ఖాతా నెం.) 23660001189555, భుక్య మంగ (రుణగ్రహీత), భుక్య శ్రీను (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 4,85,070/- నాలుగు లక్షల ఎనభై ఐదు వేల డెబ్బై రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** ఏలూరు జిల్లా, నూజివీడు సబ్-రిజిస్ట్రార్ పరిధి, నూజివీడు మండలం, నర్సుపేట పంచాయితీ, నర్సుపేట గ్రామంలోని డోర్ నం. 2-16 వద్ద ఉన్న సర్వే నం. 37లో 242.0 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం అన్ని రకాల అనుబంధ హక్కులతో సహా. | |
| (రుణ ఖాతా నెం.) 23630000088073, బి. మల్లయ్య (రుణగ్రహీత), చిన్న అంజినమ్మ (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 6,58,524/- ఆరు లక్షల యాభై ఎనిమిది వేల ఐదు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** 100 చదరపు గజాలు లేదా 83.613 విస్తీర్ణం గల ఖాళీ స్థలం ఆంధ్రప్రదేశ్ అనంతపురం జిల్లా, గుంతకల్లు మండలం, తిమ్మనచెర్ల గ్రామం పరిధిలోని అంజలి రెసిడెన్షియల్ ఏరియాకు తూర్పు వైపున ఉన్న స్థలం ఇది అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు గుంతకల్లు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోకి వస్తుంది. వివరాలు: బాబు ప్రభుత్వ మెట్ట భూమి, సర్వే నంబర్ 367-A, విస్తీర్ణం 100 చదరపు గజాలు లేదా 83.613 చదరపు మీటర్లు. కొలతలు: తూర్పు-పడమర: 20 అడుగులు లేదా 6.096 మీటర్లు, ఉత్తర-దక్షిణం: 45 అడుగులు లేదా 13.716 మీటర్లు. మొత్తం విస్తీర్ణం: 100 చదరపు గజాలు లేదా 83.613 చదరపు మీటర్లు. | |
| (రుణ ఖాతా నెం.) 24630000059556, పఠాన్ నాగూర్ వలి (రుణగ్రహీత), పఠాన్ పర్వీన్ (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 10,04,972/- పది లక్షల నాలుగు వేల తొమ్మిది వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** R.S నం. 24/5, డోర్ నం. 12-129, అసెస్‌మెంట్ నం. 372 వద్ద ఉన్న స్థిరాస్తి; ఇది కేసరపల్లి గ్రామం, కేసరపల్లి గ్రామ పంచాయితీ ప్రాంతం, గన్నవరం మండలం, గన్నవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి కృష్ణా జిల్లాలో ఉంది. ఇందులో 72 చదరపు గజాలు లేదా 60.19 చదరపు మీటర్ల నివాస స్థలం మరియు దానిపై ఉన్న RCC పైకప్పు కలిగిన నివాస భవనం, అలాగే అన్ని రకాల అనుబంధ హక్కులు ఉన్నాయి. దీని సరిహద్దులు/కొలతలు: తూర్పు-పడమర 36 చదరపు గజాలు మరియు ఉత్తర-దక్షిణం 18 చదరపు గజాలు మొత్తం 72 చదరపు గజాలు, అలాగే ఇందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలు కూడా దీనికి వర్తిస్తాయి. | |
| (రుణ ఖాతా నెం.) 24660002406560, నేలటూరి సుందర రావు (రుణగ్రహీత), మేడిద మెర్సీ (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 5,23,562/- ఐదు లక్షల ఇరవై మూడు వేల ఐదు వందల అరవై రెండు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, చిలకలూరిపేట మండలం, వేలూరు గ్రామ పంచాయితీ, వేలూరు గ్రామం, S.Y. నం. 269లో ఉన్న స్థలం; దీని విస్తీర్ణం 121 చదరపు గజాలు లేదా 101.156 చదరపు మీటర్లు. ఖాళీ స్థలం యొక్క సరిహద్దులు:- | |
| (రుణ ఖాతా నెం.) 24630000078370, చెలకురి గౌరి (రుణగ్రహీత), చిలుకూరి భగవతీరావు (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 7,13,020/- ఏడు లక్షల పదమూడు వేల ఇరవై రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** కృష్ణా జిల్లా - ఉయ్యూరు SRO - పామిడిముక్కల మండలం - మంటాడ పంచాయితీ పరిధిలోని స్థలం; R.S. నం. L02, ఇంటి నం. 1-84, విస్తీర్ణం 72 చదరపు గజాలు - దీని సరిహద్దులు... | |
| (రుణ ఖాతా నెం.) 24660002611194, కెంగం సాయి బాబు (రుణగ్రహీత), కెంగం రమణ (సహ-రుణగ్రహీత), కెంగం శివయ్య (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 7,99,353/- ఏడు లక్షల తొంభై తొమ్మిది వేల మూడు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** ఇంటి నం. 104-12-194 కలిగిన స్థలం మరియు దాబా ఇల్లు, విస్తీర్ణం 44.29 చదరపు గజాలు శ్రీ కడియం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని రాజమహేంద్రవరం రూరల్ మండలం, మోరంపూడి గ్రామం, హుకుంపేట గ్రామ పంచాయితీ పరిధిలో గల సర్వే నం. 46లోని స్థలం మరియు దానిపై ఉన్న దాబా ఇంటి వివరాలు, సరిహద్దులు: పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య, 44.29 చదరపు గజాలు లేదా 37.03 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న స్థలం మరియు అందులో ఉన్న డోర్ నం. 104-12-194 గల దాబా ఇల్లు (అసెస్మెంట్ నం. 5218); దీనితో పాటు తలుపులు, కిటికీలు, అల్మారాలు, సీలింగ్, విద్యుత్ కనెక్షన్, సాధారణ దారులు, నీటి వినియోగ మార్గాలు మరియు అన్ని సాధారణ అనుబంధ హక్కులు కలిగి ఉంటుంది. | |
| (రుణ ఖాతా నెం.) 24660002798210, దేవరపల్లి విజయబాబు (రుణగ్రహీత), కంద్రు కవిత (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 9,60,606/- రూపాయలు తొమ్మిది లక్షల అరవై వేల ఆరు వందల ఆరు మాత్రమే 04-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** కృష్ణా జిల్లా - ఉయ్యూరు SRO - పామిడిముక్కల మండలం, మేదూరు గ్రామం, D.నం. 3-49, R.S.నం. 593లో 145 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తి మరియు దానిపై ఉన్న RCC భవనం, అన్ని అనుబంధ హక్కులతో సహా; దీని సరిహద్దులు: మొత్తం 145 చదరపు గజాల విస్తీర్ణం మరియు అందులో ప్రస్తుతం ఉన్న లేదా భవిష్యత్తులో నిర్మించబడే నిర్మాణాలు. | |
| (రుణ ఖాతా నెం.) 23660002404775, పట్టా సత్యవతి (రుణగ్రహీత), పట్టా హరినాథ్ (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 8,33,119/- ఎనిమిది లక్షల ముప్పై మూడు వేల నూట పందొమ్మిది రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** ఈ ఇల్లు విజయనగరం జిల్లా, భోగాపురం మండలం, రామచంద్రపేట పంచాయితీ రామచంద్రపేట సచివాలయం పరిధిలోని నందిగాం గ్రామంలో, సర్వే నం. 68-2, డోర్ నం. 1-05 వద్ద 83.7778 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది. దీని సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: | |
| (రుణ ఖాతా నెం.) 23660000649608, ఎం.వై.వి. సుబ్బారాయుడు (రుణగ్రహీత), మామిళ్ళపల్లి బాల త్రిపుర సుందరి (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 15,17,193/- పదిహేను లక్షల పదిహేడు వేల నూట తొంభై మూడు రూపాయలు మాత్రమే 15-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** ఏలూరు జిల్లా, భీమడోలు సబ్-రిజిస్ట్రీ, భీమడోలు మండలం, గుండుగొలను పంచాయితీ, గుండుగొలను గ్రామంలోని డోర్ నం. 6-23 వద్ద, R.S. నం. 228/1లో 137-0 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థిరాస్తి. | |
| (రుణ ఖాతా నెం.) 24660000771635, దొక్కా లక్ష్మి (రుణగ్రహీత), దొక్కా జోగేశ్వరరావు (సహ-రుణగ్రహీత) | 09-జూలై-26 రూ. 7,46,840/- ఏడు లక్షల నలభై ఆరు వేల ఎనిమిది వందల నలభై రూపాయలు మాత్రమే 08-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** 72 చదరపు గజాలు లేదా 60.19 చదరపు మీటర్ల విస్తీర్ణం గల నివాస స్థలం మరియు దానిపై ఉన్న RCC పైకప్పు కలిగిన నివాస భవనం అన్ని రకాల అనుభోగ హక్కులతో సహా. ఇది కృష్ణా జిల్లా, ఉయ్యూరు సబ్-రిజిస్ట్రార్ పరిధిలోని పామిడిముక్కల మండలం, మంటాడ గ్రామ పంచాయితీ ప్రాంతం, మంటాడ గ్రామం, R.S. నం. 102, డోర్ నం. 2-90, అసెస్‌మెంట్ నం. 516 వద్ద ఉంది. దీని సరిహద్దులు... | |
| (రుణ ఖాతా నెం.) 23660001732054 & 24660002292012, కత్రి ఏడుకొండలు (రుణగ్రహీత), కత్రి అంజలీ దేవి (సహ-రుణగ్రహీత) | 09-జూలై-26 రూ. 12,17,735/- పన్నెండు లక్షల పదిహేడు వేల ఏడు వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే 08-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** అమ్మనబ్రోలు S.R.O. వారి డాక్యుమెంట్ నం. 1815/2023 తేదీ: 25-07-2023 ప్రకారం స్థిరాస్తి. బాపట్ల జిల్లా, బాపట్ల R.D., అమ్మనబ్రోలు S.D., చిన్నగంజాం మండలం, చిన్నగంజాం గ్రామం చిన్నగంజాం పెద్ద పల్లెపాలెం గ్రామ పంచాయితీ పరిధి, S.No. 611/3, అసెస్‌మెంట్ నం. 73, వార్డు నం. 7, డోర్ నం. 1-73, RCC ఇల్లు. దీని సరిహద్దులు... ఈ సరిహద్దుల మధ్య 193.6 చదరపు గజాల స్థలం విస్తీర్ణం ఉంది, అందులో 750 చదరపు అడుగుల అన్ని అమరికలు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో కూడిన RCC ఇంటి నిర్మాణం | |
| (రుణ ఖాతా నెం.) 23660001189125, కొమ్ముల మోషే (రుణగ్రహీత), కొమ్ముల మేరీ కుమారి (సహ-రుణగ్రహీత) | 09-జూలై-26 రూ. 7,14,067/- ఏడు లక్షల పద్నాలుగు వేల అరవై ఏడు రూపాయలు మాత్రమే 08-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** ప్రకాశం జిల్లా - ఒంగోలు రెవెన్యూ డివిజన్ - పొదిలి సబ్-డివిజన్ - మర్రిపూడి మండలం - కెల్లంపల్లి గ్రామ పంచాయితీ - కెల్లంపల్లి గ్రామకంఠం సర్వే నం. 334/2లో 240 చదరపు గజాల స్థలం అన్ని రాకపోకల మరియు ఈజ్‌మెంట్ హక్కులతో సహా. | |
| (రుణ ఖాతా నెం.) 24660000292166, దాసరి రాజేష్ (రుణగ్రహీత), బత్తాలి శిరీష (సహ-రుణగ్రహీత) | 09-జూలై-26 రూ. 10,13,741/- పది లక్షల పదమూడు వేల ఏడు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే 08-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** బాపట్ల జిల్లా, రేపల్లె సబ్-డివిజన్, రేపల్లె మండలం, ఛత్రగడ్డ గ్రామ పంచాయితీ పరిధి, ఛత్రగడ్డ గ్రామం, ఇంటి నం. 2-91, D.No: 25 వద్ద 126 చదరపు గజాలు లేదా 105.84 చదరపు మీటర్లు విస్తీర్ణం గల స్థలం మరియు ప్రస్తుతం అందులో ఉన్న RCC భవనం. అందులో ఉన్న ఖాళీ స్థలం 105.84 చదరపు మీటర్లు మరియు RCC భవనం డోర్ నం. 2-91, D.No: 25. (ఈ ఆస్తి రేపల్లె SRO వారి డాక్యుమెంట్ నం. 337/2024కి సంబంధించినది). | |
| (రుణ ఖాతా నెం.) 24630000080145, పాలెపోగు సుధాకర్ రావు (రుణగ్రహీత), పాలెపోగు సత్యవతి (సహ-రుణగ్రహీత) | 09-జూలై-26 రూ. 5,81,119/- రూ. ఐదు లక్షల ఎనభై ఒక్క వేల నూట పందొమ్మిది మాత్రమే 08-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** స్థలం: పల్నాడు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ డివిజన్, పిడుగురాళ్ల SRO, కారంపూడి మండలం, చింతపల్లి గ్రామ పంచాయితీ, చింతపల్లి గ్రామం, సర్వే నంబర్ - 636, డోర్ నం. 5-103, అసెస్‌మెంట్ నం. 1480. ఇందులో 121 చదరపు గజాలు లేదా 101.64 చదరపు మీటర్లు స్థలం మరియు 200 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన RCC నివాస గృహం విద్యుత్ ఫిక్చర్లు, విద్యుత్ మీటర్, చెక్క సామాగ్రి మరియు ఇంటికి సంబంధించిన ఇతర వస్తువులతో సహా ఉన్నాయి. మొత్తం విస్తీర్ణం 1089 చదరపు అడుగులు అందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో సహా. | |
| (రుణ ఖాతా నెం.) 24630000050003, కారుమూరి అవినాష్ (రుణగ్రహీత), గుండాల సుధ (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 12,32,259/- పన్నెండు లక్షల ముప్పై రెండు వేల రెండు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే 15-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, తాడేపల్లి మండలం, గుడిమెడ గ్రామ పంచాయితీ పరిధిలోని గుడిమెడ గ్రామం, ఆర్.ఎస్. నం. 237/3లో ఉన్న 122.44 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం మరియు దానిపై ఉన్న నిర్మాణాలు డోర్ నం. 23-172/1, అసెస్‌మెంట్ నం. 1143036620; దీని సరిహద్దులు: | |
| (రుణ ఖాతా నెం.) 22660000885984 & 24660002300799, అరి జీవరాజ్ (రుణగ్రహీత), కొండ పద్మావతి (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 11,35,488/- పదకొండు లక్షల ముప్పై ఐదు వేల నాలుగు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే 15-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి సబ్-డిస్ట్రిక్ట్, శ్రీకాళహస్తి మండలం, కపుగున్నేరి గ్రామకంఠం సర్వే నం. 98/5B లోని ఖాళీ స్థలం మరియు దానిపై నిర్మించిన RCC భవనం (D.No. 2-2-C-263. అసెస్‌మెంట్ నం. 263). దీని కొలతలు: తూర్పు-పడమర వైపు 33 అడుగులు లేదా 10.06 మీటర్లు, ఉత్తర-దక్షిణ వైపు 33 అడుగులు (లేదా 10.06 మీటర్లు). మొత్తం 1089 చదరపు అడుగులు లేదా 121 చదరపు గజాలు) విస్తీర్ణం గల ఖాళీ స్థలం; ఆ స్థలంలో నిర్మించిన 544.5 చదరపు అడుగుల విస్తీర్ణం గల RCC గ్రౌండ్ ఫ్లోర్ భవనం మరియు 544.5 చదరపు అడుగుల విస్తీర్ణం గల RCC మొదటి అంతస్తు భవనం; ఆ భవనానికి అమర్చిన తలుపులు, చట్రాలు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ (నం. 5433212000630) మరియు భవనంలోని ఇతర అమరికలు. | |
| (రుణ ఖాతా నెం.) 23660000649508, చిరికి ఉదయ భాస్కర రావు (రుణగ్రహీత), చిరికి రమా దేవి (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 6,73,696/- ఆరు లక్షల డెబ్బై మూడు వేల ఆరు వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే 15-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** R.S. నం. 515-5A లో 217.8 చదరపు గజాల విస్తీర్ణం గల భూమి... కృష్ణా జిల్లా, గన్నవరం సబ్-రిజిస్ట్రీ పరిధి, గన్నవరం మండలం, బుద్ధవరం గ్రామ పంచాయితీ ప్రాంతం, బుద్ధవరం గ్రామంలోని డోర్ నం. 13-78 గల ఆస్తి సరిహద్దులతో కూడినది. | |
| (రుణ ఖాతా నెం.) 23660000982310 & 22660000579341, తోట గౌతమ్ (రుణగ్రహీత), తోట ఉమాదేవి (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 7,61,188/- రూపాయలు ఏడు లక్షల అరవై ఒక్క వేల నూట ఎనభై ఎనిమిది మాత్రమే 15-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** చిత్తూరు జిల్లా, పుంగనూరు సబ్-డిస్ట్రిక్ట్, పుంగనూరు మండలం, పుంగనూరు మున్సిపాలిటీ ప్రాంతం, పుంగనూరు గ్రూప్ 21వ వార్డు, పెద్దచెంగారెడ్డి వీధి, సర్కార్ ఖుష్కీ సర్వే నం. 152-1, అసెస్‌మెంట్ నం. 1010012792, డోర్ నం. 21-34/3 గల RCC భవనం. దీని హద్దుల మధ్య కొలతలు: తూర్పు-పడమర 32 అడుగులు లేదా 9.76 మీటర్లు; ఉత్తర-దక్షిణం 45 అడుగులు లేదా 13.72 మీటర్లు; మొత్తం 1440 చదరపు అడుగులు లేదా 160 చదరపు గజాల స్థలం మరియు ఆ స్థలంలో నిర్మించిన RCC భవనం కొలతలు: తూర్పు-పడమర 28.8 అడుగులు; ఉత్తర-దక్షిణం 11 1/4 అడుగులు; మొత్తం 322 చదరపు అడుగులు. ఈ భవనానికి అమర్చిన తలుపులు, వెంటిలేషన్లు, అల్మారాలు, పైకప్పు, ఫ్లోర్, విద్యుత్ పరికరాలు విద్యుత్ సర్వీస్ నం. 5234406021628, మున్సిపల్ నీటి కుళాయి, నాలుగు వైపుల గోడలు మొదలైనవి మరియు భవనానికి సంబంధించిన అన్ని ఫిట్టింగ్‌లు ఇందులో ఉన్నాయి. | |
| (రుణ ఖాతా నెం.) 23660002061859, గుమ్మడి పృథ్వీరాజ్ (రుణగ్రహీత), గుమ్మడి చంద్ర (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 8,97,974/- ఎనిమిది లక్షల తొంభై ఏడు వేల తొమ్మిది వందల డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే 15-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** తేదీ 03-10-2023 నాటి నమోదిత బహుమతి పరిష్కార పత్రం బిక్కవోలు SRO వారి 2023 నాటి డాక్యుమెంట్ నం. 4674 ప్రకారం: తూర్పు గోదావరి జిల్లా, మండపేట SRO పరిధిలోని దుల్ల గ్రామ పంచాయితీ, దుల్ల గ్రామంలో, R.S. నం. 144లో, అసెస్‌మెంట్ నం. 1873 కింద ఉన్న 80.66 చదరపు గజాల స్థలం మరియు డోర్ నం. 7-496 కలిగిన RCC భవనం తాకట్టులో ఉన్నాయి. పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య ఉన్న 80.66 చదరపు గజాల + 67.44 చదరపు మీటర్ల స్థలం మరియు RCC భవనం అన్ని తలుపులు, కిటికీలు, పైకప్పు మొదలైనవి, అలాగే అన్ని విద్యుత్ పరికరాలు, నీటి మార్గాలు, దారులు మరియు అన్ని అనుబంధ హక్కులతో సహా. | |
| (రుణ ఖాతా నెం.) 23630000012137, నీరుకొండ శ్రీనివాసరావు (రుణగ్రహీత), నీరుకొండ వెంకట లక్ష్మి (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 3,87,320/- మూడు లక్షల ఎనభై ఏడు వేల మూడు వందల ఇరవై రూపాయలు మాత్రమే 15-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** అనకాపల్లి జిల్లా, యలమంచిలి సబ్-రిజిస్ట్రీ పరిధిలోని రాంబిల్లి మండలం, హరిపురం గ్రామం మరియు గ్రామ పంచాయితీలో, గ్రామ కంఠం సర్వే నం. 90-3లో ఉన్న 90.66 చదరపు గజాలు లేదా 75.803 చదరపు మీటర్ల స్థలం. | |
| (రుణ ఖాతా నెం.) 23660002290147, వి. సావిత్రి (రుణగ్రహీత), వి. ఆంజనేయులు (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 8,18,950/- ఎనిమిది లక్షల పద్దెనిమిది వేల తొమ్మిది వందల యాభై రూపాయలు మాత్రమే 15-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** ఆంధ్రప్రదేశ్, అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు గూటి సబ్-రిజిస్ట్రేషన్ పరిధిలోని గూటి మున్సిపాలిటీ పట్టణ పరిధిలో ఉన్న ఆస్తి. వివరాలు: గూటి మండలం, చెట్నేపల్లి గ్రామం, సర్వే నం. 110/A లో 121 చదరపు గజాల విస్తీర్ణం; ఇంటి నం. 11/562 A, అసెస్మెంట్ నం. 1156008639. స్థలం కొలతలు: తూర్పు-పడమర 33 అడుగులు లేదా 10.01 మీటర్లు, ఉత్తర-దక్షిణం 33 అడుగులు లేదా 10.01 మీటర్లు; మొత్తం విస్తీర్ణం 121 చదరపు గజాలు. | |
| (రుణ ఖాతా నెం.) 24660000643657, ఉప్పలపాటి సూర్య శివనారాయణ (రుణగ్రహీత), ఉప్పలపాటి రుక్మిణి (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 9,66,144/- తొమ్మిది లక్షల అరవై ఆరు వేల నూట నలభై నాలుగు రూపాయలు మాత్రమే 15-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** ఆంధ్రప్రదేశ్-534326, పశ్చిమ గోదావరి జిల్లా, పెనుగొండ మండలం, సిద్ధాంతం గ్రామం, R.S. నం. 257-7 లో ఉన్న 145 చదరపు గజాల విస్తీర్ణంలోని RCC భవనం డోర్ నం. 3-56/19. సరిహద్దులు క్రింది విధంగా ఉన్నాయి: | |
| (రుణ ఖాతా నెం.) 24630000006277, గంగుల హరీష్ కుమార్ (రుణగ్రహీత), గుండాల వసుంధర (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 7,41,069/- ఏడు లక్షల నలభై ఒక్క వేల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే 15-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** ప్రకాశం జిల్లా - చీమకుర్తి S.R - చీమకుర్తి మండలం - కునంనేనివారిపాలెం గ్రామ పంచాయితీ పరిధి - గోనుగుంట గ్రామం, సర్వే నం. 117/4, డోర్ నం. C-108-Acc గల ఇల్లు మరియు 557.28 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన స్థలంలో మధ్య భాగం 23.50 గదీల స్థలం. సరిహద్దులు: ఈ సరిహద్దుల మధ్య 23.50 గదీలు లేదా 188 చదరపు గజాలు లేదా 157.92 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలం, అన్ని రాకపోకల మరియు అనుబంధ హక్కులతో సహా. | |
| (రుణ ఖాతా నెం.) 23630000047241, చోప్పెల్లి సురేష్ (రుణగ్రహీత), చోప్పెల్లి సుజాత (సహ-రుణగ్రహీత), చోప్పెల్లి అలివేలు మంగ (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 6,39,780/- ఆరు లక్షల ముప్పై తొమ్మిది వేల ఏడు వందల ఎనభై రూపాయలు మాత్రమే 15-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** ఏలూరు జిల్లా, పెదవేగి మండలం, ఏలూరు SRO పరిధిలోని న్యాయంపల్లి గ్రామం మరియు పంచాయితీ, డోర్ నం. 2-67 వద్ద ఉన్న R.S. నం. 38లో 96.5370 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం నిర్దిష్ట సరిహద్దుల మధ్య. | |
| (రుణ ఖాతా నెం.) 23660000565345, పట్లపు చిన్నబాబు (రుణగ్రహీత), పట్లపు సలోమి (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 5,68,374/- ఐదు లక్షల అరవై ఎనిమిది వేల మూడు వందల డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే 15-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** ప్రకాశం జిల్లా - ఒంగోలు S.R. - కొత్తపట్నం మండలం - కొత్తపట్నం గ్రామ పంచాయితీ పరిధి - అల్లూరు కొత్తపట్నం (H/O), సర్వే నం. 1399/1 - నిర్దిష్ట సరిహద్దులు కలిగిన ఆస్తి. అన్ని రాకపోకల మరియు అనుబంధ వినియోగ హక్కులతో కూడిన, 1296 చదరపు అడుగులు లేదా 18 గదీలు లేదా 144 చదరపు గజాలు లేదా 120.384 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలం. | |
| (రుణ ఖాతా నెం.) 22660000624677, తన్నీరు మహేష్ బాబు (రుణగ్రహీత), తన్నీరు కళ్యాణి (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 8,27,259/- రూపాయలు ఎనిమిది లక్షల ఇరవై ఏడు వేల రెండు వందల యాభై తొమ్మిది మాత్రమే 15-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** ప్రకాశం జిల్లా, సింగరాయకొండ సబ్-డివిజన్, కొండపి రెవెన్యూ మండలం, కొండపి గ్రామ పంచాయితీ పరిధిలోని కట్టవారిపాలెం ప్రాంతం, కొండపి గ్రామం, సర్వే నం. 756/1 ఉప-విభజన సర్వే నం. 756/1A. మొత్తం విస్తీర్ణం ఎక.0-13 సెంట్లు; డోర్ నం. 8-101A, అసెస్‌మెంట్ నం. 2243. దీని సరిహద్దుల మధ్య 104.86 చదరపు గజాలు లేదా 88.082 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలం మరియు అందులో ఉన్న 336 చదరపు అడుగుల RCC భవనం అన్ని ఫిక్చర్లు మరియు అనుబంధ వినియోగ హక్కులతో సహా. | |
| (రుణ ఖాతా నెం.) 21660000509686 & 23660000748522, దాసి పుష్పలీల (రుణగ్రహీత), దాసి జయ ప్రకాష్ కెన్నెడీ (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 8,00,135/- రూపాయలు ఎనిమిది లక్షల నూట ముప్పై ఐదు మాత్రమే 15-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కోదండ రామాలయం వీధి, హిల్ పోరంబోకు ప్రాంతంలో ఉన్న స్థిరాస్తి; దీని విస్తీర్ణం 47.75 చదరపు గజాలు లేదా 39.25 చదరపు మీటర్లు నివాస స్థలం మరియు అందులోని నిర్మాణాలు. దీని వివరాలు: N.T.S నం. 387/23P భాగం, డోర్ నం. 1-3/4-104 ప్రస్తుత డోర్ నం. 1-3/4-103, అసెస్‌మెంట్ నం. 1073002528, రెవెన్యూ వార్డ్ నం. 33. దీని సరిహద్దులు:- | |
| (రుణ ఖాతా నెం.) 22660000340751, జి. అనసూయమ్మ (రుణగ్రహీత), ఎం. సుబ్బన్న గౌడు (సహ-రుణగ్రహీత) | 17-జూలై-26 రూ. 4,42,035/- నాలుగు లక్షల నలభై రెండు వేల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే 16-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** చిత్తూరు జిల్లా, కుప్పం సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, వి.కోట (వెంకటగిరికోట) మండలం, కొంగటం గ్రామ పంచాయితీ, కొంగటం గ్రామం; కొంగటం గ్రామ కంఠం మెట్ట సర్వే నం. 9, అసెస్‌మెంట్ నం. 266 పరిధిలోని ఆస్తి. తూర్పు-పడమర దిశలో 47 అడుగులు లేదా 14.32 మీటర్లు మరియు ఉత్తర-దక్షిణ దిశలో 24 అడుగులు లేదా 7.01 మీటర్లు కొలతలు కలిగి, మొత్తం 1081 చదరపు అడుగులు లేదా 120.11 చదరపు గజాలు విస్తీర్ణం గల ఖాళీ స్థలం మరియు దానిపై నిర్మించిన ఇల్లు ప్రస్తుత డోర్ నం. 1-116. ఆస్తి పన్ను అసెస్‌మెంట్ నం. 266, విద్యుత్ సర్వీస్ నం. 51300723. ఈ ఆస్తిలో ఇల్లు మరియు దానిలోని అన్ని అమరికలు అలాగే 360 చదరపు అడుగుల విస్తీర్ణంతో RCC పైకప్పు కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ ఇల్లు ఉన్నాయి. | |
| (రుణ ఖాతా నెం.) 22660001206937, ఎతాడి కమల్ బాబు (రుణగ్రహీత), ఎతాడి అనుష (సహ-రుణగ్రహీత), ఎతాడి షాలేమ్ రాజు (సహ-రుణగ్రహీత) | 17-జూలై-26 రూ. 5,78,679/- రూపాయలు ఐదు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఆరు వందల డెబ్బై తొమ్మిది మాత్రమే 16-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** బాపట్ల జిల్లా, చీరాల సబ్-డివిజన్, చీరాల మున్సిపాలిటీ, పేరాల గ్రామం, సర్వే నం. 208/2B ప్రస్తుత మున్సిపల్ వార్డు నం. 26, డోర్ నం. 26-8-9, అసెస్‌మెంట్ నం. 1032012901, రామ్‌నగర్ ప్రాంతం. ఈ సరిహద్దుల మధ్య ఉన్న 284.91 చదరపు గజాలు లేదా 238.19 చదరపు మీటర్ల స్థలంలో, అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో కూడిన 630 చదరపు అడుగుల RCC భవనం ఉంది. | |
| (రుణ ఖాతా నెం.) 22660000751927, కుక్కల నారాయణ రెడ్డి (రుణగ్రహీత), కుక్కల హరి కృష్ణ (సహ-రుణగ్రహీత) | 17-జూలై-26 రూ. 3,77,348/- రూపాయలు మూడు లక్షల డెబ్బై ఏడు వేల మూడు వందల నలభై ఎనిమిది మాత్రమే 16-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** బాపట్ల జిల్లా, బాపట్ల ఆర్‌డి, బాపట్ల ఆర్‌ఓ, బాపట్ల గ్రామం పశ్చిమ బాపట్ల, సర్వే నం. 282/2C, అసెస్‌మెంట్ నం. 313. ఈ సరిహద్దుల మధ్య ఉన్న 0-05 సెంట్లు లేదా 242 చదరపు గజాలు లేదా 203.28 చదరపు మీటర్లు విస్తీర్ణంలో ఉన్న స్థలం మరియు దానిపై ఉన్న నిర్మాణాలు; ఇందులో అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో కూడిన 435 చదరపు అడుగుల ACC/ఇనుప రేకుల ఇల్లు మరియు 35 చదరపు అడుగుల ACC బాత్రూమ్ ఉన్నాయి. | |
| (రుణ ఖాతా నెం.) 22630000067674, మంచాల శ్రీనివాసు (రుణగ్రహీత), మంచాల లలిత (సహ-రుణగ్రహీత) | 17-జూలై-26 రూ. 9,22,381/- తొమ్మిది లక్షల ఇరవై రెండు వేల మూడు వందల ఎనభై ఒక రూపాయలు మాత్రమే 16-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, రాజమండ్రి మున్సిపల్ 1వ వార్డు, కోటిలింగాల పేట, 13వ ప్రాంతం, T.S. నం. 43లో ఉన్న 274.7 చదరపు గజాల స్థలం మరియు అందులోని డోర్ నం. 13-15-60/2 గల పెంకుటి ఇల్లు, A.C.C. షీట్ల షెడ్ మరియు ఉత్తర వైపున ఉమ్మడి దారి; ఈ క్రింది సరిహద్దులు మరియు కొలతల పరిధిలో ఉన్న ఆస్తి. పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య, పైన చెప్పిన రెండు అంశాలను కలిపి ఒకే ఆస్తిగా పరిగణించగా, అందులో ఉన్న 37.65 చదరపు గజాల లేదా 31.48 చదరపు మీటర్ల స్థలం, తలుపులు, కిటికీలు, అల్మారాలు, సీలింగ్, A.C.C. షెడ్ మొదలైన నిర్మాణాలు మరియు విద్యుత్ సర్వీస్ కనెక్షన్; అలాగే 12.55 చదరపు గజాల లేదా 10.49 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 1/3 వంతు ఉమ్మడి హక్కు మొత్తం విస్తీర్ణం 56.55 చదరపు గజాలు మరియు అన్ని సాధారణ అనుభోగపు హక్కులు కలిగి ఉంటుంది. | |
| (రుణ ఖాతా నెం.) 23660000975503 & 22660000264963, మదక నాగరాజ (రుణగ్రహీత), ఎం. లక్ష్మీ దేవి (సహ-రుణగ్రహీత), మదక వెంకటరమణ (సహ-రుణగ్రహీత) | 17-జూలై-26 రూ. 10,56,853/- పది లక్షల యాభై ఆరు వేల ఎనిమిది వందల యాభై మూడు రూపాయలు మాత్రమే 16-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** స్థిరాస్తి: చిత్తూరు జిల్లా, మదనపల్లె సబ్-డిస్ట్రిక్ట్, మదనపల్లె మున్సిపల్ పరిధి, బండమీద కమ్మపల్లి గ్రామం, సర్కార్ మెట్ట భూమి, సర్వే నం. 30-4, 2వ వార్డు, రామిరెడ్డి లేఅవుట్ నుండి రాజా నగర్ ఎక్స్‌టెన్షన్ ప్రాంతం. భవన అసెస్‌మెంట్ నం. 3549, ఇంటి నం. LI-250-B-15 కలిగిన స్థలం మరియు దానిపై నిర్మించిన భవనం. స్థలం కొలతలు: తూర్పు-పడమర 39 1/4 అడుగులు లేదా 11.98 మీటర్లు, ఉత్తర-దక్షిణం 27 అడుగులు లేదా 8.23 మీటర్లు; మొత్తం విస్తీర్ణం 117 3/4 చదరపు గజాలు. ఆ స్థలంలో నిర్మించిన నిర్మాణాలు: RCC గ్రౌండ్ ఫ్లోర్ 38 3/4 x 10 = 387 1/2 చ.అడుగులు - గమనిక: అసలు వివరాలలో కొలతలో స్పష్టత లోపం ఉన్నట్లుంది, కానీ మొత్తం విస్తీర్ణం 1335.25 చ.అడుగులుగా పేర్కొనబడింది, మరొక RCC గ్రౌండ్ ఫ్లోర్ భాగం 35 3/4 x 13 = 464 3/4 చ.అడుగులు మరియు RCC మొదటి అంతస్తు 21 x 23 = 483 చ.అడుగులు; మొత్తం భవన విస్తీర్ణం 1335.25 చదరపు అడుగులు. భవనంలో అమర్చిన తలుపులు, చట్రాలు, వెంటిలేషన్లు, అల్మారాలు, విద్యుత్ పరికరాలు, విద్యుత్ మీటర్ నం. 3794, మరుగుదొడ్డి, స్నానపు గది, కుళాయి మొదలైనవి మరియు అన్ని ఫిక్చర్లు/ఫిట్టింగ్‌లు ఇందులో ఉన్నాయి. ప్రస్తుత ఇంటి నం. 2-250-B-15, అసెస్‌మెంట్ నం. 1009003054. | |
| (రుణ ఖాతా నెం.) 23660002290867 & 24660002199637, మచా భాస్కర్ రావు (రుణగ్రహీత), మచా సుధారాణి (సహ-రుణగ్రహీత), మచా వెంకట్రావు (సహ-రుణగ్రహీత) | 21-జూలై-26 రూ. 11,65,659/- పదకొండు లక్షల అరవై ఐదు వేల ఆరు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే 21-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** పశ్చిమ గోదావరి జిల్లా, గణపవరం సబ్-డివిజన్, నిడమర్రు మండలం, పెదనింద్రకోలను గ్రామానికి చెందిన మాచా వెంకట్రావు గారి RCC భవనంతో సరిహద్దులు కలిగి ఉంది. పెదనింద్రకోలను గ్రామం R.S. నం. 332/1లో, ఇంటి నం. 1-127 కలిగిన 244 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న RCC భవనం. | |
| (రుణ ఖాతా నెం.) 24660001659630, తొండేపు వి.వి.యు.సి. శేఖర రావు (రుణగ్రహీత), తొండేపు దుర్గా భవాని (సహ-రుణగ్రహీత) | 21-జూలై-26 రూ. 11,42,436/- పదకొండు లక్షల నలభై రెండు వేల నాలుగు వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే 21-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** కృష్ణా జిల్లా, పామర్రు సబ్-రిజిస్ట్రీ, పెదపారుపూడి మండలం, యలమర్రు గ్రామ పంచాయితీ పరిధిలోని యలమర్రు గ్రామంలో, R.S. నం. 132/4లో, ఇంటి నం. 6-68 కలిగి, 73.0 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తి దీని సరిహద్దులు... | |
| (రుణ ఖాతా నెం.) 23630000094231, గజ రాజ్య లక్ష్మి (రుణగ్రహీత), గజ సుబ్బారెడ్డి (సహ-రుణగ్రహీత) | 21-జూలై-26 రూ. 9,69,302/- తొమ్మిది లక్షల అరవై తొమ్మిది వేల మూడు వందల రెండు రూపాయలు మాత్రమే 21-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** డోన్ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా, కర్నూలు జిల్లా, వెల్దుర్తి మండలం, కలుగోట్ల గ్రామ పంచాయితీ, కృష్ణాపురం గ్రామం, సర్వే నం. 128లో అసెస్‌మెంట్ నం. 140, ఇంటి నం. 8-36 కలిగి, 41.55 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తి. కింది వివరాలను కలిగి ఉంది: విస్తీర్ణం; H.No 8-36, In అసెస్‌మెంట్ నెం 140 సర్వే నెం. 128 కృష్ణాపురం గ్రామం, కలుగోట్ల గ్రామపంచాయితీ, కర్నూలు జిల్లా, వెల్దుర్తి మండలంలో 41.55 చదరపు గజాలు. డోన్ SRO అండ్ కర్నూల్ ఆర్.ఓ. ఏరియా గ్రౌండ్ ఫ్లోర్: 374 చదరపు అడుగులు మరియు మొదటి అంతస్తు 374 చదరపు అడుగులు | |
| (రుణ ఖాతా నెం.) 24660001857017 & 23660001892362, కవేటగారి శంకర్ (రుణగ్రహీత), కవేటగారి మరియమ్మ (సహ-రుణగ్రహీత) | 21-జూలై-26 రూ. 7,12,646/- రూ. ఏడు లక్షల పన్నెండు వేల ఆరు వందల నలభై ఆరు మాత్రమే 21-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** డాక్యుమెంట్ ప్రకారం ఇంటి ఆస్తి, గ్రౌండ్ ఫ్లోర్ & ఫస్ట్ ఫ్లోర్-సర్వే నం.279/3, ఇ. నెం: 3-209/1, వీపనగండ్ల గ్రామం, మిద్దూరు మండలం, నంద్యాల జిల్లా నందికొట్కూరు సబ్ డివిజన్, నంద్యాల (జిల్లా), నందికొట్కూరు సబ్ డివిజన్, నంద్యాల, నంద్యాలలో, నంద్యాల, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా. AP-518422. నందికొట్కూర్ సబ్-రిజిస్ట్రేషన్, నంద్యాయ రిజిస్ట్రేషన్ జిల్లా.., కింది వివరాలను కలిగి ఉంది: డాక్యుమెంట్ ప్రకారం గ్రౌండ్ ఫ్లోర్ & మొదటి అంతస్తు, సర్వే నెం.279/3, నెం: 3-209/1, వీపనగండ్ల గ్రామం, మిద్దూరు మండలం, నంద్యాల సబ్-రిజిస్ట్రేషన్, నంద్యాల జిల్లా, నంద్యాల సబ్-రిజిస్ట్రేషన్ నందికొట్కూరు సబ్ డివిజన్, నంద్యాల (జిల్లా), నందికొట్కూరు, సబ్-రిజిస్ట్రేషన్, నంద్యై రిజిస్ట్రేషన్ జిల్లా. AP-518422. మొత్తం విస్తీర్ణం 242.0 చదరపు గజాలు ఇంటి ఆస్తి. గ్రౌండ్ ఫ్లోర్ కొలతలు: తూర్పు వైపు 66'0, పడమర వైపు 66'0, ఉత్తర వైపు 33'0, దక్షిణ వైపు 33'0. మొత్తం విస్తీర్ణం 242.0 చదరపు గజాలు; ప్లాట్ విస్తీర్ణం 312 చదరపు అడుగులు RCC నిర్మాణం. | |
| (రుణ ఖాతా నెం.) 24630000075245, నల్లూరి లక్ష్మి (రుణగ్రహీత), నల్లూరి ఆంజనేయులు (సహ-రుణగ్రహీత) | 21-జూలై-26 రూ. 4,39,505/- నాలుగు లక్షల ముప్పై తొమ్మిది వేల ఐదు వందల ఐదు రూపాయలు మాత్రమే 21-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం, భావదేవరపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని భావదేవరపల్లి గ్రామం, సర్వే నం. 224-13, ఇంటి నం. 1-149 వద్ద ఉన్న 145-00 చదరపు గజాల విస్తీర్ణంలోని ఇంటి స్థలం అందులో 300 చదరపు అడుగుల విస్తీర్ణంలో RCC నిర్మాణం ఉంది. మొత్తం 1305 చదరపు అడుగుల విస్తీర్ణం మరియు అందులో ప్రస్తుతం ఉన్న లేదా భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో సహా. | |
| (రుణ ఖాతా నెం.) 25660000582499, పాస్తుల నరసింహస్వామి (రుణగ్రహీత), పాస్తుల సత్యవతి (సహ-రుణగ్రహీత) | 21-జూలై-26 రూ. 8,39,005/- రూపాయలు ఎనిమిది లక్షల ముప్పై తొమ్మిది వేల ఐదు మాత్రమే 21-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** R.S. నం. 595లో ఉన్న మొత్తం విస్తీర్ణంలో పడమర వైపున 0-13 ఎకరాల నుండి, ఉత్తర వైపున రోడ్డు కోసం 1 సెంట్ వదిలి, తూర్పు వైపున 0-14 ఎకరాల నుండి మరియు మధ్యలో 10-65 ఎకరాల నుండి కలిపి ఉన్న 314.6 చదరపు గజాల స్థలంలో, సంబంధిత వ్యక్తులకు చెందిన 2/3 వంతు అవిభక్త ఉమ్మడి హక్కు అంటే 209.73 చదరపు గజాలు మరియు 1/3 వంతు అవిభక్త ఉమ్మడి హక్కు అంటే 104.86 చదరపు గజాలు. | |
| (రుణ ఖాతా నెం.) 23630000106301, దార్ల కొండలు (రుణగ్రహీత), దార్ల పెద్ద మరియమ్మ (సహ-రుణగ్రహీత) | 09-జూలై-26 రూ. 4,82,258/- రూపాయలు నాలుగు లక్షల ఎనభై రెండు వేల రెండు వందల యాభై ఎనిమిది మాత్రమే 08-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** ప్రకాశం జిల్లా, ఒంగోలు రెవెన్యూ డివిజన్, దర్శి సబ్-డివిజన్, దొనకొండ మండలం - రుద్రసముద్రం గ్రామ పంచాయితీ పరిధి, రుద్రసముద్రం గ్రామం సర్వే నం. 153/11 - ప్రస్తుతం రుద్రసముద్రం గ్రామంలోని నివాస స్థలం విస్తీర్ణం: 0-01 1/2 సెంట్లు లేదా 72 చదరపు గజాలు - ఇందులో డోర్ నం. 3-60, అసెస్‌మెంట్ నం. 678 కలిగిన RCC ఇల్లు మరియు స్థలం ఉన్నాయి. ఈ సరిహద్దుల మధ్య 0-01 1/2 సెంట్లు లేదా 72 చదరపు గజాల స్థలం, అందులో 172 చదరపు అడుగుల RCC భవనం, అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో సహా. | |
| (రుణ ఖాతా నెం.) 23660000438015 & 21660000818964, ఎస్. ప్రసాద్ (రుణగ్రహీత), ఎస్. పుష్ప (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 3,09,475/- రూపాయలు మూడు లక్షల తొమ్మిది వేల నాలుగు వందల డెబ్బై ఐదు మాత్రమే 15-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కుప్పం సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, శాంతిపురం మండలం, మఠం గ్రామ పంచాయితీ, మఠం సంతంపల్లి గ్రామం, మెట్ట భూమి సర్వే నం. 8/1C1 మొత్తం విస్తీర్ణం 0.34 సెంట్లు, ఇందులో తూర్పు-పడమర 40 అడుగులు లేదా 12.19 మీటర్లు మరియు ఉత్తర-దక్షిణం 40 అడుగులు లేదా 12.19 మీటర్లు కొలతలు కలిగి, మొత్తం 1600 చదరపు అడుగులు లేదా 177.77 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం; మరియు అందులో నిర్మించిన భవనం ప్రస్తుతం డోర్ నం. 3-3-A-50, మఠం గ్రామ పంచాయితీ ఆస్తి పన్ను అసెస్‌మెంట్ నం. 247, విద్యుత్ సర్వీస్ నం. 00781 మరియు ఆ ఇంటికి సంబంధించిన అన్ని ఫిక్చర్లు మరియు అమరికలు. ఇంటి కొలతలు: తూర్పు-పడమర 31.55 అడుగులు, ఉత్తరం-దక్షిణం 27.5 అడుగులు, మొత్తం వైశాల్యం 866.25 చదరపు అడుగులు R.C.C భవనం. | |
| (రుణ ఖాతా నెం.) 25660000850645, బైముతక వెంకటేష్ (రుణగ్రహీత), బైముతక తిరుపతమ్మ (సహ-రుణగ్రహీత) | 21-జూలై-26 రూ. 9,15,223/- రూపాయలు తొమ్మిది లక్షల పదిహేను వేల రెండు వందల ఇరవై మూడు మాత్రమే 21-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** 61.5 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలం మరియు దానిపై ఉన్న నిర్మాణాలు D.No. 37-80-1, అసెస్‌మెంట్ నం. 1187014340; ఇంటి పన్ను రసీదు ప్రకారం D.No. 1-37-80-1, అసెస్‌మెంట్ నం. 1187014340). ఇది NTR జిల్లా, కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొండపల్లి గ్రామం, R.S.No. 448/1 లో ఉంది. | |
| (రుణ ఖాతా నెం.) 24630000044284, ఎ. చిన్న మాధవ స్వామి (రుణగ్రహీత), మారెడ్డి కవిత (సహ-రుణగ్రహీత) | 09-జూలై-26 రూ. 8,87,250/- రూపాయలు ఎనిమిది లక్షల ఎనభై ఏడు వేల రెండు వందల యాభై మాత్రమే 08-జూలై-26 నాటికి |
| **తనఖా ఆస్తి యొక్క వివరణ** స్థిరాస్తి - ఇంటి నం. 2-26 (అసెస్‌మెంట్ నం. 353), విస్తీర్ణం 175.00 చదరపు గజాలు, సర్వే నం. 438 పైకి (Sy.No. 438 Paiki), తెడకనపల్లె గ్రామం, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా SRO కల్లూరు మరియు RO కర్నూలు పరిధి. కొలతలు: తూర్పు-పడమర 45 అడుగులు మరియు ఉత్తరం-దక్షిణం 35 అడుగులు. మొత్తం వైశాల్యం 1575 చదరపు అడుగులు, దీనిపై ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో సహా. | |

తేది : 02.09.2026
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్

అధీకృత అధికారి
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్.

వార్త

అతిగా జాగ్రత్తపడడం దౌర్భాగ్యుని లక్షణమైతే, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం అవివేకి లక్షణం.

న- సెసిల్

# భారత్ ఓ వికసిత మంత్రం!

ఎనిమిది దశాబ్దాల క్రితం మౌలిక వనరులున్నా అభివృద్ధికి నోచని భారతదేశం మిశ్రమ ఆర్థిక వ్యవస్థతో వడివడిగా అడుగులు వేసుకుంటూ తాజాగా ప్రపంచ దేశాలకు అభివృద్ధి మంత్రాన్ని అందిస్తోంది. భారత్ అభివృద్ధి నమూనా ప్రపంచానికే ఆదర్శంగా నిలిచి గెలిచిందని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా నిర్వచించడం విశేషం. భారత్ సాధించిన అనుభవాలను క్రోడీకరించుకుని ప్రపంచంలోని ఇతర దేశాలు కూడా అభివృద్ధిలో ముందడుగు వేయగలిగే స్థాయికి చేరుకుంటాయని ఆయన విశ్లేషిస్తున్నారు. భారత్ 2047 నాటికి వికసిత్ భారత్‌గా ఎదగాలన్న లక్ష్యంతో ముందుకు కదలడాన్ని ఆయన ప్రశంసించారు. ఇటీవలనే అమెరికా అధ్యక్ష భవనం 'వైట్‌హౌస్' కూడా భారత్ ఆర్థిక వ్యవస్థ గణనీయమైన జిడిపి వృద్ధి 7.8 శాతంతో దూసుకువెళ్తున్న విషయంపై స్పందించింది. భారత్‌లో అత్యధిక పెట్టుబడులు పెట్టేందుకు అమెరికా కంపెనీలు ఉవ్విళ్లూరడానికి కారణం ఇదేనన్న విషయం చెప్పకనే చెప్తోంది. భారత్ ఆర్థిక వ్యవస్థ అత్యంత క్రియాశీలకంగా దృఢంగా స్థితిస్థాపకతతో ఉందని వైట్‌హౌస్ సీనియర్ డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ కుష్‌దేశాయ్ వ్యాఖ్యానించారు. చైనాలో కన్నా అమెరికా పెట్టుబడులు భారత్‌నే ఆకర్షించాయని గణాంకాలు చెబుతున్నాయి. నార్త్ కరోలినాలో జరిగిన జి20 ఆర్థికమంత్రుల సమావేశం సందర్భంగా పలు వార్తా సంస్థలతో ఆయన ఈ విషయాలను స్పష్టం చేశారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ మరింతగా వెలుగొందగలదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్నట్లు వివరిస్తున్నారు. అమెరికాలో భారత్ పెట్టుబడులకు ఆహ్వానించడం, అదే సమయంలో భారత్‌లో అమెరికా పెట్టుబడులను పెట్టడం అన్న రెండు సందర్భాలుభారత్‌కు ప్రోత్సాహకరమే. అందుకే ప్రపంచంలో ప్రధానంగా పశ్చిమాసియా యుద్ధ సంక్షోభంలోనూ భారత్ ఆర్థిక ప్రయాణానికి ఎటువంటి ఆటంకం ఏర్పడలేదు. అభివృద్ధి అంటే కేవలం ఆర్థిక వృద్ధి మాత్రమే కాదు, సాంకేతికతను ప్రజల్లోకి బలంగా నాటుకునేటట్లు చేయడం ద్వారా పెట్టుబడులను ఆకర్షించుకోవాలని, ఉద్యోగ ఉపాధులకు బాటలు వేయడంలోనే భారత్ ఇతర దేశాలకు పెద్దగా నమ్మకం కలిగించింది. సామాన్యుడి జీవన ప్రమాణం పెంచడంలో కూడా భారత్ సమాంతర వృద్ధి సాధించింది. ఇవన్నీ ఇతర దేశాలు పరిగణనలోకి తీసుకున్న అంశాలు. ఈ విషయాలన్నిటిపై ప్రపంచ బ్యాంకు బాగా విశ్లేషించుకుని వ్యాఖ్యానించడం భారత్‌కు ఓ విధంగా చెప్పాలంటే ప్రశంసలే. ఎవరిమీద ఎవరికి ఎలాంటి అభిప్రాయాలున్నా కళ్లెదుట కాంక్షించే అభివృద్ధిని కాదనలేరు. భారత డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రపంచ బ్యాంకు తరపున బాగా ప్రశంసలు అందుకుంది. ఆధార్ నుంచి బ్యాంకు ఖాతాల వరకు రూపొందించిన డిజిటల్ వ్యవస్థ రూపురేఖలను ఇతర దేశాలు కూడా అందిపుచ్చుకుంటున్నాయి. వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగంలో భారత్ ముందడుగు వేసిందన్న విషయాన్ని ఇటీవల తాను ఉత్తరప్రదేశ్‌లోనూ పర్యటిస్తున్న సమయంలో చిన్నసన్నకారు రైతులకు వ్యవసాయఇన్‌పుట్స్ అందించేందుకు సహకార సంఘాలు, గూగుల్, ప్రపంచ బ్యాంకు రూపొందించుకున్న విధానం ఎంతో బేషుగ్గా ఉందని అభినందించారు. ప్రపంచ బ్యాంకు తాజా గణాంకాల మేరకు 2025లో భారత్ జిడిపి అభివృద్ధి 7.6 శాతంగా నమోదైంది. అదే సమయంలో జిడిపి వృద్ధి 3.96 ట్రిలియన డాలర్లకు చేరింది. వికసిత్ భారత్ లక్ష్యసాధనలో తమ భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు ప్రపంచ బ్యాంకు భరోసానిచ్చింది. వచ్చే ఐదేళ్లపాటు సాలీనా 8-10 బిలియన్ డాలర్లమేర ఆర్థిక సహాయం అందించేప్రణాళికకు లోబడి ఉంది. ప్రపంచ బ్యాంకు ఆర్థికవ్యూహంలో ప్రైవేట్ రంగంలో కూడా ఉద్యోగావకాశాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రయత్నం. అందుకు అనుకూలమైన కార్యక్రమాల రూపకల్పనలో భారత్ చోదకశక్తిగా పనిచేస్తోంది. ప్రతి భారతీయుడి జీవన ప్రమాణాల్లోనూ జీవన వృద్ధిలో కనిపించదగిన మార్పు, ఆశించిన ఆకాంక్షల తీరులో గ్రామీణ రైతాంగ ఆదాయ పెంపులో, మహిళా పారిశ్రామికవేత్తల రాణింపు వంటి అంశాల్లో భారతీయ సామర్థ్యానికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు లభిస్తోంది. వికసిత్ భారత వృద్ధికి, ప్రపంచబ్యాంకు భాగస్వామ్య ప్రణాళికకు తగిన సారూప్యత కనపడుతోంది. వ్యవసాయంలో సాంకేతికతను చొప్పించడం ద్వారా సహకార రంగంలో ఉద్యోగ సృష్టికి మార్గం చూపవచ్చునని బంగా అంచనా.'జెన్‌జీ'కి ఉద్యోగాల కల్పనకు దారి చూపకపోతే యువత అసంతృప్తి చెలరేగుతుంది. కనుక ప్రపంచబ్యాంకు ప్రణాళికల్లో కూడా ఉద్యోగసృష్టి జరిగేఅంశాలపైనే దృష్టి సారిస్తున్నారు. భారత్ నమూనాను ప్రపంచ దేశాలకు మార్గదర్శకత్వం అయ్యే తరుణంలో ఇతర దేశాలు సులభంగా గ్రహించగల విధానాలను కలిగిఉండాలి. నిరంతర సంస్కరణలే భారత్ నమూనా నాకు పునాది. ప్రస్తుతం ఆఫ్రికా,లాటిన్ అమెరికా దేశాలకు భారత్ నమూనా ప్రధాన ఆకర్షణగాఉంది. భారత్ అభివృద్ధిలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కీలకపాత్ర పోషించిందని ప్రపంచబ్యాంకు నమ్ముతోంది. అందువల్లనే మిగతా దేశాలు కూడా అటువైపుగా దారితీయగల అవకాశాలను అంచనా వేస్తోంది. ఆధార్ వ్యవస్థ ద్వారా కోట్లాది మంది పౌరులను బ్యాంకింగ్ వ్యవస్థకు అనుసంధించడం ఆర్థిక సమ్మిళితానికి మంచి ఉదాహరణ. ప్రపంచ ఆర్థిక ఒడిదొడు కుల్లోనూ భారత్ 7 నుండి 8శాతం వృద్ధిరేటును సాధించడం విశేషమని ప్రపంచబ్యాంకు ప్రకటించింది. ప్రాథమిక ఆరోగ్యసేవలు, విలువ ఆధారిత తయారీ రంగాల్లో ఉన్న ఉద్యోగ సామర్థ్యాన్ని పెంచుకోవడం ద్వారా మరింత ఆర్థిక వృద్ధి జతకూడగలదు.సాంకేతిక వినియోగంతో వ్యవసాయం లో అద్భుత ఫలాలు సాధించవచ్చునని ఆ దిశగా ఇతర దేశాలు భారత్ మార్గదర్శకత్వ స్ఫూర్తిని తీసుకోవాల్సి ఉంటుంది.

మనకున్న దురభిప్రాయాన్ని పట్టుకొని వ్రేల్లాడేకంటే దాన్ని మార్చుకోవడమే మంచిది.



సోక్రటీస్

సద్వచనాలు విని ప్రయోజనం లేదు. వాటిని నిత్య జీవితంలో ఎంతవరకు ఆచరణలోకి తెస్తున్నామన్నదే ముఖ్యం.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు

### దొంగబాబాల ఆటకట్టించాలి

రౌతు మెత్తనైతే గుర్రం మూడు కాళ్లతో నడుస్తుందట.పిల్లి గుడ్డిదయితే ఎలుక ఏదో చూపిందట.అలాగ ఉంది దేశంలో రాష్ట్రంలో పాలకుల పరిస్థితి.నెహ్రూ కాలంలో బాబా అనేవాడు ఎక్కడ కనిపించేవాడు కాదు. కనిపిస్తే తంతారని భయం.ఇందిరాగాంధీ కాలంలో సగం నుండి బాబాలు బయలు దేరారు. మోడీ కాలంలో నేరుగా పార్లమెంటు భవనాన్ని ప్రారంభం చేసే స్థాయికి ఎదిగారు. మోడీనే నేరుగా కోయంబత్తూరు దగ్గర జగ్గీ వాసుదేవ్ బాబా ఆశ్రమాన్ని ప్రారంభించాడు. హత్యలు అత్యాచారాలు చేసిన డేరా బాబాకు 20 ఏళ్ల శిక్షపడితే 17 సార్లు పెరోల్ బెయిల్ వచ్చింది. ఇలాంటి వారిని జైల్లలో పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ప్రజలు ఇంకా మోసపోకముందే ప్రభుత్వం కళ్లుతెరవాలి.ఇప్పటికైన ప్రజలు ఇంకా మోసపోకుండాప్రభుత్వం ఇలాంటి దొంగల పని పట్టాలి.

\- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశంజిల్లా

### ఎల్‌నినో కారణంగా పోయిన పంటలెన్నో?

పసిఫిక్ మహాసముద్రం తూర్పు, మధ్య భూ మధ్య రేఖ ప్రాంతంలో సముద్రఉపరితల ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగడాన్ని ఎల్‌నినో అంటారు. దీనివల్ల గాలి వీచే దిశలు మారిపోయి ప్రపంచ వ్యాప్తంగా వాతావరణంలో తీవ్రఅవాంతరాలు ఏర్పడతాయి.కొన్నిప్రాంతాలలో కరవు తాండవిస్తే, మరికొన్నిచోట్ల భారీ వర్షాలు కురుస్తాయి. ఎల్‌నినో ప్రభావం భారతదేశంలో వర్షపాతానికి కీలకమైన నైరుతి రుతుపవనాలపై ఎక్కువగాఆధారపడి ఉండటం వలన ఆప్రభావంతో నైరుతి రుతుపవనాలు బలహీన పడటం కారణంగా కరవు పరిస్థితులు ఏర్పడి పంటలకు భారీ నష్టం వాటిల్లింది.

\- డా.దన్నాన అప్పలనాయుడు,విజయనగరం

### ఆడవారిని గౌరవిద్దాం

ఆడపిల్లలను మన సోదరీమణులుగా భావించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఎక్కడైనా మహిళలను గౌరవంగా చూడాలి,వారికి అవసరమైనప్పుడు అండగా నిలిచి రక్షణగాఉండాలి. చిన్నప్పటినుంచే పిల్లలకు ఆడపిల్లలను, మహిళలను గౌరవించడం, వారితో మర్యాదగా, బాధ్యతగా మెలగడం తల్లిదండ్రులు నేర్పించాలి. ప్రతి తల్లిలో అమ్మను,ప్రతి సోదరిలో ఆత్మీయతను చూడగలిగే మంచి సంస్కారాన్ని పిల్లల్లో పెంపొందించాలి. స్త్రీకి ఇచ్చే గౌరవమే మన వ్యక్తిత్వానికి నిజమైన గుర్తింపు.

\-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### విద్యార్థులే నిర్వాసితులు

విశాఖపట్నం, మారికవలసలో ఆంధ్రప్రదేశ్ గిరిజన బాలుర గురుకుల పాఠశాల 2004సంవత్సరం నుండి విజయవంతంగా నడుస్తోంది. ఏటేటా పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు నమోదు చేస్తోంది. అక్కడ చదువుకున్న విద్యార్థులు మంచి సంఖ్యలోనే ఉన్నత విద్యా సంస్థల్లో అవకాశాలు పొందారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో చక్కగా నడపబడుతూ ఉత్తరాంధ్రలోని గిరిజన బాలురకునాణ్యమైన విద్యనందిస్తూ పేరొందిన విద్యాలయం ఇది. ఈ విద్యాలయాన్ని ఉన్న ఫలంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా మార్చేయాలన్నది ప్రభుత్వ నిర్ణయం. అంటే ఇక్కడి విద్యార్థుల్ని ఖాళీ చేసి 600 మంది ఇంటర్మీడియట్ గిరిజన బాలబాలికలకు నీట్,ఐఐటీపరీక్షలకు ప్రైవేటు కోచింగ్ కూడా ఇప్పించి సిద్ధంచేస్తారట.కోచింగ్ ఉద్దేశ్యం మంచిదే.కానీ అందుకోసం విద్యాసంవత్సరం మొదలై మూడు మాసాల తర్వాత,కుదురుకొని చదువులో ఉన్నవారిని ఉన్నఫలంగాఖాళీ చేయించికొత్త కోచింగ్ సెంటర్ మొదలు పెట్టడమే బాగాలేదు.

\- డా.డి.వి.జి.శంకర రావు, విజయనగరం

### విపత్తులను ముందుగానే అంచనా వేయాలి

ఒకే దేశంలో, ఒకే సమయంలో ఒక ప్రాంతం చుక్క నీటి కోసం ఎదురుచూస్తుంటే మరో ప్రాంతం వరద నీటిలో మునిగిపోవడం భారత భౌగోళిక వైవిధ్యానికి విషాదకరమైన ప్రతిబింబం. మరింత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఇదే విరుద్ధ దృశ్యం ఒక్కోసారి ఒకేరాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో కనిపిస్తుంది. ప్రకృతి వైవిధ్యం సహజమే అయినా, ప్రజల కష్టాలు మాత్రం ప్రతి ఏటా పునరావృతం కావడం సహజం కాదు. వర్షం తక్కువైతే కరువు, ఎక్కువైతే వరద అన్నట్టుగా పరిస్థితి మారింది. నగరాల్లోఅయితే సాధారణ వర్షానికే రహదారులు కాలువలుగా మారుతున్నాయి. ప్రతి ఏడాది ఉపశమన చర్యల కోసం ఎదురుచూసే దేశం నుంచి, విపత్తులను ముందుగానే అంచనా వేసి వాటి ప్రభావాన్ని తగ్గించే దేశంగా భారత్ మారాల్సిన సమయం వచ్చింది.

\- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పురాతన సాంప్రదాయాలు పాటించాలి

గ్రామాలలో జరిగే బోనాల పండుగలు భక్తి శ్రద్ధలతో అమ్మవారికిపూజలు నైవేద్యాలు సమర్పించాలి.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుజరగకుండా రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ సామరస్యబద్ధంగా వేడుకలు జరుపుకోవాలి. చిన్న పెద్దఅనే తేడా లేకుండా అందరిని గౌరవిస్తూ వేడుకలను జరుపుకోవాలి.సంప్రదాయాలను భవిష్యత్‌తరాలకు తెలపాలి.

\- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్


మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# ఆస్పత్రుల్లో భద్రతకు భరోసా ఏది?

ఆస్పత్రి అనుమతులు, పునరుద్ధరణలు, పరికరాల తనిఖీలు వంటి అంశాలను ఒక సమగ్ర డిజిటల్ వ్యవస్థతో అనుసంధానం చేస్తే జవాబుదారీతనం పెరుగుతుంది. ఆస్పత్రులు కూడా తమ భద్రతా ప్రమాణాలను ప్రజలకు పారదర్శకంగా తెలియజేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా, ఆరోగ్య సేవలను కేవలం వ్యాపార సేవగా చూడకూడదు. రోగిఆస్పత్రికి డబ్బు చెల్లించి చికిత్స కొనుగోలు చేస్తున్న వినియోగదారుడు మాత్రమే కాదు, అతని ప్రాణాన్ని ఆస్పత్రి తన బాధ్యతగా స్వీకరిస్తుంది. ఈ బాధ్యతకు భద్రతే పునాది. వైద్యం అందించే ప్రదేశంలోనే రోగి ప్రాణానికి ముప్పు ఏర్పడితే అది వైద్యవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. ఆరోగ్యమే మహాభాగ్యం అని చెప్పడం మాత్రమే సరిపోదు. ఆరోగ్య సేవలను అందించే సంస్థలు కూడా భద్రతే మొదటి ప్రాధాన్యం అనే సిద్ధాంతాన్ని ఆచరణలో చూపాలి.

నందూరి రవిశంకర్

ఫ్లోరెన్స్ నైటింగేల్ చెప్పినట్లు, రోగికి హాని చేయకుండా ఉండటమే ఒక ఆస్పత్రికి ఉండాల్సిన ప్రాథమిక లక్షణం. వైద్యం కోసం ఆస్పత్రి గడప తొక్కిన వ్యక్తి అక్కడి నుంచి ఆరోగ్యంగా బయటకు వస్తాడనే నమ్మకంతోవస్తాడు. అయితే ఇటీవలి ఘటనలు ఆ నమ్మకాన్నే ప్రశ్నార్థకం చేస్తున్నాయి. అనారోగ్యంతో పోరాడుతున్న రోగులు, ముఖ్యంగా తమంతట తాము కదలలేని స్థితిలో ఉన్న శిశువులు, వృద్ధులు, అత్యవసర చికిత్స పొందుతున్న వారు ఆస్పత్రుల్లో అగ్ని ప్రమాదాలు, విద్యుత్ లోపాలు, పరికరాల పేలుళ్ల వంటి ఘటనలకు బలవుతున్న తీరు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మహారాష్ట్రలోని అమరావతి జిల్లా ఆస్పత్రిలో సోమవారం వేకువజామున నవజాత శిశు సంరక్షణ యూనిట్‌లో వెంటిలేటర్ పేలి ముగ్గురు నవజాత శిశువులు మృత్యువాత పడటం, మరో శిశువు ప్రాణాపాయస్థితిలో ఉండటం అత్యంత విషాదకరం. మూడు విభాగాల్లో ఉన్న ఆ యూనిట్‌లో 39 మంది శిశువులు చికిత్స పొందుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మిగిలిన శిశువులను సురక్షితంగా బయటకు తీసుకురావడం ఉపశమనకరమైన అంశమే అయినా, ముగ్గురు పసికందుల ప్రాణాలు తిరిగి రావు.వారి తల్లిదండ్రులకు మిగిలింది జీవితాంతం మానని గాయం మాత్రమే. ఇలాంటి ఘటనలను కేవలం ప్రమాదాలుగా పేర్కొని చేతులు దులుపుకోవడం సమంజసం కాదు. ప్రమా దం అనేది ఊహించని, నివారించలేని ఘటన అయితేనే ఆ పదానికి అర్థం ఉంటుంది. కానీ ముందస్తు జాగ్రత్తలతో, క్రమబద్ధమైన తనిఖీలతో, సక్రమమైన నిర్వహణతో నివారించగల ప్రమాదం జరిగితే దానిని కేవలం ప్రమాదంగా పరిగణించలేం. ముఖ్యంగా ఆస్పత్రుల విషయంలో ఈ ప్రశ్న మరింత తీవ్రంగా నిలుస్తుంది. నవజాత శిశు సంరక్షణ కేంద్రాల్లో చికిత్స పొందేవారు సాధారణ రోగులు కాదు. నెలలు నిండక ముందే పుట్టిన శిశువులు, తక్కువ బరువుతో జన్మించిన పిల్లలు, శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్నవారు, అత్యంత క్లిష్టమైన ఆరోగ్యపరిస్థితుల్లో ఉన్నవారే అక్కడ ఉంటారు. వారికి ప్రతి క్షణం వైద్య పరికరాల సహాయం అవసరం. అలాంటి ప్రాంతంలో విద్యుత్ వ్యవస్థ, వెంటిలేటర్లు, ఆక్సిజన్ సరఫరా, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు అన్నీ నిరంతరం పనిచేసే స్థితిలో ఉండాలి. ఏచిన్న లోపమైనా ప్రాణాంతకంగా మారే అవకాశం ఉంటుంది. అందుకే ఆస్పత్రుల్లో భద్రత అనేది అదనపు సౌకర్యం కాదు, అది చికిత్సలో అంతర్భాగం. వైద్యుడు ఎంత నైపుణ్యం కలిగి ఉన్నా, నర్సింగ్ సిబ్బంది ఎంత అప్రమత్తంగా ఉన్నా, ఆస్పత్రి భవనం, విద్యుత్ వ్యవస్థ, అగ్నిమాపక ఏర్పాట్లు, వైద్య పరికరాల నిర్వహణలో నిర్లక్ష్యం ఉంటే మొత్తం వైద్యవ్యవస్థే ప్రమాదంలో పడుతుంది. మన దేశంలో ఆస్పత్రుల నిర్వహణ, అగ్నిప్రమాదాల నివారణ, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణకు సంబంధించి పలు నిబంధనలు ఉన్నాయి. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌కు సంబంధించిన చట్టాలు, నేషనల్ బిల్డింగ్ కోడ్, అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు, విద్యుత్ భద్రతా నియమాలు వంటి వ్యవస్థలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి.స్థానిక అగ్నిమాపక విభాగాల తనిఖీలు, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు, ఫైర్ అలారాలు,ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు వంటి



ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాల్సిందే. అయితే సమస్యనిబంధనలు లేకపోవడంలో మాత్రమే లేదు. నిబంధనలు అమలవుతున్నాయా? అన్నదే అసలు ప్రశ్న. చాలా సందర్భాల్లో భద్రతా ధృవపత్రాలు తీసుకోవడం ఒకసారి జరిగే అధికారిక ప్రక్రియగా మారిపోతోంది. ఆస్పత్రి ప్రారంభానికి ముందు తనిఖీజరిగినా, ఆతర్వాత పరికరాల నిర్వహణ ఎలాఉంది? విద్యుత్ వైర్ల పరిస్థితి ఏమిటి? ఫైర్ అలారంపనిచేస్తుందా? ఆక్సిజన్ లైన్లలో లీకేజీ ఉందా? వెంటిలేటర్లు, మానిటర్లు వంటి పరికరాలకు నిర్ణీత వ్యవధిలో సర్వీసింగ్ జరుగుతోందా? అత్యవసర పరిస్థితిలో రోగులను తరలించేందుకు సిబ్బందికి శిక్షణ ఉందా? వంటి ప్రశ్నలకు సమాధానాలు నిరంతరం పరిశీలించాలి. ముఖ్యంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పాత భవనాలు, అధిక రోగుల సంఖ్య, పరిమిత వనరులు, సిబ్బంది కొరత వంటి సమస్యలు ఉంటాయి. ప్రైవేటు ఆస్పత్రుల్లో మరో రకమైన సమస్యలు కనిపిస్తాయి. అధిక రద్దీ, వాణిజ్య ఒత్తిళ్లు, భవన సామర్థ్యానికి మించి సదుపాయాల ఏర్పాటు, నిర్వహణపై ఖర్చు తగ్గించే ప్రయత్నాలు వంటి అంశాలు భద్రతను ప్రభావితం చేసే అవకాశంఉంది. అందువల్ల ప్రభుత్వ, ప్రైవేటు అనే తేడా లేకుండా ప్రతి ఆస్పత్రికి ఒకే స్థాయి భద్రతా ప్రమాణాలు వర్తించాలి. ఆస్పత్రుల్లో జరిగే అగ్నిప్రమాదాలు ఈ సమస్య తీవ్రతను పదేపదే గుర్తు చేస్తున్నాయి. ఒక భవనంలో అగ్ని చెలరేగినప్పుడు సాధారణ కార్యాలయంలో ఉన్న వ్యక్తి పరుగెత్తి బయటకు రావచ్చు. కానీ ఐసీయూలోని రోగి, వెంటిలేటర్‌పై ఉన్న వ్యక్తి, ఆపరేషన్ థియేటర్‌లో ఉన్న రోగి లేదా ఇంక్యుబేటర్‌లో ఉన్న నవజాత శిశువు అలా చేయలేరు. వారి ప్రాణాలు పూర్తిగా ఆస్పత్రి వ్యవస్థపై ఆధారపడి ఉంటాయి. అందుకే ఆస్పత్రుల్లో భద్రతా ప్రమాణాలు ఇతర భవనాల కంటే మరింత కఠినంగా ఉండాలి. ఇంకో ముఖ్యమైన అంశం ఫైర్ ఆడిట్. ఫైర్ సేఫ్టీ పరికరాలు గోడలకు అమర్చినంత మాత్రాన భద్రత ఏర్పడదు. అవి పనిచేస్తున్నాయా లేదా అన్నది నిరంతరం పరీక్షించాలి. ఫైర్ డ్రిల్స్ నిర్వహించాలి. అత్యవసర నిష్క్రమణ మార్గాలు ఎలాంటి వస్తువులతోనూ మూసుకుపోకుండా చూడాలి. ఆస్పత్రి సిబ్బందికి అగ్నిప్రమా దం సంభవించినప్పుడు ఎవరు ఏ బాధ్యత తీసుకోవాలో ముందుగానే స్పష్టత ఉండాలి. ముఖ్యంగా ఎస్ఎన్‌సియు, ఎన్ఐసియు, ఐసియు ఆపరేషన్ థియేటర్, డయాలసిస్ కేంద్రాలు వంటి అత్యంత సున్నితమైన విభాగాలకు ప్రత్యేక భద్రతా ప్రోటోకాల్ ఉండాలి. వైద్య పరికరాల నిర్వహణ కూడా అంతే కీలకం. వెంటిలేటర్ వంటి ప్రాణాధార పరి కరాల్లో చిన్న సాంకేతిక లోపం కూడా తీవ్రమైన పరిణామా లకు దారితీయవచ్చు. పరికరాల కొనుగోలు సమయంలో నాణ్యతను పరిశీలించడంతో పాటు, వాటి కాలానుగుణ నిర్వహణ, సర్వీసింగ్, ఎలక్ట్రికల్ సేఫ్టీ టెస్టులు, తయారీదా రుల మార్గదర్శకాల అమలు వంటి అంశాలను కచ్చితంగా పర్యవేక్షించాలి. పరికరం పనిచేస్తోంది కాబట్టిసురక్షితంగానే ఉందని భావించడం ప్రమాదకరం. అయితే ప్రతి విషాదం తర్వాత విచారణ కమిటీ వేయడం, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ప్రకటించడం మాత్రమే పరిష్కారం కాదు. విషాదం జరగకముందే వ్యవస్థ మేల్కొనాలి. ఒక ఆస్పత్రిలో ప్రమాదం జరిగిన తర్వాత మాత్రమే తనిఖీలు చేయడం కంటే, దేశవ్యాప్తంగా ఆస్పత్రుల భద్రతపై నిరంతర ఆడిట్ వ్యవస్థను ఏర్పాటు చేయడం అవసరం. తనిఖీలను ముందస్తు సమాచారం లేకుండా నిర్వహించాలి. లోపాలు గుర్తిస్తే వాటిని సరిదిద్దేందుకు నిర్దిష్ట గడువు ఇవ్వాలి. తీవ్రమైన భద్రతా లోపాలున్న ఆస్పత్రులపై కఠినచర్యలు తీసుకోవాలి. అదే సమయంలో ఆస్పత్రులభద్రతను కేవలంయాజమాన్యాల బాధ్యతగా చూడటం కూడా సరైందికాదు. రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, అగ్నిమాపక శాఖలు, విద్యుత్ శాఖలు, ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేయాలి. ఆస్పత్రి అనుమతులు, పునరుద్ధరణలు, పరికరాల తనిఖీలు వంటి అంశాలను ఒక సమగ్ర డిజిటల్ వ్యవస్థతో అనుసంధానం చేస్తే జవాబుదారీతనం పెరుగుతుంది. ఆస్పత్రులు కూడా తమ భద్రతా ప్రమాణాలను ప్రజలకు పారదర్శకంగా తెలియజేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా, ఆరోగ్య సేవలను కేవలం వ్యాపార సేవగా చూడకూడదు. రోగిఆస్పత్రికి డబ్బు చెల్లించి చికిత్స కొనుగోలు చేస్తున్న వినియోగదారుడు మాత్రమే కాదు, అతని ప్రాణాన్ని ఆస్పత్రి తన బాధ్యతగా స్వీకరిస్తుంది. ఈబాధ్యతకు భద్రతే పునాది. వైద్యంఅందించే ప్రదేశంలోనే రోగి ప్రాణానికి ముప్పు ఏర్పడితే అది వైద్య వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. ఆరోగ్యమే

# గ్రామాలలో అదుపులేని మద్యం విక్రయాలు

కామిడి సతీష్ రెడ్డి


రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో, పట్టణాలలో పుట్టగొడుగుల్లా బెల్టు దుకాణాలు మద్యాన్ని విక్రయిస్తున్నాయి. మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతూవున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగు తున్నాయి. పల్లెలు, పట్టణాలనే తేడాలేకుండా ఏరులై పారుతున్న అన్నీతెలిసినా అటువైపు కన్నెత్తిచూడకుండా ఎక్సైజ్ అధికారులు వ్యవహరించడం జరుగుతుందని ఆరోపణలున్నాయి. అన్ని జిల్లాలలో బెల్టు షాపుల దందా జోరుగా సాగుతోంది. కిరాణాదుకాణం నుంచి మొదలుకొని నివాస గృహాలు, పాన్ షాపులు, కల్లు కాంపౌండ్‌ల సమీపంలో మద్యం ఏరులై పారుతోంది. భవననిర్మాణ కార్మికులు, కూలీలు, హోటల్‌లు, ఇసుక రవాణా కార్మికులకు తెల్లవారు జామునే మద్యం అందిస్తూ బెల్టు దందాను మూడు క్వార్టర్లు, ఆరు ఆఫ్‌లుగా సాగిస్తున్నారు. గతంలో వైన్ షాపుల పరిసరాలలో కొనసాగిన ఈ దందా ప్రస్తుతం గల్లీకొకటి ఏర్పాటు కావడంతో మద్యం ప్రియులు ఉదయం టీ, కాఫీలకు బదులుగా మద్యాన్ని తాగుతూ ఎక్కడపడితే అక్కడ పడిపోతూ గాయాలపాలవుతున్నారు. కొన్ని ప్రాంతాలలో ప్రత్యేకంగా ఉదయం పూట వాహనాలలో తీసుకువచ్చి, ఆ ప్రాంతంలోనే ఓ కల్లు కాంపౌండ్ పరిసరాలలో పలువురు పాన్‌షాపులు ఏర్పాటుచేసి అందులో బెల్టుదుకాణం నడిపిస్తున్నారు. ఈ విషయం ఎక్సైజ్ అధికారులకు తెలిసినా అటువైపు కన్నెతి చూడడం లేదనే విమర్శలు ఉన్నాయి. గుడుంబా విక్రయాలు మానేసిన వారికి ప్రభుత్వం ఓవైపు స్వయం ఉపాధి మార్గాలతో జీవనోపాధి కల్పిస్తుంటే, మరోవైపు బెల్టు దుకాణాలు పల్లెలు, పట్టణ ప్రజలను మత్తులో ముంచుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో బెల్టు దుకాణాలు కొనసాగుతున్నా చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోందన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి.లిక్కర్ డాన్లు వివిధ జిల్లాల్లో కమీషన్లకు బెల్టు షాపుల వారికి మద్యం సరఫరా చేస్తున్నారు. రోజుకు ఎంతఅమ్మితే అంత కమీషన్లు అందిస్తుండడంతో బెల్టుషాపుల నిర్వాహకులు ఒకరిని చూసి మరొకరు ఈ దందాను జీవనోపాధిగా చేసుకుంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ దందాను బహిరంగంగా కొనసాగిస్తూ ప్రజలను మత్తులో ముంచుతున్నారు. ఆ మద్యం తాగిన వ్యక్తులు వాటికి బానిసలై తమ ఆరోగ్యాలను పాడుచేసుకుంటున్నారు. ఒకప్పుడు నగరాలు, పట్టణప్రాంతాలకే పరిమితమైన ఈదందా ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లోనూ విచ్చలవిడిగా కొనసాగుతోంది. ఓవైపు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో బెల్టుదుకాణాలపై ఉక్కుపాదం మోపుతున్నామనిఅధికారులు ప్రకటిస్తుంటే మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో యథేచ్ఛగా బెల్టుదుకాణాలు కొనసాగుతున్నాయి. కొత్త మద్యం విధానం అమల్లోకి వచ్చిన ఈ కొద్ది రోజుల్లోనే గ్రామాల్లో బెల్టుదుకాణాలు జోరందుకున్నాయంటే పరిస్థితి ఏవిధంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఒక్కో గ్రామంలో పదులసంఖ్యలోనే మద్యం షాపులుకొనసాగుతున్నాయి. వివిధ మండలంలలోని కొన్ని గ్రామంలలో బెల్టు షాపులు నిర్వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని గ్రామస్థులు ఏకగ్రీవ తీర్మానం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రెండు లక్షల బెల్టుషాపులు నిర్వహిస్తున్నారని తెలుస్తుంది. అందులో బాటిళ్లను ఎంఆర్‌పీకంటే రూ.50నుంచిరూ.100 వరకు ఎక్కువకు విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టిసారిస్తేనే ఈబెల్టు దందాకు అడ్డుకట్టపడడమే కాకుండా ప్రజల ఆరోగ్యాలకు రక్షణ కల్పించిన వారవుతారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇకనయినా ప్రభుత్వం,సంబంధిత అధికారులు దృష్టి సారించాలి.బెల్ట్ షాప్ నిర్వాహకుల మీద ఉక్కు పాదం మోపాలి. ●

# విద్యార్థుల శ్రమకు చట్టబద్ధ రక్షణ కవచం!



ఆచార్య దారపురెడ్డి సూర్యచంద్రరావు

దేశంలో ప్రతి సంవత్సరం లక్షలాది మంది యువత ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నత విద్య ప్రవేశాలు, వివిధ పోటీ పరీక్షల కోసం అపారమైన శ్రమతో సిద్ధమవుతుంటారు. వారి ఆశలు, ఆశయాలు, భవిష్యత్తు అంతా ఈ పరీక్షల ఫలితాలపైనే ఆధారపడి ఉంటుంది. అయితే ఇటీవల కాలంలో ప్రశ్నపత్రాల లీకేజీలు, సంఘటిత పరీక్షా అక్రమాలు, డిజిటల్ మోసాలు తరచూ వెలుగుచూడడం వల్ల ప్రతిభకు బదులుగా అక్రమాలకు అవకాశం లభిస్తోందనే ఆందోళన దేశవ్యాప్తంగా వ్యక్తమైంది. ముఖ్యంగా నీట్ యూజీ వంటి జాతీయస్థాయి పరీక్షల చుట్టూ ఏర్పడిన వివాదాలు విద్యార్థులలోనే కాక సమాజంలో కూడా పరీక్షా వ్యవస్థపై విశ్వాసాన్ని దెబ్బతీశాయి. ఈనేపథ్యంలో విద్యార్థుల శ్రమను రక్షిస్తూ, పరీక్షల విశ్వసనీయతను పునరుద్ధ రించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పబ్లిక్ పరీక్షల (అక్రమాల నిరోధక) సవరణ చట్టం2026 ఒక కీలకమైన సంస్కరణగా చెప్పవచ్చు. వాస్తవానికి, 2024లో కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్ఫేర్ మీన్స్) యాక్టు అమల్లోకి తీసుకొచ్చింది. యూపీఎస్సీ ఎస్ఎస్సీ, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డులు, ఐబీపీఎస్, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వంటి కేంద్ర సంస్థలు నిర్వహించే పరీక్షల్లో అక్రమాలను అరికట్టడమే ఆ చట్టం లక్ష్యం. అయితే సాంకే తిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాలు, ప్రశ్నపత్రాల డిజిటల్ లీకేజీలు, అంతర్రాష్ట్ర స్థాయిలో పని చేసే ముఠాల కార్యకలాపాలు పెరగడంతో 2024 చట్టంలో ని నిబంధనలు సరిపోవని ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలోనే మరింత కఠినమైన నిబంధనలతో 2026సవరణ చట్టాన్ని పార్లమెంట్ ఆమోదించింది. ఈ సవరణ చట్టం పరిధి కూడా విస్తృతంగా ఉంది. కేంద్ర ప్రభుత్వ నియామక పరీక్షలతో పాటు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే నీట్, జేఈఈ వంటి ప్రవేశ పరీక్షలు, కేంద్ర మంత్రిత్వ శాఖలు వాటి అనుబంధ సంస్థలు నిర్వహించే అన్ని రకాల పబ్లిక్ పరీక్షలకు ఇది వర్తిస్తుంది. అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ చట్టాన్ని నమూనాగా స్వీకరించి తమ రాష్ట్రాల్లో అమలు చేసుకునే అవకాశాన్ని కల్పించారు. ముఖ్యంగా నిజాయితీగా పరీక్షలు రాసే సాధారణ విద్యార్థులను ఈ చట్టం నేరస్థులుగా పరిగణించదు. పరీక్షావ్యవస్థను దెబ్బతీసే లీకేజీ ముఠాలు,అక్రమాలకు పాల్పడే సంస్థలు,కోచింగ్ సిండికేట్లు, ఇతర వ్యవస్థీకృత నేరగాళ్లపైనే దీని దృష్టి కేంద్రీకృతమైంది. ఈ చట్టంలో అత్యంత ముఖ్యమైన అంశం శిక్షలను గణనీయంగా కఠినతరం చేయడం. గతచట్టంలో వ్యక్తిగత అక్రమాలకు 3నుండి 5సంవత్సరాల వరకు జైలు శిక్ష,



రూ.10 లక్షల వరకు జరిమానా ఉండగా,ఇప్పుడు 5 నుండి 10 సంవత్సరాల వరకు జైలు శిక్షతోపాటు రూ.50 లక్షల వరకు జరిమానా విధించేలా నిబంధనలు మార్చారు.సంఘటిత నేరాలకు పాల్పడే ముఠాలపై కనీసం 7 నుండి 10 సంవత్సరాల జైలుశిక్షతో పాటు రూ.10 కోట్ల వరకు భారీ జరిమానా విధించే అవకాశం కల్పించారు. పరీక్షల నిర్వహణలో భాగస్వాములైన థర్డ్ పార్టీ సర్వీస్ ప్రొవైడర్లు లేదా డిజిటల్ ఏజెన్సీలు అక్రమాలకు పాల్పడితే రూ.5కోట్లవరకు జరిమానా విధించడంతోపాటు ఎనిమిదేళ్లపాటు పరీక్షలనిర్వహణ నుంచి నిషేధించవచ్చు. పరీక్ష నిర్వహణకు అయిన మొత్తం వ్యయాన్ని కూడా వారి నుంచే వసూలు చేసే నిబంధనను చేర్చడం ఈచట్టం ప్రత్యేకత. శిక్షలను పెంచడమేకాకుండా, విచారణ ప్రక్రియను వేగవంతం చేయడంపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టింది. ప్రతి రాష్ట్రం,కేంద్రపాలిత ప్రాంతంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసే అవకాశం కల్పించారు. నేరం నమోదైన రెండు నెలల్లోపు దర్యాప్తు పూర్తిచేసి ఛార్జిషీట్ దాఖలు చేయాలి. అనంతరం మూడు నెలల్లో కోర్టు తీర్పు ఇవ్వాలని సమయపరిమితి నిర్ణయించారు. అంటే మొత్తం ఐదు నెలల్లోనే కేసు విచారణ పూర్తయ్యేలా చట్టం లక్ష్యంగా పెట్టుకుంది. అంతర్రాష్ట్ర స్థాయిలో పనిచేసే పేపర్ లీకేజీ ముఠాలను అణచివేయడా నికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసే అధికారం కూడా కేంద్ర ప్రభుత్వానికి కల్పించారు. అక్రమాలకు పాల్పడిన సంస్థలు లేదా వ్యక్తుల ఆస్తులను జప్తు చేసే అధికారాన్ని కూడా ఈచట్టం కల్పించడం గమనార్హం. ఈ నూతన చట్టం వల్లఎక్కువగా లాభపడేది నిజాయితీగా కష్టపడి చదివేవిద్యార్థులే. కఠినమైన శిక్షలు, భారీ జరిమానాలు అక్రమాలకు పాల్పడే ముఠాలకు గట్టి హెచ్చరికగా నిలుస్తాయి. వేగవంత మైన విచారణవల్ల పరీక్షల ఫలితాలు సంవత్సరాల తరబడి అనిశ్చితిలో ఉండే పరిస్థితి తగ్గుతుంది.పారదర్శకత పెరగ డంద్వారా విద్యా,ఉద్యోగ నియామక వ్యవస్థలపై యువత లో తిరిగి విశ్వాసం పెరుగుతుంది. పరీక్షల నిర్వహణలో భాగస్వాములైన డిజిటల్ సంస్థలు,సాంకేతిక సేవల సంస్థలు కూడా మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అయితే చట్టం తీసుకురావడం ఒక్కటే సమస్యకు సంపూర్ణ పరిష్కారంకాదు. దీని సమర్థవంతమైన అమలే విజయాన్ని నిర్ణయిస్తుంది. బ్లూటూత్ పరికరాలు, హ్యాకింగ్, ఎన్క్రిప్టెడ్ కమ్యూనికేషన్ వంటి అత్యాధునిక సైబర్ నేరాలను తక్కువ సమయంలో దర్యాప్తు చేయడం సవాలుతో కూడుకున్న అంశం. ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు సమర్థంగా పనిచేయాలంటే తగిన సంఖ్యలో న్యాయమూర్తులు, సిబ్బంది,మౌలిక వసతులు అందుబాటులో ఉండాలి. అంతేకాకుండా వివిధ రాష్ట్రాల పోలీసువ్యవస్థల మధ్య సమన్వయం బలపడాల్సిన అవసరం కూడాఉంది.ముందుచూపుతో వ్యవహరించాలంటే కేవలం శిక్షలను కఠినతరం చేయడం సరిపోదు. ప్రశ్నపత్రాల రూపకల్పన నుంచి మూల్యాంకనంవరకు అత్యున్నత స్థాయి సైబర్ భద్రతా ప్రమాణాలను అమలు చేయాలి. పరీక్షా కేంద్రాల్లో బయోమెట్రిక్ ధృవీకరణ, కృత్రిమమేధ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థలను విస్తృతంగా వినియోగించాలి.పరీక్షా అక్రమాలపై ముందస్తు సమాచారం అందించే విజిల్ బ్లోయర్లకు చట్టబద్ధ రక్షణ కల్పించడం కూడా అంతే అవసరం.మొత్తంగా చూస్తే, పబ్లిక్ పరీక్షల (అక్రమాల నిరోధక) సవరణ చట్టం 2026 కేవలం ఒకశిక్షా చట్టం మాత్రమే కాదు,దేశంలోని కోట్లాది మంది విద్యార్థుల శ్రమకు,ప్రతిభకు, భవిష్యత్తుకు ప్రభుత్వం ఇచ్చిన చట్టబద్ధమైన భరోసా. పరీక్షలలో పారదర్శకతను పెంపొందించడం,

3VIJfff.qxd:3VIJ.qxd 01/01/2001 11:15 Page 1



## 2030 నాటికి ఆన్‌లైన్ కొనుగోలుదారుల సంఖ్య 420-440 మిలియన్లకు పెంపు

**విజయవాడ, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** భారత ఈకామర్స్ మార్కెట్ 2024లోని 125 బిలియన్ డాలర్ల నుంచి 2030 నాటికి 345 బిలియన్ డాలర్లకు చేరుకునే అవకాశం ఉందని ఇన్ఫిసమ్ నివేదిక వెల్లడించింది. ఏఐ, క్విక్ కామర్స్ ఈ వృద్ధికి ప్రధాన చోదక శక్తులుగా నిలవనున్నాయని పేర్కొంది. క్విక్ కామర్స్ మార్కెట్ 65-70 బిలియన్ డాలర్లకు చేరుకోనుండగా, డార్క్ స్టోర్ల సంఖ్య 7,500కు పెరగనుంది. జెన్ జీ, టైర్2, టైర్ 3 నగరాల వినియోగదారులు డిజిటల్ వాణిజ్యానికి కొత్త ఊపునివ్వనున్నారని నివేదిక తెలిపింది. 2030 నాటికి ఆన్‌లైన్ కొనుగోలుదారుల సంఖ్య 420-440 మిలియన్లకు చేరుతుందని అంచనా వేసింది.

# విజయవాడ వార్త

## అమెజాన్‌లో పండుగ సీజన్‌కు 1.6 లక్షల ఉద్యోగాలు

**విజయవాడ, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** రాబోయే పండుగ సీజన్ నేపథ్యంలో అమెజాన్ ఇండియా దేశవ్యాప్తంగా 1.6 లక్షలకు పైగా సీజనల్ ఉద్యోగావకాశాలను సృష్టించింది. 400కు పైగా నగరాల్లో ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలతో వారణాసి, కొచ్చి, జలంధర్, గాజియాబాద్, రాంచీ, సేలం, గోరఖ్‌పూర్ వంటి టైర్2, టైర్3 నగరాలు ఉన్నాయి. పెరుగుతున్న ఆర్డర్లను వేగంగా, విశ్వసనీయంగా డెలివరీ చేసేందుకు ఫుల్‌ఫిల్‌మెంట్, లాజిస్టిక్స్ కార్యకలాపాల్లో అదనపు సిబ్బందిని నియమించినట్లు పేర్కొంది. నియామకాల్లో వేలాది మంది మహిళలు, వికలాంగులకు కూడా అవకాశాలు కల్పించినట్లు అమెజాన్ వెల్లడించింది.

## విజయసాయిరెడ్డి వ్యాఖ్యలపై ఏపి క్రిస్టియన్ మైనారిటీ సొసైటీ ఖండన




**విజయవాడ, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** మతమార్పిడి నిరోధక చట్టం తేవాలంటూ విజయ సాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలను ఏపీ క్రిస్టియన్ (మైనారిటీ) సొసైటీ ఖండించింది. రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను వినియోగించుకుంటున్న క్రైస్తవులపై ఆర్థిక కేసుల నుండి తప్పించుకునేందుకు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని, పాస్టర్ జి.అరుల్ అరసు, జేమ్స్ కుంపట్ల పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం హిందువులకు సహకరించలేదని, క్రైస్తవులకే ప్రోత్సహించిందని చెప్పడం నిరాధారమని, తనపై ఉన్న ఇ.డి, లిక్కర్ స్కాం కేసుల నుండి తప్పించుకునేందుకే కొత్త పార్టీ పేరుతో ఇలాంటి అజెండా తెరపైకి తెస్తున్నారని, గతంలో ప్రభుత్వ ప్రైవేట్ ఆస్తుల కబ్జాల వల్లే వైసిపి ఓటమికి కారణమయ్యారని విమర్శించారు. ఢిల్లీ హైకోర్టు నుండి గ్యాగ్ ఆర్డర్ తెచ్చుకున్న వ్యక్తి నీతులు చెప్పడం సమంజసం కాదని, వృద్ధాప్యంలోనైనా రాజకీయాలు విడిచి సహజ పౌరుడిగా జీవించాలని, క్రైస్తవులపై నిరాధార వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు.

## ప్రత్యామ్నాయం ఇప్పించండి సారూ



**పెడన సెప్టెంబరు2,ప్రభాతవార్త :** పెడన మండలం జింజేరు గ్రామంలో పరిపొలాలు ఎండిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలాలకి ఇంతవరకు కాలువలు రాక దిక్కుతోచని స్థితిలో ఉన్నామన్నారు. జింజేరుగ్రామం టైలాండ్ చివరి కావడంతో కాలువ ఎగువ ఉన్నవారు వచ్చిన కాలువనీటిని మోటార్ల,ఇంజనాలతో తోడేస్తుంటే దిగువకు చుక్కనీరు కూడా రావట్లేదు అన్నారు. రైతుకూలీలు కూడా పొలం పనులు లేక అటు పనికి ఆహారపథకం కూడా సరిగా లేకపోవడంతో కుటుంబపోషణ జరగడంలేదని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. మా ప్రాంత భూ ములు ఆరుతడి పంటలకు అనుకూలం కాదని వరిసాగుకే అనుకూలమని ఇప్పటికే ఎకరాలనని 20వేల రూపాయలు ఖర్చుచేసామని దీన్ని దృష్టిలో ఉంచుకొని జింజేరు గ్రామం వరకు కాలువలు వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో క్రాప్ హాలిడే ప్రకటించి ఎకరానికి 50వేల రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని పెడన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్‌ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి ప్రత్యామ్నాయం అందించాలని లేనిచో ఆత్మహత్యలు చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేసారు.

## జయహో వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో కొబ్బరికాయల పంపిణీ



**విజయవాడ, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** ప్రపంచ కొబ్బరికాయల దినోత్సవం సందర్భంగా జయహో సంస్థల ఆధ్వర్యంలో పేదలకు కొబ్బరికాయలు పంపిణీ చేశారు. రైతులకు ప్రోత్సాహకరంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, తమ సేవా కార్యక్రమాల్లో భాగంగా వివిధ దినోత్సవాలను జరుపుతూ ఆ సందర్భానికి తగిన వస్తువులను పేదలకు పంపిణీ చేస్తుంటామని ప్రెసిడెంట్ కొల్లా జయశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రమాదేవి తదితరులు పాల్గొని సహకారం అందించారు.

## వ్యాపార వృద్ధిపై రికార్డెంట్ చర్చా కార్యక్రమం

**విజయవాడ, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** యూనిఫైడ్ రిస్క్ అండ్ రిసీవబుల్స్ ప్లాట్‌ఫారమ్ రికార్డెంట్ ఆధ్వర్యంలో లెమన్ ట్రీ ప్రీమియర్‌లో వ్యాపార వృద్ధి, క్రెడిట్ రిస్క్ జరిగిన నిర్వహణ చర్చలో గడువు ముగిసిన చెల్లింపుల కోసం పదేపదే ఫాలోఅప్ చేయడం కంటే ముందస్తు, సమర్థవంతమైన క్రెడిట్, బకాయిల నిర్వహణతో ఆర్థిక స్థిరత్వాన్ని మెరుగుపరుచుకోవచ్చని కార్యక్రమంలో పాల్గొన్న రికార్డెంట్ ప్రతినిధి విన్ని పట్రో, ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షులు పొట్లూరి భాస్కరరావు ఆర్థిక క్రమశిక్షణ, సమగ్ర సమాచారంతో క్రెడిట్ నిర్ణయాలపై అభిప్రాయాలు పంచుకున్నారు.

## జెన్ జీ కోసం జండుబామ్ కొత్త క్యాంపైన్

**విజయవాడ, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** డిజిటల్ యుగంలో యువత ఎదుర్కొంటున్న కొత్త తరహా నొప్పులను దృష్టిలో ఉంచుకుని ఇమామి లిమిటెడ్‌కు చెందిన జండు బామ్ అన్‌దూ విత్ జండు పేరుతో కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది. నిరంతర స్క్రీన్ చూడటం వల్ల వచ్చే తలనొప్పి, మెడ నొప్పి, డూమ్‌స్క్రోలింగ్ అలసట వంటి సమస్యలను జెన్ జీ జీవనశైలికి అనుగుణంగా జండు బామ్‌తో ఉపశమనం పొందవచ్చనే సందేశాన్నితరతరాలుగా ఉన్న విశ్వాసాన్ని యువతరంలో బలోపేతం చేయడమే లక్ష్యమని ఇమామి లిమిటెడ్ డైరెక్టర్ మోహన్ గోయెంకా తెలిపారు.

## వైఎస్సార్ చిత్రపటం వద్ద ఘన నివాళి



**ఎ కొండూరు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం కంభంపాడు టౌన్‌లో దివంగత మహానేత మాజీ సిఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని వైసిపి ఎన్‌టిఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు కాలసాని చెన్నారావు (రాడ్డు) ఎంపిటిసి మెంబర్ కోట పుల్లారావు మండల వైసిపి యూత్ అధ్యక్షుడు చిట రామకృష్ణ (రేజా)ల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా చెన్నారావు (రాడ్డు) ఎంపిటిసి మెంబర్ కె.పుల్లారావు పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ ఆర్ హయాం స్వర్ణయుగమని డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్ పేద ప్రజలకు పేద విద్యార్థులకు విద్య ఉద్యోగ అవకాశాలు కల్పించిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని చెన్నారావు (రాడ్డు) కె పుల్లారావు పేర్కొన్నారు. డాక్టర్ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైసిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ వైఎస్సార్ విగ్రహం వద్ద ఘన నివాళి

### డాక్టర్ వైఎస్సార్ పేద ప్రజల గుండె చప్పుడు

### వజ్రాల సత్యవేణి బ్రమ్మానందరెడ్డిల నివాళి

**ఎ కొండూరు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను బుధవారం ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కొత్త రేపూడి గ్రామంలో వైసిపి శ్రేణుల నాయకులు మాజీ సర్పంచ్ వజ్రాల సత్యవేణి, బ్రహ్మారెడ్డిల ఆధ్వర్యంలో జరిపారు. ఈ సందర్భంగా సత్యవేణి బ్రహ్మారెడ్డి పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజల గుండె చప్పుడని డాక్టర్ వైఎస్సార్ హయాంలో రాష్ట్రం (ఉమ్మడి ఆంధ్రరాష్ట్రం) ఎంతో అభివృద్ధి చెందిందని రాష్ట్రం అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమాన్ని రెండు కళ్లగా భావించి పనిచేశారని అలాగే రైతాంగం సంక్షేమం మైనార్టీల విద్య ఉద్యోగ అవకాశాలకు 4శాతం రిజర్వేషన్ కల్పించి వారి భవిష్యత్‌కు ఎనలేని కృషి చేశారని తెలిపారు. మాజీ సర్పంచ్ సత్యవేణి వైసిపి సీనియర్ లీడర్ వజ్రాల బ్రహ్మానందరెడ్డిలు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వస్త్ర వేడుకలో చిన్నారికి ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆశీర్వచనాలు



**తిరువూరు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు టౌన్ మాజీ కౌన్సిలర్ హజ్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ హుస్సేన్ మనవరాలు సబిహా అంజుమ్ నూతన వస్త్ర వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా షేక్ అబ్దుల్ హుస్సేన్ తోళ్ళ బజార్‌లోని స్వగృహంలో చిన్నారికి అక్షింతలు వేసి ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆశీర్వదించారు.

## విద్యారంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

### జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య వెల్లడి



**వత్సవాయి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** వేమవరం గ్రామంలో ప్రభుత్వ నిధులు రూ.14.65 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన తరగతి గదులను జగ్గయ్యపేట ఎమ్మెల్యే టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీరామ్ తాతయ్య, కెడిసిసి బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తుగా భావించి పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, విద్యార్థుల సంక్షేమం, ఆర్థిక భరోసా వంటి అంశాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కెడిసిసి బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కొన్ని కుటుంబాల్లో ఆరుగురు పిల్లలకు కూడా ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరిందన్నారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు, షూస్, బ్యాగులు తదితర విద్యా సామగ్రిని అందిస్తూ వారి చదువుకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 16 వేల మంది ఉపాధ్యాయుల ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ఉపాధ్యాయుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాత వేమవరం గ్రామంలో రూ.14.65 లక్షలతో నిర్మించిన నూతన తరగతి గదులు అందుబాటులోకి రావడం ద్వారా విద్యార్థులకు మరింత సౌకర్యవంతమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం లభిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, ఎండీఓ రాజు, ఎంఈఓ నాగరాజు, వేమవరం సొసైటీ చైర్మన్ ఏపూరి నాగశ్రీను, దబ్బాకుపల్లి సొసైటీ చైర్మన్ పెంటేల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ దామాల పెద్దబాబు, మాజీ ఉప సర్పంచ్ గింజుపల్లి వెంకటరమణ, నంబూరి గణపతి, చెన్న బాలకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణాష్టమి సందర్భంగా శుక్రవారం కబేళాకు సెలవు

### కమీషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరి ంచుకొని కార్పొరేషన్ పరిధిలో జంతువుల వధ, మాంసం విక్రయాలపై నిషేధం విధించామని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. గురువారం రాత్రి నుండి కబేళాలో ఎటువంటి జంతువులను వధించుటాకి అనుమతి లేదని, నగరంలో ఉన్న అన్ని చికెన్ షాపులు, మటన్ షాపులు, చేపల మార్కెట్లు తెరవటానికి అనుమతి లేదని ఆయన తెలిపారు. ఎవరైనా అనుమతి లేకుండా జీవాలను వధించానా, షాపులను తెరిచి ఉంచినా, ఏ విధమైన మాంసాహారాలను విక్రయించినా, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నగర ప్రజలు, మాంసం దుకాణాల నిర్వాహకులు, సంబంధిత వ్యాపారులు, నగరపాలక సంస్థ ఆదేశాలను పాటించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సీపీ రాజశేఖరబాబును సన్మానించిన ఎంఎల్‌ఏ శ్రీరాం తాతయ్య



**విజయవాడ కార్పొరేషన్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త** మోసపోయిన భాధితులకు త్వరితగతిన ఊరట కల్పించడంలో కీలకంగా వ్యవహరించిన సిపి రాజశేఖరబాబుని జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం తాతయ్య చిరు సత్కారంతో అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. 3 సంవత్సరాల క్రితం కావలికి చెందిన గుండెమానుగుల జడ్సన్ మ్యాచ వ్యాస్ అనే వ్యక్తి ఎయిడెడ్ పాఠశాల్లో ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి నమ్మించి ఉమ్మడి కృష్ణాజిల్లాకు చెందిన సుమారు 120 మంది నిరుద్యోగుల వద్ద నుండి దాదాపు రూ.2 కోట్ల వరకు వసూలు చేసి మోసానికి పాల్పడ్డాడు. గత మూడు సంవత్సరాలుగా భాధితులు తమ డబ్బుల కోసం నిందితుని చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో, మోసపోయిన నిరుద్యోగులు జగ్గయ్యపేట, చిల్లకల్లు, పెనుగంచిప్రోలు, కంచికచర్ల పోలీస్‌స్టేషన్‌లలో ఫిర్యాదు చేశారు. సదరు ఘటనలపై కేసులు నమోదు చేసారు. సదరు ఘటనను సిపి తీవ్రంగా పరిగణించి జగ్గయ్యపేట సిఐ వెంకటేశ్వర్లును నోడల్ అధికారిగా నియమిస్తూ తక్షణమే దర్యాప్తు చేసి భాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు దర్యాప్తు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించి నిందితుని వద్ద నుండి సుమారు 1కోటి నలభై లక్షలు రికవరీ చేసి భాధితులకు తిరిగి ఇప్పించారు. సంవత్సరాలుగా రావాల్సిన తమ డబ్బులు తిరిగి చేతికి అందడంతో భాధితులు సంతృప్తి చెంది, ఆనందం వ్యక్తం చేస్తూ స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాలరావు(తాతయ్య) సమక్షంలో బుధవారం సిపి కార్యాలయంలో సిపి రాజశేఖరబాబును కలిసి దుశ్శాలువతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట సిఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మైనరు బాలికపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడిన నిందితునికి 20 ఏళ్ళ జైలు,20వేల జరిమానా

**విజయవాడ కార్పొరేషన్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త;** మైనరు బాలికను మాయమాటలతో నమ్మించి పలుమార్లు ఆమెపై లైంగిక దాడికి పాల్పడినట్లుగా సూర్యారావుపేట పోలీసులు నమోదు చేసిన కేసులో నిందితుడైన తాడేపలి, కొలనుకొండ గ్రామానికి చెందిన కోరేపల్లి ప్రవీణ్ కుమార్‌పై నేరం రుజువుకావడంతో అతనికి 20 ఏళ్ళ జైలు శిక్షతో పాటు రూ.20వేల జరిమానాను విధిస్తూ ఫోక్సో కోర్టు న్యాయమూర్తి కె.జయలక్ష్మి బుధవారం తీర్పు చెప్పారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో నివసిస్తున్న ఒక మైనరు బాలికను నిందితుడు ప్రవీణ్‌కుమార్ ఆమె అన్నయ్య స్నేహితునిగా పరిచయం పెంచుకున్నాడు. ప్రేమిస్తున్నానని, వివాహం చేసుకుంటానని నమ్మించి పలుమార్లు సదరు మైనరు బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం కొద్ది రోజుల తర్వాత ప్రేమిచడం లేదని సదరు మైనరు బాలికతో చెప్పి, ఈ విషయం ఎవరికైనా చెబితే తన వద్ద ఉన్న ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో పెడతానని బెదిరించడంతో మైనరు బాలిక పోలీసులను ఆశ్రయించింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ప్రవీణ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు. దర్యాప్తు అనంతరం అప్పటి సౌత్ ఎసిపి పావన్‌కుమార్ ప్రవీణ్‌కుమార్‌పై కోర్టులో ఛార్జిషీటును దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గెద్దం రాజేశ్వరరావు 16 మంది సాక్షులను విచారించగా నేరం రుజువుకావడంతో పై విధంగా జైలు శిక్ష, జరిమానాతో పాటు బాధిత బాలికకు లక్ష రూపాయల నష్ట పరిహారం అందించాలని డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీని ఆదేశిస్తూ తీర్పు చెప్పారు.

## డా.వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి



**తిరువూరు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** తిరువూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్‌లో దివంగత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మహానేత డా.వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం వైఎస్ రాజశేఖరరెడ్డి చేపట్టిన పలు సంక్షేమ పథకాలను, ఆయన అందించిన సేవలను నాయకులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, ఆరోగ్య రంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరువూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఉప్పలపాటి లక్ష్మీ మ్రదాస్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ బి.సి.సెల్ నాయకులు గంజా కృష్ణమోహన్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జీడిమల్ల వెంకటేశ్వరావు, రామిశెట్టి శ్రీనివాసరావు, ఇజ్జాడ జగన్నాథం, పర్వతం రామారావు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇన్చార్జి చిన్నంశెట్టి నాగేశ్వరరావు, గంధం శ్రీనివాసరావు, మాధవ్, కుంచం చంద్రరావు, కుంచం దినేష్, యద్దనపూడి రాములు, గరికపాటి నరసింహారావు, మొగిలిపువ్వు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దివంగత నేత మాజీ సీఎం డా.వైఎస్సార్‌కు 17వర్ధంతి నివాళి



**తిరువూరు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో దివంగత నేత మాజీ సీఎం డా. వై వైఎస్సార్ 17వ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్‌జలయజ్ఞంతో సాగునీటి కలను సాకారం చేసిన మహానేత వైయస్సార్ అని కొనియాడారు. అలాగే ఆరోగ్యశ్రీతో పేదల ప్రాణాలు కాపాడారని, వైయస్సార్‌ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో నిరుపేద విద్యార్థుల చదువుల కలలు నెరవేర్చిన వైయస్సార్108, 104 సర్వీసులతో గ్రామగ్రామాన వైద్యసేవలు అందించిన దూరదృష్టి గల నేత అని, రైతు రుణమాఫీతో అన్నదాతల కష్టాలు తీర్చిన వైయస్సార్‌పావలాకే డ్వాక్రా రుణాలతో మహిళా సంఘాలకు అండగా నిలిచిన వైయస్సార్ ఆశయాల సాధనకు కృషి చేస్తామని నల్లగట్ల స్వామిదాస్‌కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులు ప్రకటించారు.

## డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు




**తిరువూరు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు టౌన్ జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో తిరువూరు జనసేన ఇంచార్జి మనుబోలు శ్రీనివాసరావు మరియు జనసేన నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్న విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, జనసేన పార్టీ నాయకులతో కలిసి కేక్ కటింగ్ చేసిన సందర్భంగా

**ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ**

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ఎన్టీఆర్ జిల్లా కూటమి తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. దుష్ట పరిపాలన అంతం కోసం పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషి మరువలేనిది. ఎటువంటి లాభాలు ఆశించకూడా కూటమి గా ఉంటేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని ఆలోచించిన గొప్ప వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. యువత అంతా ఆయన్నే ఆదర్శంగా తీసుకుని నడవాలి. పవన్ కళ్యాణ్ చేసే ప్రతి పని రాష్ట్ర ప్రయోజనం మరియు ప్రజల ప్రయోజనం కోసమే. టిడిపి కష్టకాలంలో కూడా అండగా నిలబడిన గొప్ప వ్యక్తి పవన్ కళ్యాణ్. ఇలాంటి నాయకత్వం ఈ రాష్ట్రానికి చాలా అవసరం, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ మైత్రి చాలా గొప్పది. ఆ మైత్రితోనే కుటమి నాయకులంతాకలిసి కట్టుగా నడవాలని పేర్కొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి..ప్రజల భద్రతకు సహకరించండి..

### ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ డ్రైవ్‌లో ఎస్సై గంధం మహాలక్ష్ముడు




**ఎ కొండూరు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** విజయవాడ తిరువూరు జాతీయ రహదారి-30పై ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం కంభంపాడులో ఎస్సై గంధం మహాలక్ష్ముడు సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గంధం మహాలక్ష్ముడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ భద్రతకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు తోపుడు బండ్ల నిర్వాహకులు స్వీట్‌షాపులు జాతీయ రహదారి ఫుట్‌పాత్‌లు ఆక్రమించకుండా షాపుల ముందు వాహనాలను అడ్డదిడ్డంగా నిలపకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఎస్సై కోరారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై ఈ-చలానాలు విధించడంతో పాటు అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. అదే విధంగా యువకులు వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి కోర్టుకు పంపుతామని కోర్టు ఆదేశాల మేరకు జరిమానాతో పాటు జైలు శిక్షపడే అవకాశం ఉందని ఎస్సై తెలిపారు. రహదారి ప్రమాదాల నివారణ ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు ఒకసాగుతాయని ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీస్‌శాఖకు సహకరించాలని ఎస్సై గంధం మహాలక్ష్ముడు విజ్ఞప్తి చేశారు.

MN 6 PAGE-GNTffff:MN 6 PAGE-GNT 01/01/2001 11:00 Page 1



# ఉద్యోగుల పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

## -5వ తేదీలోగా సమస్యలు పరిష్కరించాలిమ - లేకుంటే ఉద్యమ కార్యాచరణ - ఘంటసాల శ్రీనివాసరావు

**గుంటూరు మెడికల్, సెప్టెంబరు 2 (ప్రభాతవార్త):** రాష్ట్ర ఏపీ జేఏసీ చైర్మన్ అలపర్తి విద్యాసాగర్ పిలువు మేరకు గుంటూరు నగర ఏపీ జేఏసీ ఆత్మీయ సమావేశం నగర అధ్యక్షుడు చింతల కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. సమావేశంలో ఉద్యోగుల సమస్యలు, పెండింగ్ బకాయిల విడుదల, భవిష్యత్ ఉద్యమ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులకు రావాల్సిన




పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వేతన సవరణ కమిటీ చైర్మన్‌ను వెంటనే నియమించాలని, ఐదు విడతల కరువు భత్యం, సరెండర్ లీవ్ బకాయిలతో పాటు ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న అన్ని బకాయిలను యుద్ధప్రాతిపదికన విడుదల చేయాలని కోరారు.

రాష్ట్ర ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన కీలక సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో, అప్పటిలోగా ఉద్యోగుల సమస్యలను పరిష్కార దశకు తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరిస్తుందనే పూర్తి నమ్మకం ఉందని, ఇప్పటికే తగినంత సమయం ఇచ్చామని తెలిపారు. 5వ తేదీలోగా సమస్యలపై స్పష్టమైన నిర్ణయం వెలువడకపోతే, రాష్ట్ర జేఏసీ సమావేశంలో తీసుకునే నిర్ణయానికి అనుగుణంగా ఉద్యమ కార్యాచరణ చేపట్టేందుకు ఏమాత్రం వెనకడుగు వేయబోమని అన్ని భాగస్వామ్య సంఘాలు తీర్మానించినట్లు వెల్లడించారు.

**ఉద్యోగులను కించపరిచే వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి**

సమావేశానికి ఆత్మీయ అతిథిగా హాజరైన గుంటూరు జిల్లా జేఏసీ చైర్మన్ ఘంటసాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీలోగా ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగులను కించపరిచే విధంగా జనసేన గుంటూరు జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. వెంటనే ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో ఏపీ ఎన్జీవో గుంటూరు నగర కార్యదర్శి శ్యాంసుందర్ శ్రీనివాస్, రాష్ట్ర ఏపీ ఎన్జీవో ఉపాధ్యక్షుడు షేక్ నాగు షరీఫ్, గుంటూరు నగర కార్యదర్శి కోటేశ్వరరావుతో పాటు జేఏసీలోని అన్ని భాగస్వామ్య సంఘాల ప్రతినిధులు, గుంటూరు జిల్లా, నగర శాఖ ఏపీ ఎన్జీవో కార్యవర్గ సభ్యులు, మహిళా కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత కలలను సాకారం చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ : జనసేన సమన్వయకర్త కొర్రపాటి

**ప్రత్తిపాడు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** యువత కలలను సాకారం చేస్తూ, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తి సినీ హీరో, జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అని ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ కేంద్రంలో బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఆ పార్టీ శ్రేణులు తిట్టిరెడ్డిపాలెం వద్ద నుండి ప్రత్తిపాడు బస్టాండ్ వద్దకు బైక్ ర్యాలీ నిర్వహించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పార్టీ శ్రేణుల మధ్య పవన్ కళ్యాణ్ జన్మదిన భారీ కేకును కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొర్రపాటి మాట్లాడుతూ.. జనసేన పార్టీ యువజన విభాగం ప్రారంభ కార్యక్రమంలో భాగంగా, కొత్తతరాన్ని, యువతరాన్ని, నూతన శక్తిని రాజకీయాల్లోకి ఆహ్వానిస్తూ జవాబుదారీతనం కలిగిన సమాజ నిర్మాణంలో యువతను భాగస్వాములను చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రజారంజకమైన, పారదర్శకమైన పాలన అందిస్తూ ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్న నాయకులు పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, ఆశయస్ఫూర్తితో మరింత సమర్థవంతమైన ప్రజాపాలన సాగించాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో ఆయనకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఆయన చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని కోరారు. జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా రేపటి బంగారు భవిష్యత్తుకు యువత పునాదిగా నిలవాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరతయ్య మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ ఒక వ్యక్తి మాత్రమే కాదు ప్రజల ఆకాంక్షలను ప్రతిరూపంగా యువతకు స్ఫూర్తిగా ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసిన ప్రజానాయకుడిగా రాష్ట్ర ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి ప్రజా సమస్యలపై నిరంతర పోరాడిన పవన కళ్యాణ్ నేడు కూటమి ప్రభుత్వంలో కీలక బాధ్యతలు చేపట్టి, ప్రజా సంక్షేమం, సుపరిపాలన, రాష్ట్ర



అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. ఎల్ఈడి స్క్రీన్ పై యువజన విభాగం లోగో, జైకొట్టు జనసేనాని పార్టీ యూత్ వింగ్, మరియు పాటను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా పిఠాపురంలో లాంచ్ చేసిన దృశ్యాన్ని పార్టీ శ్రేణులు, అభిమానులకు తిలకించారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ చైర్మన్ అమరేశ్వరి, నాలుగు మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు మెరికినపల్లి సాంబశివరావు, ఆముదాలపల్లి నరేంద్ర, గద్దం శ్రీనివాసరావు, గంధం సురేష్, బుడంపాడు సొసైటీ చైర్మన్ స్వాములు, నియోజకవర్గ ఐటి కోఆర్డినేటర్ దాసరి సాయిబాబా, ఎర్రంశెట్టి సూరి, దాసరి వాసు, రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి ఆయిలం సుహాసిని, జ్యోతి, డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు, విన్నకోట మల్లికార్జునరావు, ఆకుల వీర రాఘవయ్య, దాది అంజిబాబు, కొమిరిశెట్టి సింగయ్య, తదితర జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మలినేని కాలేజీలో 15వ రోజు ఇండక్షన్ ప్రోగ్రామ్

**ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పుల్లడి గుంట గ్రామం వద్దనున్న మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కాలేజీలో 15వ రోజు ఇండక్షన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చుండి రంగనాయకులు కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ టి. వెంకటనారాయణ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని, క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ భవిష్యత్తులో మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. విద్యార్థి దశలో జ్ఞానంతో పాటు నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. మరో అతిథి ఐద్వా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి, మరియు కిసాన్ సభ రాష్ట్ర అధ్యక్షురాలు డి. రమాదేవి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి మహిళా సాధికారత, సామాజిక బాధ్యత, మహిళల హక్కులు, సమాజంలో మహిళల పాత్ర వంటి అంశాలపై విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. విద్యార్థినులు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకుని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు.






కళాశాల చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళు మాట్లాడుతూ..విద్యార్థుల్లో విద్యతో పాటు సామాజిక అవగాహన, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడమే ఇండక్షన్ ప్రోగ్రామ్ ప్రధాన ఉద్దేశమన్నారు. మా ఇండక్షన్ ప్రోగ్రాం మొదటి సంవత్సరం విద్యార్థులు పాఠశాల నుండి ఉన్నత విద్య యొక్క చైతన్యవంతమైన ప్రపంచంలోకి సజావుగా మారడానికి సహాయ పడటంతో పాటు వారి విద్య మరియు వ్యక్తిగత ఎదుగుదలకు అవసరమైన విలువలు, క్రమశిక్షణ మరియు ఉత్సాహాన్ని వారిలో నింపేలా రూపొందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు కొత్త వాతావరణానికి అలవాటు పడడానికి ఇలాంటి కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందని చెప్పారు. అనంతరం ముఖ్యఅధితులను కళాశాల యాజమాన్యం శాలువా మెమొండవులతో ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# పిఆర్సీ,డిఎ,బకాయిలు జేఏసీ ప్రధాన డిమాండ్లు

**ప్రత్తిపాడు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** పిఆర్సీ, డిఎ, సరెండర్ లీవ్ లు, ఇతర బకాయిలు , కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు సమస్యలే జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన డిమాండ్లను జేఏసీ అధ్యక్షులు కె.శేషగిరి రాజు అన్నారు. ప్రత్తిపాడు ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ





మందిరంలో బుధవారం జేఏసీ అధ్యక్షులు శేషగిరిరాజు అధ్యక్షతన ప్రత్తిపాడు తాలూకా యూనిట్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శేషగిరి రాజు పాల్గొని మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి గ్రూప్ ఆఫ్ మినిస్టర్లు, జేఎసి సంఘాలతో సమావేశాలు ఇప్పటికే నిర్వహించామని చెప్పారు.

గతనెల 31లోపు చర్చలకు పిలవకుంటే కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు.ఈనెల ఐదో తేదీన రాష్ట్ర జేఎసి సమావేశం విజయవాడలో జరుగుతుందని, దీనిలో 200లకు పైగా ఉద్యోగ సంఘాలు పాల్గొంటాయని చెప్పారు. ప్రస్తుతం ఐదు డిఎలు పెండింగ్లో ఉన్నాయని, రెండేళ్లుగా ప్రభుత్వాన్ని మా సమస్యలు పరిష్కరించాలని కోరుతూనే ఉన్నామని వివరించారు. సహనం పాటించే ఓపిక ఉద్యోగుల్లో ఇప్పటికే నశించిందని తెలియజేశారు.

ప్రభుత్వం ఆలోచనలు అమలు చేసే బాధ్యత ఉద్యోగులదేనని వివరించారు. ఎపి జేఎసి అనేది ఉద్యోగ సముద్రం అనేది కూటమి ప్రభుత్వం తెలుసుకోవాలని హెచ్చరించారు. మేము అనుకున్న వేగవంతంగా కాకున్న ముఖ్యమంత్రి కొన్ని విషయాల్లో సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 13లక్షల మంది తరపున ఎపి జెఎసి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుందని వెల్లడించారు. మాకు ఉద్యమాలు, సమ్మెలు కొత్త కాదని సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం చేస్తూనే ఉంటామని హెచ్చరించారు.ప్రభుత్వానికి ఉన్న ఆర్థిక పరిస్థితులు కారణంగా మేము సంయమనంతో ఉన్నామని,ప్రభుత్వం కూడా బాధ్యతగా చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈనెల ఐదవ తేదీన విజయవాడలో జరగనున్న ఎపి జేఎసి సమావేశంలో మా కార్యాచరణ ప్రకటిస్తామని,ఈలోగా చర్చల ద్వారా ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని భావిస్తున్నామని తెలిపారు. రెండేళ్లుగా మేము ప్రభుత్వానికి సహకారం అందిస్తూనే ఉన్నామని,పిఆర్సీ, డిఎలు ఇస్తానని ఎన్నికల సమయంలో చంద్రబాబు స్వయంగా ప్రకటించారని గుర్తు చేశారు.ఆ హామీలను అమలు చేయాలని కోరుతున్నామే కానీ ఇంకేం లేదన్నారు. లక్షలాది మంది ఉద్యోగులు ఇప్పుడు ఎపి జెఎసి ప్రకటన కోసం ఎదురు చూస్తున్నారని వివరించారు.సెప్టెంబర్ 5వతేదీ లోపు పరిష్కార మార్గాలు ప్రకటించాలని, ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకుంటే మా ప్రతి స్పందనని ప్రభుత్వం ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్ర జేఏసీ తీసుకోబోవు నిర్ణయానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ తీర్మానం చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో జేఏసీ కార్యదర్శి అంజయ్య, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారోత్సవాలు

**తెనాలి మున్సిపాలిటీ సెప్టెంబర్2(ప్రభాతవార్త):** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు కె.సి.గుప్తా 107వ జయంతి సందర్భంగా,మొదటి రోజు వారోత్సవాల ప్రారంభ వేడుకలు స్థానిక తెనాలి మారిస్ పేట అలంకార్ టాకీస్ ఎదురుగా ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ ప్రాంగణంలో అత్యంత ఘనంగా జరిగాయి. వాసవి క్లబ్ తెనాలి మరియు వాసవి క్లబ్ కైలాసగిరి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత కె.సి.గుప్తా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సమాజ సేవలో విశేష సేవలందిస్తున్న సిల్వర్ స్టార్ కె.సి.జి మరియు అంతకంటే ఉన్నత శ్రేణికి చెందిన కె.సి.జి.ఎఫ్ సభ్యులను క్లబ్ తరపున ఘనంగా సత్కరించారు. అనంతరం




సేవా కార్యక్రమంలో భాగంగా పేద విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ వి.ఎన్. జిల్లా గవర్నర్ నంబూరి నాగభూషణరావు ముఖ్య అతిథిగా పాల్గొనగా, ప్రముఖులు మాడ సుబ్బారావు , బొమ్మిశెట్టి లక్ష్మీ కుమారి , గోనుగుంట్ల జయంత్ కుమార్ , ఆకి మురళీధర రావు , వెచ్చ నాగరాజారావు , చీమకుర్తి ఉదయ భాస్కర్ రావు , శ్రీ శ్రీకాకొలను లక్ష్మీనారాయణ , శ్రీమతి అరుణ లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్.సి. సుబ్బారావు, గొడవర్తి మల్లికార్జున రావు , చుండూరు రామ్మోహన్ రావు , బి.టి.వి.ఎస్. నారాయణ , డి. వెంకటేశ్వరరావు , మోచర్ల వీర రాఘవయ్య , గోపు కృష్ణమూర్తి తదితర క్లబ్ సభ్యులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సంక్షేమం,అభివృద్ధి సమపాళ్ళలో అందించిన ఘనత వైఎస్ఆర్‌దే

## -మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి

**చింతలపూడి(పొన్నూరు), సెప్టెంబర్ 2,ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి-సంక్షేమాన్ని సమపాళ్ళలో అందించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కుతుందని మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి అన్నారు. మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో వైఎస్సార్ 17వ వర్ధంతిని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి విశేషమైన కృషి చేసిన ఘనత వైఎస్సార్‌దేనన్నారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేకపోతున్నారంటే, ఆ పథకాల ప్రజలను ఎంతగా ప్రభావితం చేశాయో అర్థమవుతుందన్నారు. వైఎస్సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, నాయకులు అంబటి వెంకటేశ్వరరావు,



చింతలపూడి మురళీకృష్ణ, దక్కుమళ్ళ రవి, పీర్‌సాహెబ్, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సబ్సిడీపై విత్తనాలు పంపిణీకి ఏర్పాట్లు పూర్తి : ఏడిఎ వి.రామకోటేశ్వరి

**పొన్నూరు, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త:** 80శాతం రాయితీపై పెసర, మినుము విత్తనాలు పంపిణీ చేసేందుకు వ్యవసాయ శాఖ సిద్ధంగా ఉందని, అవసరమైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏడిఏ వి.రామకోటేశ్వరి కోరారు. మండల పరిధిలోని వల్లభరావుపాలెం, పెదపాలెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వి.రామకోటేశ్వరి మాట్లాడుతూ వరి పంట వేసిన రైతులు తక్షణమే పంట నమోదు చేయించుకోవాలని కోరారు. వరి వెదసాగు చేసిన పంట పొలాలను పరిశీలించారు. కొన్నిచోట్ల వరి ఎండిపోయిన విషయాన్ని గుర్తించిన రామకోటేశ్వరి ఎండిపోయిన చోట మినుము, పెసర వేసుకొంటారా..? అని రైతులను అడిగారు. అందుకు రైతులు రెండో పంటగా నవంబర్, డిసెంబర్ నెలల్లో వేసుకొంటామని చెప్పారు. విత్తనాలను రైతు సేవా కేంద్రాల ద్వారా అందుబాటులో ఉంచామని, అవసరమైనవారు తీసుకోవచ్చని చెప్పారు. ప్రతి రైతు ఎపిఎఫ్ఆర్ రిజిస్ట్రేషన్ చేయించుకొని రైతు ఐడీ నెంబరు పొందాలని సూచించారు. రాబోయే రోజుల్లో ఈ ఐడీ ద్వారానే పంట కొనుగోళ్ళు, పిఎం కిసాన్ తదితర పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు, వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్, వ్యవసాయ సహాయకుడు ప్రసాద్, ఎంపిఈవోలు సింహాద్రి సురేష్‌బాబు, వి.ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్ళు : ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు

**పొన్నూరు, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త:** అభివృద్ధి-సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్ళు అని ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం నూతనంగా మంజూరైన



వితంతు పించన్లను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ గతంలో భర్త చనిపోతే భార్యకు ఆ ఫించన్‌ను బదలాయింపు లేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వ హయాంలోనే పింఛన్ బదలాయింపు జరిగిందన్నారు. తద్వారా మండలంలో ఎనిమిది మందికి ఈ పింఛన్లను అందజేస్తున్నట్లు చెప్పారు. టిడిపి జిల్లా రైతు విభాగం ప్రధానకార్యదర్శి బొర్రు రామారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్థిక వెసులుబాటు చేసుకొని పథకాలను, అభివృద్ధికార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. మండల పరిధిలోని కొండముది,ఆలూరు, దొప్పలపూడి, మామిళ్ళపల్లి, ములుకుదురు, వల్లభరావుపాలెం గ్రామాల్లో ఒక్కో ఫించన్ చొప్పున, తాళ్ళపాలెంలో ఇరువురికి వితంతు పెన్షన్లను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ వేముల శ్రీనివాసరావు, మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, చలమశెట్టి సీతారామయ్య, గణిపిశెట్టి రామకృష్ణ, షేక్ బాజీసాహెబ్, వివిధ గ్రామాల వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# అన్నీ వర్గాలకు మేలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే

## -నియోజకవర్గ మైనార్టీ కన్వీనర్ పఠాన్ ఫిరోజ్‌ఖాన్

**పొన్నూరు, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త:** అన్నీ వర్గాలకు మేలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని టిడిపి నియోజకవర్గ మైనార్టీ కన్వీనర్ పఠాన్ పిరోజ్‌ఖాన్ అన్నారు. స్థానిక 27వ వార్డులో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేసిన ప్రగతిని, సంక్షేమాన్ని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్ అనిపించుకున్న ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెడుతున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికే దక్కుతుందన్నారు. ప్రజలందరూ మంచి ప్రభుత్వాన్ని దీవించాలని, మంచి చేసే ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటి అధ్యక్షుడు మగ్బుల్‌బేగ్, మాజీ కౌన్సిలర్ మహమ్మద్ గౌస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన వివిఐటియు మహిళల క్రికెట్ టోర్నమెంట్

## విజేతగా వివిఐటియు జట్టు

**గుంటూరు విద్య సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్సిటీ (వివిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక ఎంఎస్కె ప్రసాద్ గ్రౌండ్స్ నందు గత మూడు రోజుల పాటు ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించిన మహిళల క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో ఆతిథ్య వివిఐటియు (జుజుగిగే) జట్టు అత్యుత్తమ ప్రదర్శనతో



విజేతగా నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది.

**హోరాహోరీగా సాగిన ఫైనల్ పోరు:**


మొత్తం 8 కళాశాలల జట్లు పాల్గొన్న ఈ పోటీలు క్రీడాభిమానులను అలరించాయి. ఉత్కంఠభరితంగా జరిగిన ఫైనల్ పోరులో వివిఐటి యూనివర్సిటీ జట్టు, విష్ణు యూనివర్సిటీ జట్లు తలపడ్డాయి. చివరి వరకు హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో వివిఐటియు జట్టు విజయం సాధించగా, విష్ణు విశ్వవిద్యాలయం జట్టు రన్నరప్‌గా నిలిచింది.

పోటీల ముగింపు కార్యక్రమంలో వివిఐటియు ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతగా నిలిచిన వివిఐటియు జట్టుకు, రన్నరప్‌గా నిలిచిన విష్ణు విశ్వవిద్యాలయం జట్టుకు ట్రోఫీలు, మెమొంటోలు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో వివిఐటియు రిజిస్ట్రార్ డాక్టర్ వై మల్లికార్జునరెడ్డి అకాడమిక్ డీన్ డాక్టర్ కె గిరిబాబు వి వి ఐ టి యు ఫిజికల్ డైరెక్టర్స్ డాక్టర్ ఎన్ అరుణ్ కుమార్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జనసేనాని జన్మదిన వేడుకలు

**గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త :** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు గుంటూరు తూర్పు నియోజకవర్గం



51వ డివిజన్ జనసేన నాయకులు తిరుమలశెట్టి సిద్ధూ,వార్డు ప్రెసిడెంట్ గాజుల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.స్థానిక హనుమాన్ ఆలయంలో పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని జన సైనికులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.మధ్యాహ్నం వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు.పలు సేవా కార్యక్రమాలు 51వ వార్డులో విజయవంతంగా జరిగాయి.కార్యక్రమంలో తిరుమలశెట్టి సుబ్బారావు,గాజుల ఆదినారాయణ మరియు బిజేపి నుంచి తంగ లక్ష్మణ్,చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**తెనాలి మున్సిపాలిటీ సెప్టెంబర్2(ప్రభాతవార్త):** మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు బుధవారం పట్టణం లోని 12,13,14,15,19,20 తదితర వార్డు లలో గల పోలింగ్ కేంద్రాలను



అసిస్టెంట్ ఇంజనీర్ భాష తో కలిసి పరిశీలించారు. ఆయా ప్రాంతాల పోలింగ్ కేంద్రాల్లో కావలసిన వసతులు,ఏర్పాట్లపై సంబధిత సిబ్బంది తో చర్చించారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సిబ్బందికి సూచించారు.కమీషనర్ వెంట ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ లు సాగరయ్య,ఉమామహేశ్వరరావు, సానిటరీ సెక్రటరీలు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు పండ్లు పంపిణీ

**గుంటూరు విద్య సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఎంతో ఘనంగా గుంటూరులో జరిగాయి. ముఖ్యంగా అఖిల భారత చిరంజీవి యువత ఆధ్వర్యంలో మేకల రవీంద్రబాబు నిర్వహణలో వృద్ధులకు అన్నదానం, దాక్షిణ్య విద్యాసంస్థలు మానసిక



ప్రవృత్తి పరిణితి చెందని విద్యార్థిని విద్యార్థులకు పండ్లు ఫలహారాలు పంపిణీ మరియు కేక్ కటింగ్ జరిగింది .నేపథ్యంలో ఈ కార్యక్రమానికి దాక్షిణ్య విద్యాసంస్థ వ్యవస్థాపక అధినేత డాక్టర్ టీవీ రావు , రాము దాక్షిణ్య ట్రస్ట్ కార్యదర్శి అబ్దుల్ ఖాదర్ , బాబురావు జగదీష్ శ్రీనివాస్ యుగంధర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 20 మంది స్టాఫ్ టీచర్స్ 150 మంది విద్యార్థులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పాటలు మాటలు ఆయన సందేశాలు ఇవన్నీ ప్రదర్శన పడ్డాయి. మేకల రవీంద్రబాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయం ఆలోచన అనే లక్ష్యం జయం పేదరిక నిర్మూలన ఒక్కటే కాదు విద్యార్థులకు మంచి నాణ్య మైనటువంటి విద్య కేజీ టు పీజీ వరకు ఉచితంగా ఇవ్వాలని ఆకాంక్ష బలంగా ఉన్నాయనీ అన్నారు. కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు




**వినుకొండ,సెప్టెంబర్2,ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధ్యక్షులు,ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వద్ద జనసేన అభిమాను లు,న్యాయవాదులు కేక్ కటింగ్ చేసి పవన్‌కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఏజీపీ తెలగం శెట్టి హనుమ ంతరావు,మారెళ్ళ సీతారా మాంజ నేయులు,తలారి ఆంజనేయులు,కెఎస్ఎంవి నాయుడు,తాడి శంకర్,క ోలా హనుమంతరావు,మహిళా న్యాయవాది గాదే కుసుమ,జనసేన వీర మహిళ పేర్ని ఉషారాణి, శివాపురం నాగేశ్వరరావు,జనసేన నాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## నిన్ను మరువం రాజన్న



**సత్తెనపల్లి (సెప్టెంబర్ 2, ప్రభాతవార్త):** తెలుగు నేల మరువలేని మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా సత్తెనపల్లి పట్టణంలోని గ్రంథాలయం సమీపంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు.వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్, చిలకలూరిపేట నియోజకవర్గ వైఎస్సా ర్‌సీపీ పరిశీలకులు, సత్తెనపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు చిట్టా విజయభాస్కర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చేసిన సేవలను స్మరించుకున్నారు.కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకుడు జె. ఆనంద్, బీసీ నాయకుడు హరీష్, యాసరం బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహానేత వైఎస్ఆర్ వర్ధంతి

**విజయపురిసౌత్ , సెప్టెంబర్ 2 , ప్రభాతవార్త**

ఉచిత విద్యుత్,ఫీజు రీ ఎంబర్స్ మెంట్ ఆయన ఘనతఆరోగ్య శ్రీ పథకాలకు రూపకల్పన చేసి తనదైన ముద్ర వేసిన మహానుభావుడ ప్రతి పేద వాడి గుండె చప్పుడు వై.యస్.ఆర్విజయపురిసౌత్ పేద ప్రజల సంక్షేమం కోసం దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని విజయపురిసౌత్ వైయస్సార్సీపీ అధ్యక్షుడు తంగిరాల.రామిరెడ్డి అన్నారు.బుధవారం ఆయన 17వ వర్ధంతి సందర్భంగా విజయపురిసౌత్ లోని స్థానిక లాంచీ స్టేషన్ వద్ద గల వై.యస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం రామిరెడ్డి మాట్లాడుతూ రైతు రుణమాఫీ, పంటల బీమా, ఉచిత విద్యుత్, ఫీజు రీ ఎంబర్స్ మెంట్, ఆరోగ్య శ్రీ పథకాలకు రూపకల్పన చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి డాక్టర్ వైఎస్ఆర్ కృషి అన్నారు. ఆయన ఎప్పుడూ ప్రజల గుండెల్లో సజీవంగా ఉంటారన్నారు.పేదవర్గాల గుండెచప్పుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్. రాజశేఖరరెడ్డి అని అన్నారు.ఈ కార్యక్రమంలో విజయపురిసౌత్ వైస్సార్సీపీ మహిళ అధ్యక్షురాలు లాకా.వెంకటరమణ,జగజ్జీవన్ అనుసంద చర్మ కార్మికుల ప్రెసిడెంట్ బీర్నిడి.కుమార్,వైస్సార్సీపీ మైనారిటీ మండల ప్రెసిడెంట్.ఇస్మాయిల్,వైస్సార్సీపీ మండల కార్యదర్శి గుర్రం.సాగర్ బాబు,సీనియర్ నాయకులు రామదాసు,అరవపల్లి .సునీల్,ఆ రవపల్లి.సుమన్,ఫణి,లక్ష్మీ నారాయణ,సైదులు, కేశవ, మల్లె.శ్రీను,మస్తాను,శ్రీనివాసరావు,సోమ్లానాయక్,జుబేర్,ఫణి,మరియు అభిమానులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వకీల్ సాబ్ ఆధ్వర్యంలో జనసేనాని జన్మదిన వేడుకలు



**మాచర్ల టౌన్ సెప్టెంబర్ 2 ప్రభాత వార్త:**జనసేన అధినేత,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన నాయకుడు వకీల్ సాబ్ ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు.నెహ్రూనగర్ మొదటి లైన్‌లోని బీసీ సామాజికవర్గ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు, కార్యకర్తలు,వీర మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా వకీల్ సాబ్ కేక్ కట్ చేసి పవన్ కల్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా ప్రజా సేవకు వేదికగా మలిచారు.వకీల్ సాబ్ ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్,పండ్లు పంపిణీ చేయడంతో పాటు మహిళలకు చీరలు అందజేశారుపవన్ కల్యాణ్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షి ంచారు.అనంతరం వకీల్ సాబ్ తన అనుచరులు,జనసేన కార్యకర్తలతో కలిసి మాచర్ల పట్టణంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.ర్యాలీ సందర్భంగా పవన్ కల్యాణ్‌కు జన్మదిన శుభాకా ంక్షలు తెలుపుతూ కార్యకర్తలు ఉత్సాహంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో రఘువ ర్మ, బత్తుల శివ,నాగేశ్వరరావు,చక్రధర్,బొజ్జం మల్లికార్జునరావు,పవన్,కొమ్ము రాజు, కందుకూరి ఆంజనేయులు, తదితరులతో పాటు పలువురు జనసేన నాయకులు,కార్యకర్తలు,వీర మహిళలు పాల్గొన్నారు.

## అపర భగీరథుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి



**కారంపూడిసెప్టెంబర్ 2 ప్రభాత వార్త:** పేదల హృదయాలలో శిరస్థాయిగా నిలిచిన అపర భగీరథుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మండల పార్టీ అధ్యక్షుడు కొంగర . సుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం వైయ సా ్సర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోట బురుజు వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి వై సీపీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మహానేత ఆరోగ్య ప్రదాత రైతుల కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. పేద ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారని అన్నా రు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. లక్షల కోట్లతో ప్రాజెక్టులు ప్రారంభించారని అన్నారు. రైతు బాంధవుడుగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి, షేక్. హరీష్,దొంత. అంజి. జడ్పిటిసి షేక్. షఫీ, వేముల లింగయ్య, గుండుబోయిన శివ, షేక్ మహమ్మద్, కిల్లా రత్నకుమారి, రామావుతు జాన్ పాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపైనే మురుగునీరు..పట్టించుకోని అధికారులు



**కారంపూడిసెప్టెంబర్ 2 ప్రభాత వార్త:** మండల కేంద్రమైన కారంపూడిలో ఎస్సీ కాలనీ, బీసీ కాలనీలో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుంది. గ్రామపంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు మొరపె ట్టుకున్న పట్టించుకోవడంలేదని ఆ ప్రాంతవాసులు గగ్గోలు పెడుతున్నారు. రోడ్డుమీద నడవాలంటేనే నరకాన్ని చూడాల్సి వస్తుందని అ ప్రాంతవాసులు తెలుపుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సక్ర మం గా లేదని ఇళ్లలో నుంచి వచ్చే మురుగునీరు రోడ్డుపై పారుతుందని వారు తెలిపారు. రాత్రుల సమయంలో మరి ఇబ్బందికరంగా ఉందని, ప్రమాదాలు గురికావాల్సి వస్తుందని ఆ ప్రాంత వాసులు తెలిపారు. గ్రామపంచాయతీ అధికారులు మురుగునీరు పోయేందుకు డ్రైనేజీ లు ఏర్పాటుచేసి రోడ్డు మనుమతులు చేపట్టాలని ప్రజలు కోరుతు న్నారు. జనసేన పార్టీ నాయకుడు..పాలెపోగు. బాబు గ్రామపంచాయతీ అధికారులు నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారని, మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తున్న పట్టీ, అట్లనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ఎస్సీ, బిసి కాలనీ వా సులను దృష్టిలో పెట్టుకొని మురుగునీరు రోడ్డుపై ప్రవహించకుండా చూడాలని ఆయన కోరారు.

**సమస్యను సానుకూలంగా పరిష్కరించాం : ఎంపీడీవో గంట శ్రీనివాసరెడ్డి**

సమస్యను సానుకూలంగా పరిష్కరించామని రోడ్లపై మురుగునీరు రాకుండా చూస్తామని ప్రత్యేక అధికారి, ఎంపీడీవో గంటా శ్రీనివాసరెడ్డి తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు మురికి కాలవల పూడిక తీసి మురుగునీరు పారే విధంగా చర్యలు తీసుకుందామని అన్నారు. ప్రభుత్వ నిధులు మంజూరైన వెంటనే రోడ్డు మరమ్మతులు చేపడతామని తెలిపారు.

## మహానేతకు ఘన నివాళి

**పల్నాడు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి**



**మాచర్ల టౌన్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** మరువరాని మహానేత,పేదల పెన్నిధి,రైతు బాంధవుడు,దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా మాచర్ల పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ఉన్న మహానేత వై.యస్.ఆర్ విగ్రహానికి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేదల సంక్షేమం,రైతుల అభ్యున్నతి,బడుగు బలహీన వర్గాల భవిష్యత్తును లక్ష్యాలుగా చేసుకుని ప్రజా సంక్షేమ పాలనకు వై.యస్.ఆర్ కొత్త అర్థం చెప్పారని కొనియాడారు.ముఖ్యమంత్రిగా ఆయన అందించిన సేవలను, అమలు చేసిన సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.రైతులకు ఉచిత విద్యుత్,జలయజ్ఞం ద్వారా సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత,ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు మెరుగైన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం,108 అత్యవసర సేవలు, 104 ఆరోగ్య సేవలు,పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణం,విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో కోట్లాది మంది ప్రజల జీవితాల్లో వై.యస్.ఆర్ వెలుగులు నింపారని పేర్కొన్నారు.మహానేత వై.యస్.ఆర్ సేవ లు, ఆశయాలు నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో వై.య స్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మహానేతకు ఘన నివాళులర్పించారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**కారంపూడి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడి లో జనసేన నేతలు, పవన్ కళ్యాణ్ అభిమానులు బుధవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక బస్టాండ్ సెంటర్లో జనసేన నేతలు కేక్ ని కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ బుస. రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమినేతల కోసం అహర్నిశలు పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని అన్నారు. ఆరోగ్య సహకరించ బోయిన ప్రజల ఆకాంక్ష కోసం పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషి మరులైందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కేసనపల్లి కృష్ణబాబు , ఎస్ఎంకే నాయుడు, పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లాలో మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం

**అడుగడుగునా బ్రహ్మరథం**

**పట్టిన టీడీపీ శ్రేణులు**

**జేఎన్‌టీయూకే కాలేజీలో రూ.70 కోట్లతో**

**నిర్మించిన హాస్టళ్ల ప్రారంభం**







**నరరావుపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** పల్నాడు జిల్లాలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం నిర్వహించిన పర్యటనకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. బుధవారం మంత్రి లోకేష్ జిల్లాలోకి ప్రవేశించినప్పటి నుంచి నర్సరావుపేట వరకు అడుగడుగునా టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగత కార్యక్రమాలు నిర్వహించి బ్రహ్మరథం పట్టారు. పార్టీ జెండాలు, నినాదాలతో పర్యటన ప్రాంతాలు సందిగామారాయి.నర్సరావుపేట మండలం కాకాని గ్రామంలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, కాకినాడ (జేఎన్‌టీయూకే) యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలోవిద్యార్థినీ,విద్యార్థుల కోసం నూతనంగా నిర్మించిన గౌతమి, కృష్ణవేణి,నాగార్జున హాస్టల్ భవనాలను మంత్రి నారా లోకేష్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినశిల ాఫలకాన్ని ఆవిష్కరించారు.కళాశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు కళాశాల యాజమాన్యం, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందితో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరంరూ.70 కోట్ల వ్యయంతో 1,600 మంది విద్యార్థినీ, విద్యార్థులకు అత్యాధునిక వసతులతో నిర్మించిన నూతన వసతి గృహాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభి ంచారు. అనంతరం మంత్రి హాస్టల్ భవనాలను కలియతిరిగి విద్యార్థులకు కల్పించిన వసతులను పరిశీలించారు.మంత్రి పర్యటనసంద ర్భంగా పల్నాడు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలోతరలివచ్చారు. లోకేష్‌కు మద్దతుగా నినాదాలు చేస్తూ, పార్టీ జెండాలతో స్వాగతం పలుకుతూ ఉత్సాహాన్ని ప్రదర్శించారు. దీంతో పర్యటనమార్గమంతా టీడీపీ శ్రేణుల సందడితో కనిపించింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ వి. సంజనా సిమ్హా, జేఎన్‌టీయూకే వైస్‌ఛాన్సలర్ సీఎస్ఆర్కే ప్రసాద్, రాజ్యసభ ఎంపీ భాష్యంరామకృష్ణ, మంత్రిగొట్టిపాటిరవికుమార్, నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు డా.చదలవాడ అరవిందబాబు, జీవీ ఆంజనేయులు, జూలకంటి బ్రహ్మారెడ్డి, భాష్యం ప్రవీణ్, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ బీటీ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**నరసరావుపేట టౌన్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** ::ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను బుధవారం పట్టణం లోఘనంగా నిర్వహించారు. జిల్లా ఏరియా వైద్య శాలలో కేక్ కటింగ్ చేసి అక్కడి రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను పార్టీ నాయకులు పంపిణీ చేశారు. అదే విధంగా హాస్పిటల్ లో ప్రసవించిన బాలింత మహిళలకు ఖిఖి అమ్మకి సత్కారంఖిఖి పేరుతో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా చీరెలు పంపిణీ చేశారు. అలాగే హాస్పటల్ కు అవసరమైన స్టాండ్ ఫ్యాన్లు, సీలింగ్ ఫ్యాన్లు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట ్లాడుతూ పవన్ కళ్యాణ్ ని రాజకీయాలలో ఎన్నో అవమానాలు, హేళనలు , అడుగడుగునా అడ్డంక ులు పెట్టినా మొక్కవోని ధైర్యంతో అలుపెరుగని పోరాట ం తో . తాను జన్మించిన పుణ్య భూమికి , ప్రజలకు సేవా చేయాలనే బలమైన ఆశయాన్ని సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గా ఐదు కీలక శాఖలకు మంత్రి గా రాష్ట్రాన్ని అభివృద్ధి బాట లో నడిపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అద్దేపల్లి ఆనందబాబు, బెల్లంకొండ అనిల్, ఆస్ట్రేలియా జనసేన కన్వీనర్ మిరియాల రవి, మిరియాల వెంకట సుబ్బమ్మ. కృష్ణం శెట్టి గోవిందరావు, గుప్తా శ్రీకాంత్, గోపు మల్లి, యతిరాజు రామోమ్హన్, పోతంశెట్టి రాము, వాసు, మహేష్, తరుణ్, హేమలయ, సుధీర్, మహేష్, చంటి, కృష్ణం శెట్టి సిద్దయ్య, పవన్, బీమా సాంబయ్య, రావ ాం జనేయులు, వీర మహిళలు పద్మావతి, రమాదేవి, శ్రీదేవి, ఉదయలక్ష్మి ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీలో వశిష్ఠ విద్యార్థుల ప్రతిభ



**రొంపిచర్ల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**తిరుపతి వేదికగా ఆగస్టు 24 నుంచి 27వ తేదీ వరకు నాలుగు రోజులపాటు నిర్వహించిన అమరావతి ఛాంపియన్‌షిప్-2.0 రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పల్నాడు జిల్లా అండర్-17 కబడ్డీ జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచింది. వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. సురేష్ బాబు తెలియజేశా రు.రాష్ట్రంలోని 26 జిల్లాల జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో పల్నాడు జిల్లా జట్టు విజేతగా నిలవడం విశేషం.ఈ జట్టులో వశిష్ఠ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎ. వెంకట గోపి, కె. రిషిన్, కె. అశోక్ ప్రాతినిధ్యం వహించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన వీరికి బంగారు పతకాలను అందజేశారు.విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ కళాశాల చైర్మన్ మద్దుల కోటేశ్వరరావు, డైరెక్టర్ మద్దుల నరేష్ కుమార్ వారిని ఘనంగా సత్కరించి అభినందించారు. విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ అందించిన కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు వై. సురేష్, ఎ. అశ్వినిలను ప్రత్యేకంగా అభినంది ంచారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్లు నర్రా శేషగి రి, నల్లపాటి శ్రీకాంత్, భవిరిశెట్టి మదనరాజు, అధ్యాపకులు, సిబ్బంది, ఫిజికల్ డైరెక్టర్లు వై. సురేష్, ఎ. అశ్విని విద్యార్థులను అభినందించారు.

## పంట నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి



**నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 2, ప్రభాత వార్త:**నరసరావుపేటలోని స్థానిక మున్సిపల్ గెస్ట్‌హౌస్‌లో జిల్లా వ్యవసాయ అధికారి ఎం. జగ్గారావు ఆధ్వర్యంలో ఐదు మండలాల వ్యసాయ అధికారులు, గ్రామ రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్‌కే) సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. నరసరావుపేట, నాదెండ్ల, చిలలూరిపేట, ఎడ్లపాడు, రొంపిచర్ల మండలాలకు చెందిన అధికారులు, సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ఎం. జగ్గారావుమాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పంట నమోదుప్రక్రియనువేగవంతం చేయాలనిఅధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంట నమోదు ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే ఏపీఎఫ్ఆర్ (తిశినీళి), ఫార్మర్ యాప్ డౌన్‌లోడ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్ఎస్‌కే సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ వ్యవసాయ సేవలు, పథకాలు రైతులకు మరింత సమర్థవంతంగా అందేలా క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. జిల్లాను వ్యవసాయ రంగంలో మరింత ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని జగ్గారావు సూచించారు.

## గుండెపోటుతో ద్విచక్ర వాహనదారుడు హఠాన్మరణం



**రాజుపాలెం, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త):** రాజుపాలెం మండలం కొండమోడు గ్రామ సమీపంలోని వీరమ్మ కాలనీ వద్ద ఉన్న ఉన్నం రెస్టారెంట్ సమీపంలో బుధవారం తెల్లవారు జామున ద్విచక్ర వాహనదారుడు గుండెపోటుతో హఠాత్తుగా మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అద్దంకి-నార్కెట్‌పల్లి (ఎస్‌హెచ్2) రహదారిపై మోటార్‌సైకిల్‌పై నరసరావుపేట వైపు వెళ్తున్న దోమనబోయిన సైదులు యాదవ్ (50), తండ్రి కోటయ్య, దుర్గి మండలం అడిగొప్పల గ్రామానికి చెందిన వ్యక్తి. ఉన్నం రెస్టారెంట్ వద్దకు చేరుకునే సమయంలో సైదులు యాదవ్‌కు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో బైక్‌ను నెమ్మదిగా చేస్తూ రోడ్డుపై పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం అందుకున్న రాజుపాలెం ఎస్సై సీహెచ్. మణికృష్ణ సిబ్బంది కిరణ్, రాంబాబుతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతుడి శరీరంపై ఎలాంటి గాయాలు లేవని పోలీసులు తెలిపారు. గతంలో సైదులు యాదవ్‌కు గుండె సంబంధిత సమస్య ఉండటంతో స్టెంట్లు కూడా వేసినట్లు విచారణలో వెల్లడైంది.మృతుడు అడిగొప్పల గ్రామంలోని లక్ష్మీ ్మ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయంలో పూజారిగా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గుండెపోటు కారణంగానే ద్విచక్ర వాహనం నుంచి రోడ్డుపై పడి మృతి చెందినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు.ఈ ఘటనపై రాజుపాలెం ఎస్సై సీహెచ్. మణికృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తండ్రికి తగ్గ తనయుడు నారా లోకేష్

**ప్రభుత్వ విద్య బలోపేతానికి**

**వేగవంతమైన చర్యలు**

**జేఎన్టీయూకు రూ.70 కోట్లతో**

**360 గదుల వసతి గృహం**

**ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



**మాచర్ల టౌన్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** తండ్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాల ు,ఆదర్శాలను పునికిపుచ్చుకుని రాష్ట్ర అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న నిలువెత్తు రూపం విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కొనియాడారు.బుధవారం పల్నాడు జిల్లాలో నారా లోకేష్ పర్యటనను ఉద్దేశించి ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు.2016లో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నరసరావుపేట మండలం కాకానీ వద్ద జేఎన్టీయూను మంజూరు చేసి, దాదాపు రూ.100 కోట్ల నిధులను కేటాయించారని జూలకంటి గుర్తుచేశారు.అయితే అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం జేఎన్టీయూలో మౌలిక వసతుల అభివృద్ధిపై నిరక్ష్యం వహించిందని విమర్శించారు. చంద్రబాబు నాయుడు వేసిన అభివృద్ధి బీజం నేడు దినదిన ప్రవర్ధమానంగా ఎదిగి వేలాది మంది విద్యార్థులకు సాంకేతిక విద్యను అందిస్తోందని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జేఎన్టీయూలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.విద్యార్థులకు మెరుగైన వసతి కల్పించేందుకు రూ.70 కోట్లతో 360 గదులతో నిర్మించిన నూతన వసతి గృహాన్ని అందుబాటులోకి తీసుకురావడం కూటమి ప్రభుత్వ విద్యాభివృద్ధి పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.విద్యార్థుల కళ్లముందు ఆనంద క్షణాలు ఆవిష్కృతమై,వారి కేరింతల మధ్య, పవిత్ర వేదమంత్రాల నడుమ నారా లోకేష్ వసతి గృహాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని జూలకంటి తెలిపారు.రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు,ఆధునిక సాంకేతిక విద్యను అందించేందుకు నారా లోకేష్ చేస్తున్న వేగవంతమైన కృషి అభినందనీయమని అన్నారు. విద్యా రంగ అభివృద్ధి కోసం లోకేష్ చేపడుతున్న చర్యలు నభూతో నభవిష్యత్తి అన్న రీతిలో ఉన్నాయని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రశంసించారు.

## ఉత్తమ సర్వేయర్ పురస్కారగ్రహీత చండీరాణి దంపతులకు ఘన సన్మానం



**వినుకొండ,సెప్టెంబర్2,ప్రభాతవార్త:** 2026 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా నరసరావుపేటలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో పోలూరి చండిరాణి పల్నాడు జిల్లాలో ఉత్తమ మండల సర్వేయర్ అవార్డును రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్,జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా చండిరాణి తొండేపి నాగభూషణం దంపతులను వినుకొండ నియోజకవర్గ బ్రాహ్మణ సేవా సంఘం, బ్రాహ్మణ భవన్ కమిటీ,వేదమాత అర్చక పురోహిత సంఘ బ్రాహ్మణ పెద్దలు అభినందనలు తెలిపి పూలమాలలు,శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. బ్రాహ్మణ పెద్దలు మాట్లాడుతూ చండిరాణి మంచితనాన్ని ,పరోపకార గుణాన్ని,ధాత్రుత్వాన్ని,నైపుణ్యాన్ని, ఒక స్త్రీమూర్తి గా వృత్తి నిర్వహణా సామర్థ్యాన్ని కొనియాడారు. వారి దంపతులను వేద మంత్రాలతో ఆశీర్వదించి ఆశీస్సు లు అందజేశారు. ఈ కార్యక్రమం లో వార్డ్ కౌన్సిలర్ పోలూరి అంజనీ దేవి,పోలూరి సుబ్బారావు,గాలి వెంకట రమణారావు,పోలూరి సురేష్ బాబు,కరుణా సురేష్ బాబు,మంత్రిరాజు సత్యనారాయణ,గాలి శ్రీనివాసరావు,యడవల్లి శ్రీనివాస శర్మ,భువనగిరి సుబ్రహ్మణ్యం,అప్పరాజు నాగే శ్వరరావు,అన్నాప్రగఢ వెంకటేశ్వరరావు,అప్పరాజు రామలింగేశ్వర రావు,బొగ్గరం బుచ్చిరాజు,దేవలపల్లి చంద్రశేఖర శర్మ,పోలూరి సుబ్బరాజు తదితర బ్రాహ్మణ పెద్దలు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధికి మంత్రి నారా లోకేష్ నిరంతర కృషి అభినందనీయం

**చీఫ్‌విప్ జీ.వీ**



**వినుకొండ,సెప్టెంబర్2,ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా ముఖద్వారం నరసరావుపేట పట్టణంలో రాష్ట్ర విద్య,ఐటీ శాఖల మంత్రి,టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌కు తెలుగుదేశం,జనసేన శ్రేణులు,అభిమానులు ఘన స్వాగతం పలికారు. మంత్రి లోకేష్ రాకతో నరసరావుపేట పట్టణం పసుపుమయంగా మారింది.ఎస్.ఆర్.కే. సెంటర్ వద్దకు భారీగా తరలివచ్చిన టీడీపీ,జనసేన కార్యకర్తలు, యువత,అభిమానులు డప్పులు,డీజేలతో సందడి చేస్తూ తమ అభిమాన నాయకుడికి ఘనంగా స్వాగతం పలికారు. జై లోకేష్ నినాదాలతో ఎస్.ఆర్.కే. సెంటర్ పరిసరాలు మార్మోగాయి. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు,అభిమానులు తరలిరావడంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. మంత్రి నారా లోకేష్‌కు స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్,ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు,ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు,భాష్యం రామకృష్ణ,పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జాన్ సైదా,ఎమ్మెల్యేలు యరపతినేని శ్రీనివాసరావు,బ్రహ్మారెడ్డి,భాష్యం ప్రవీణ్,దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి,గుంటూరు మాజీ మేయర్ కోవెలమూడి నాని తదితరులు ఉన్నారు. మంత్రి లోకేష్ పర్యటన నేపథ్యంలో పల్నాడు జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి టీడీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో నరసరావుపేటకు చేరుకున్నారు.పార్టీ జెండాలు,బ్యానర్లు,స్వాగత తోరణాలతో ప్రధాన రహదారులు కళకళలాడాయి. యువత,మహిళలు,పార్టీ అభిమానులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిమాన నాయకుడిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. కూటమి ప్రభుత్వంలో విద్య,ఐటీ రంగాల అభివృద్ధికి మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి పట్ల ప్రజల్లో ముఖ్యంగా యువతలో మంచి స్పందన ఉందని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి యువతకు మెరుగైన అవకాశాలు,విద్యారంగంలో ఆధునిక సంస్కరణల దిశగా లోకేష్ తీసుకుంటున్న చర్యలను ప్రజల్లో విశేష పొందాయని పేర్కొన్నారు. మంత్రి లోకేష్ పర్యటన విజయవంతం కావడంతో టీడీపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. నరసరావుపేటలో లోకేష్‌కు లభించిన ఘన స్వాగతం కూటమి శ్రేణుల ఐక్యతకు పార్టీ కార్యకర్తల్లో ఉన్న ఉత్సాహానికి నిదర్శనమని జీవీ పేర్కొన్నారు.

## ఓటర్ అభ్యంతరాల పరిశీలన గడువు పెంపు

వేమూరు సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త) : ఓటరు జాబితాలో వచ్చిన అభ్యంతరాల పరిశీలన గడువును ఈనెల పదో తేది వరకు పెంచడం జరిగిందని సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.పార్వతి తెలియజేశారు. ఓటర్ జాబితాలో క్లైములు, అభ్యంతరాల పరిశీలన రెండో తేదితో ముగియనుండగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పదో తేది వరకు గడువు పెంచడం జరిగిందన్నారు. రాజకీయ పక్షాల నాయకులు దీనిని గమనించి క్లైముల పరిశీలన చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. బుధవారం వేమూరు సచివాలయంలో ఎంపీడీవో రవికుమార్ ఆధ్వర్యంలో ఆయా బూతుల్లో క్లైములను విచారించడం జరిగిందని అన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



## ప్రజా సంక్షేమమే ఊపిరిగా వైఎస్ఆర్ పాలన
### -పీటా నాగమోహన్‌కృష్ణ

**రేపల్లె, సెప్టెంబరు 2, (ప్రభాతవార్త):** ప్రజా సంక్షేమమే ఊపిరిగా పరిపాలన అందించిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి యుగపురుషుడుగా నిలిచారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగమోహన్ కృష్ణ అన్నారు. బుధవారం రేపల్లె బస్టాండ్ సెంటర్లో స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీటా నాగమోహన్ కృష్ణ మాట్లాడుతూ నేను విన్నాను, నేను ఉన్నాను అంటూ పేదల కష్టాలను తీర్చిన ఘనత వైఎస్ఆర్‌కే దక్కిందన్నారు. రైతులతో ఆనందం చేసేందుకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించారన్నారు. ఆరోగ్యశ్రీతో కోట్లాది మంది ప్రాణాలను నిలబెట్టి ప్రతి ఇంట్లో పెద్ద దిక్కుగా నిలిచిన డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలు చిరస్మరణీయమని చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పేద విద్యార్థుల ఉన్నత చదువులకు అండగా నిలిచారని తెలిపారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజల మధ్యనే ఉంటూ సమస్యల పరిష్కారం కోసం పోరాడారని ఆయన పేర్కొన్నారు. పాదయాత్రలో ప్రజల మనస్సు గెలిచి సంక్షేమ పథకాలతో చరిత్ర సృష్టించిన మహానేతగా చరిత్రలో నిలిచారని ఆయన తెలిపారు. వైఎస్ఆర్ జ్ఞాపకాలు, సంక్షేమ సిద్ధాంతాలు తరతరాలకి మార్గదర్శకమని పీటా నాగమోహన్ కృష్ణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు యార్లగడ్డ మదన్ మోహన్, చిత్రాల ఓబేదు, చిమటా బాలాజీ, కరేటి శేషగిరిరావు, పట్టెం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# స్కాలర్‌షిప్ ఆశ చూపి..ఖాతాలు ఖాళీ!
## విద్యార్థులు, తల్లిదండ్రులే లక్ష్యంగా సైబర్ కేటుగాళ్ల మోసాలుఓటీపీ, ఏటీఎం పిన్ వివరాలు చెప్పొద్దు.. ఎస్పీ ఉమామహేశ్వర్ హెచ్చరి

**బాపట్ల, సెప్టెంబరు2.ప్రభాతవార్త ప్రతినిధి:** స్కాలర్‌షిప్‌ల పేరుతో విద్యార్థులను బురిడీ కొట్టించి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్న సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ హెచ్చరించారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారన్నారు. అధికారులమంటూ ఫోన్లు..విద్యాశాఖ, స్కాలర్‌షిప్ విభాగం లేదా కళాశాల సిబ్బందిమంటూ విద్యార్థులకు ఫోన్లు చేసి.. స్కాలర్‌షిప్ మంజూరైందని నమ్మిస్తున్నారు. నగదు ఖాతాలో జమ కావాలంటే కొన్ని వివరాలు అవసరమంటూ ఆధార్, బ్యాంకు ఖాతా నంబరు, ఏటీఎం కార్డు వివరాలను సేకరిస్తున్నాతన్నారు. చివరకు ఓటీపీ, ఏటీఎం పిన్, పాస్‌వర్డ్ వంటి అత్యంత రహస్య సమాచారాన్ని రాబట్టి ఖాతాల్లోని నగదును కొల్లగొడుతున్నాతన్నారు. లింకులతో మరో ఎత్తుగడ:స్కాలర్‌షిప్ దరఖాస్తు పరిశీలన, ధ్రువీకరణ పేరుతో వాట్సాప్, మెసేజ్‌ల ద్వారా అనుమానాస్పద లింకులను పంపుతున్నారన్నారు. వాటిని క్లిక్ చేయగానే నకిలీ వెబ్‌సైట్లకు మళ్లించడం లేదా హానికరమైన యాప్‌లను డౌన్‌లోడ్ చేయించడం ద్వారా మొబైల్, బ్యాంకింగ్ సమాచారాన్ని తస్కరిస్తున్నారన్నారు. స్కాలర్‌షిప్ ప్రాసెసింగ్ ఫీజు, రిజిస్ట్రేషన్ రుసుము పేరుతో ముందుగా డబ్బులు పంపాలని కోరితే అది మోసంగా గుర్తించాలన్నారు. స్కాలర్‌షిప్ పేరుతో వచ్చే ఫోన్ కాల్స్‌ను వెంటనే నమ్మకుండా సంబంధిత విద్యాసంస్థను సంప్రదించి నిర్ధారించుకోవాలన్నారు. ఓటీపీ, ఏటీఎం పిన్, పాస్‌వర్డ్, బ్యాంకు రహస్య వివరాలను ఫోన్ ద్వారా ఎవరికీ చెప్పకూడదన్నారు. గుర్తుతెలియని నంబర్ల నుంచి వచ్చే వాట్సాప్, ఎస్ఎంఎస్ లింకులను క్లిక్ చేయకూడదు. స్కాలర్‌షిప్ పేరుతో ముందస్తుగా డబ్బులు చెల్లించాలని కోరితే అప్రమత్తంగా ఉండాలన్నారు. మోసపోతే వెంటనే 1930కుపొరపాటున బ్యాంకు వివరాలు వెల్లడించినా, ఖాతా నుంచి నగదు కట్ అయినా ఏమాత్రం ఆలస్యం చేయకుండా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు ఫోన్ చేయాలన్నారు. సంబంధిత బ్యాంకును వెంటనే సంప్రదించి లావాదేవీలను నిలిపివేయడంతో పాటు సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ఆలస్యం చేస్తే నష్టం..సైబర్ మోసం జరిగిన వెంటనే 1930కు సమాచారం అందిస్తే నేరగాళ్ల ఖాతాల్లోకి వెళ్లిన నగదును ఫ్రీజ్ చేసే అవకాశం ఉంటుందన్నారు. సైబర్ నేరాల విషయంలో అప్రమత్తతే ప్రధాన రక్షణ అని, విద్యార్థులు, తల్లిదండ్రులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు.



## న్యాయవాదుల ఆధ్వర్యంలో మానవహారం

**రేపల్లె, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహం ఎదుట రేపల్లె అడ్వకేట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె అడ్వకేట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకా పూర్ణచంద్రరావు, ఉపాధ్యక్షుడు యెండూరి రాజేష్, ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి జాన్ హనోక్, కోశాధికారి గుంటూరు విజయకుమారి, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీ ఆళ్ళ సూరిబాబు, కొలుసు వీరరాఘవులు, పప్పల ప్రకాష్, మోర్ల కృష్ణారామ్, ఎం.పవన్ కుమార్, ఎస్.వి.శివకుమారి, చేబ్రోలు పూర్ణమాధురి, జి.మల్లేశ్వరి, ఎ.బుల్లెమ్మ, దారం సాంబశివరావు, కేసన వెంకట గోపాలరావు, గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, కంచర్ల రవికుమార్, గరికపాటి గిరిధర్, శేరు శ్రీనివాసరావు, ఒడుగు రాంబాబు, జొన్నాదుల వెంకట నాగరాజు, కె.సాంబశివరావు, యర్లగళ్ళ సాంబశివరావు, షేక్ రబ్బాని, ఉప్పాల శ్రీనివాసరావు, ఎం.వెంకటేశ్వరరావు, దోవ రమేష్‌రాంజీ, మునిపల్లి సుబ్బయ్య, షేక్ జమీర్, గంగాధర్, భూషణం, వెంకయ్యబాబు, రామారావు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

**రేపల్లె, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** గ్రామాల్లో రీ సర్వే పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ రాజముద్ర, ప్రత్యేక భద్రతా ప్రమాణాలతో రూపొందించిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ రేపల్లె నియోజకవర్గం సమన్వయకర్త అనగాని శివప్రసాద్ స్పష్టం చేశారు. బుధవారం రేపల్లె మండలంలోని పేటేరు, బేతపూడి గ్రామాలలోని రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకాలలో సమగ్రమైన వివరాలు తారుమారు కాకుండా ఉండేందుకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీని వినియోగించి భూ వివరాలను భద్రపర్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్డీవో బి.శ్రీదేవి, రేపల్లె మండల తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది, తెదేపా నాయకులు, రైతులు



## సంక్షేమ పథకాలను అమలు చేసిన మహానేత రాజశేఖరరెడ్డి: మోపిదేవి

**రేపల్లె, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేసిన మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని ప్రముఖ వ్యాపారవేత్త, రేపల్లె నియోజకవర్గ వైకాపా సీనియర్ నేత మోపిదేవి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం నిర్వహించిన వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మోపిదేవి తన ప్రసంగాన్ని కొనసాగిసూ రాష్ట్రంలో ఉచిత విద్యుత్, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి పథకాల ద్వారా ప్రజల హృదయాల్లో రాజశేఖరరెడ్డి చెరగని ముద్ర వేసుకున్నారని గుర్తు చేశారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసి గత 5 ఏళ్ళ పాలనలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సువర్ణపాలన అందించారని మోపిదేవి శ్రీనివాసరావు వివరించారు. వచ్చే ఎన్నికలలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావటం ఖాయమని ప్రజల సంక్షేమం నెరవేరుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బేతపూడి కోటేశ్వరరావు, పెనుమూడి వెంకటేశ్వరరావు, కంచర్ల సజ్జనరావు, అంబటి నాగేశ్వరరావు, కె.శ్రీనివాసరావు. మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్ సేవలు మరవలేనివి

**నిజాంపట్నం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** స్వర్గీయ సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికి మరవలేనివని వైకాపా రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగమోహనకృష్ణ అన్నారు. బుధవారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రమైన నిజాంపట్నంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలూ కృషి చేశాడన్నారు. వైఎస్సార్ సేవలను గురుతే చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గూడపాటి శ్రీనివాసరావు, యార్లగడ్డ రాంబాబు, ఉన్నవ చంటి, యార్లగడ్డ మదన్, కొక్కిలిగడ్డ రవి, బొర్రా వెంకటసుబ్బయ్య, కొలసాని పరమేశ్వరరావు, బెజవాడ జోసఫ్, శ్రీలక్ష్మి, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డిప్యూటి సిఎం పవన్‌కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు

**నిజాంపట్నం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్ర అభివృద్ధి కోసం డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ ఎంతో కృషి చేస్తున్నారని జనసేన నాయకుడు రామారావు అన్నారు. బుధవారం డిప్యూటి సిఎం పవన్ కల్యాణ పుట్టినరోజు వేడుకలను మండలంలోని కూచినపూడిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజు, కోటేశ్వరరావు, ఎల్లయ్య, గంగాధర్, తాతారావు, పవన్‌కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు సంఘం డైరీ చేయూత

**నగరం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** పాడి రైతులను ప్రోత్సహించడంలో సంఘం డైరీ ఎల్లప్పుడూ ముందుంటుందని సంగం డైరీ పాలకవర్గ సభ్యులు నర్రా వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. బుధవారం రేపల్లె ఏరియా పరిధిలోని వివిధ కారణాలతో మృతి చెందిన పాల రైతుల కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతుల క్షేమానికి డైరీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలియజేశారు. రేపల్లె ఏరియా బిఎంసి పరిధిలోని గూడవల్లి సొసైటీ అధ్యక్షులు మృతిచెందగా వారి కుటుంబానికి 1,38 459 రూపాయలు అందజేశారు. గౌడ పాలెం, గరువుపాలెం పాల కేంద్రాలకు చెందిన పాల రైతుల కుటుంబాలకు డివిసి ప్రొడ్యూసర్ వెల్ఫేర్ స్కీమ్ కింద 1,80,000 పరిహారాన్ని అందజేశారు. క్రోసూరివారిపాలెం, పిల్లల వారి పాలెం, ఆరేపల్లి గ్రామాలకు చెందిన పాల రైతుల కుటుంబాల పశువులు అనారోగ్యంతో మృతిచెందగా యానిమల్ వెల్ఫేర్ స్కీం కింద 1,80,000 రూపాయల పరిహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ టి. వీరేంద్ర కుమార్, బి ఎం సి ఇన్చార్జిలు మోదుకూరు హరికృష్ణ, షేక్ ఎండి ఇస్మాయిల్, సజ్జా ప్రవీణ్, పశు వైద్యాధికారులు డి. రాకేష్, సూపర్వైజర్లు జి. శివ శంకర్, కె. చైతన్య, ఏ. వేణు గోపి, డి .చినబాబు, పాల కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పేద వర్గాల ఆశాజ్యోతి వైఎస్ఆర్

**వేమూరు సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త) :** పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ వైయస్సార్ అని నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని నియోజకవర్గ గ్రామాల్లో వైసీపి శ్రేణులు వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జి అశోక్‌బాబు జంపనిలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుల దాది సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బుజ్జి, పార్టీ సీనియర్ నాయకులు జంపని పురుషోత్తం, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అదే విధంగా వేమూరులో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొలిశెట్టి ప్రభాకరరావు, చదలవాడలో జరిగిన కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 4న బాపట్ల జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఎన్నికలు

**చుండూరు మండలం సెప్టెంబర్ 2(ప్రభాతవార్త):** బాపట్ల జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సెప్టెంబర్ 4వ తేదీన ఎన్నుకొనున్నట్లు, రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 4వ తేదీ శుక్రవారం, బాపట్ల జిల్లా చుండూరు మండలం మోదుకూరు గ్రామంలోని వేమన విజ్ఞాన మందిరం నందు జరుగుతాయని తెలియచేశారు. ఈ కార్యక్రమానికి పరిశీలకులు గా రాష్ట్ర సాఫ్ట్ బాల్ ప్రతినిధులు మరియు స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఆంధ్రప్రదేశ్ అధికారులు హాజరు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్ బాల్ క్రీడాకారులు మరియు అభిమానులు పెద్దయెత్తున పాల్గొనాలని కోరారు.

## తెనాలిలో భారీ ర్యాలీతో జనసేన యువజన విభాగం ఆవిష్కరణ

**తెనాలి సెప్టెంబర్2(ప్రభాతవార్త):** జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జై కొట్టు జనసేన యూత్ వింగ్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని తెనాలిలో ఘనంగా నిర్వహించారు. తెనాలి జనసేన పార్టీ ఆధ్వర్యంలో వినాయకుడి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం వేలాది మంది యువత, జనసైనికులతో భారీ ర్యాలీగా బోస్ రోడ్‌లోని జనసేన పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ కేక్ కట్ చేసి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పిఠాపురం నుంచి జనసేన పార్టీ పిఏసి ఛైర్మన్, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. యువజన విభాగం లోగోను ఆవిష్కరించడంతో పాటు, ప్రత్యేక గీతాన్ని విడుదల చేశారు. జై కొట్టు జనసేన యూత్ వింగ్ గా యువజన విభాగానికి నామకరణం చేయడంతో తెనాలి యువతలో నూతన ఉత్సాహం వెల్లివిరిసింది. యువత కేరింతలు, జనసేన నినాదాలతో తెనాలి మారుమోగింది. నగరమంతా పండుగ వాతావరణం నెలకొనగా, యువజన విభాగం ఆవిష్కరణ కార్యక్రమం ఉత్సాహభరితంగా, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం వ్యాప్తంగా జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



## చుండూరులో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**వేమూరు (చుండూరు) సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త) :** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు చుండూరు గ్రామంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అబిమానుల సంక్షమంలో ఘనంగా నిర్వహించారు. పి.సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. జన్మదిన వేడుకల్లో భాగంగా ముందుగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించిన పవన్‌కళ్యాణ్‌కు జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పవన్‌కళ్యాణ్ అభిమానులు, జనసేన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు పి.సతీష్‌కుమార్ మాట్లాడుతూ ప్రజాసేవ, సామాజిక బాధ్యతకు ప్రాధాన్యతనిస్తూ పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలతో నిర్వహిండం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



## విపత్తులను ఎదుర్కోవడంపై అవగాహన కలిగి ఉండాలి

వేమూరు సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త) : విపత్తులను ఎదుర్కొనే విషయంలో విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని కార్డు సంస్థ డిప్యూటీ డైరెక్టర్ ఎం.శ్రీనివసరావు తెలియజేశారు. బుధవారం పెరవలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్డ్స్ సంస్థ ఛైల్డ్ లీడ్ డిఆర్ఆర్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విపత్తులను ఎదుర్కొనే విషయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ప్రమాదాలు సంభవించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భూకంపాలు జరిగే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాముకాటుకు గురైనప్పుడు ముందుగా చేపట్టాల్సిన చర్యల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివారావు, కార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్.అనిత, డిఆర్ఆర్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సురేఖ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## క్షయ వ్యాధి నిర్మూలనలో ప్రజల సహకారం ఉండాలి : కోఆర్డినేటర్ రాజశేఖర్

**తెనాలి సెప్టెంబర్2(ప్రభాతవార్త):** తెనాలి మండలం అంగలకుదురు గ్రామపంచాయతీ నందు ప్రజలకు హ్యాండ్ హెల్డ్ ఎక్స్ రే తీయటం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గుంటూరు జిల్లా టిబి పబ్లిక్ ప్రైవేట్ కోఆర్డినేటర్ వి రాజశేఖర్ మాట్లాడుతూ, క్షయ వ్యాధి అంతంలో ప్రజలు భాగస్వాములు కావాలని ప్రజల సహకారంతోనే క్షయ వ్యాధిని 2030 నాటికి అంతం చేయవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సచివాలయం ఈవో కే.నరేంద్ర మాట్లాడుతూ, అంగళకుదురు గ్రామం క్షయ వ్యాధి లేని గ్రామంగా ఉండేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. తెనాలి టీబీ యూనిట్ సూపర్వైజర్ డా. పల్లికొండ రవికుమార్ మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి అంగలకుదురు గ్రామంలో హ్యాండ్ హెల్డ్ ఎక్స్ రే ద్వారా ఉచితంగా ఛాతి ఎక్సరే తీస్తున్నామని, ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆయుష్ డాక్టర్.జి. హిమబిందు, స్థానిక ఎమ్ యల్ హెచ్ పి కె.కీర్తి, టిబీ హెల్త్ విజిటర్ వాకా దిలీప్ కుమార్, ఆశా కార్యకర్తలువివి రమణకుమారి, జి.రిబ్కా రాణి, బి. రమాదేవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## దివంగత వైయస్సార్‌కు నివాళులర్పించిన వైసీపీ శ్రేణులు

**తెనాలి సెప్టెంబర్ 2(ప్రభాతవార్త):** తెనాలి పట్టణం 24 వ వార్డు. వైసిపి పార్టీ ఆధ్వర్యంలో దివంగత, మాజీ ముఖ్యమంత్రి, వైఎస్. రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి నిర్వహించారు. స్థానిక రాజీవ్ గృహకల్ప లో. ఉన్న విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వైసీపీ పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి ఎస్ రఘురాం రెడ్డి. 24 వ వార్డు ప్రెసిడెంట్ ఏ.శ్రీనివాసరావు. తెనాలి పట్టణ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి. డా. జి.సుబ్రహ్మణ్యం.. పట్టణ యువజన విభాగ ఉపాధ్యక్షులు షేక్ పెద్ద సుభాని. పట్టణ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి. రుద్రపాటి చెన్నయ్య. మేకల సురేష్ పినపాటి రాజేష్. మెట్టు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డికు నివాళులు

**తెనాలి సెప్టెంబర్2(ప్రభాతవార్త):** మన మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వర్ధంతి సందర్భంగా తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చందు సాంబశివుడు కాంగ్రెస్ ఆఫీసులో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ చందు సాంబశివుడు మాట్లాడుతూ స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి విశిష్ట సేవలందించారని ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేశారన్నారు. సంక్షేమ పథకాలు అందించుటలో తారతమ్యాలు చూడకుండా రైతులకు ఉచిత విద్యుత్ విద్యార్థుల కోసం ఫీజు రియంబర్స్మెంట్ పథకం జల యజ్ఞం లాంటి పథకాలతో ప్రజల మనసులో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కట్టుబడి ఉండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో గాని కేంద్రంలో గాని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తన పాదయాత్ర ద్వారా విశేష కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి టౌన్ ప్రెసిడెంట్ పొన్నూరు నాగ సూర్య శశిధర్ రావు, గుంటూరు జిల్లా ఉపాధ్యక్షుడు యన్నం శెట్టి శివరామకృష్ణ ప్రసాద్, గుంటూరు జిల్లా జనరల్ సెక్రెటరీ పెనుగొండ శివకుమార్, ద్వారకా శ్రీనివాసరావు బీసీ సెల్ అధ్యక్షులు డాగిపర్తి శ్రీనివాసరావు, బీసీ సెల్ ఉపాధ్యక్షులు కడదం కోటేశ్వరావు, భీమా రమేష్, నక్కా మాధవ రావు, పూలేరామ్ ప్రసాద్, కార్తీక్, శ్రీను, ఎన్.మల్లికార్జున రావు, తదితరులు పాల్గొన్నారు



# ఇరాన్‌పై దాడులు భద్రతకు పెనుముప్పు



## - ఎన్‌సిఒ కీలక ప్రకటన - షాంఘై సహకార సదస్సులో 'బిష్కెక్ డిక్లరేషన్'కు ఆమోదం - రాజకీయ దౌత్యమే పరిష్కార మార్గం :భారత్

**బిష్కెక్, సెప్టెంబరు 2:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలపై షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇరాన్‌పై జరిగిన సైనిక దాడులను ఖండిస్తూ 'బిష్కెక్ డిక్లరేషన్'ను సభ్య దేశాలు ఆమోదించాయి. ఈ చర్యలు అంతర్జాతీయ చట్టాలు, ఐక్యరాజ్యసమితి చార్టర్‌కు విరుద్ధంగా ఉన్నాయని, అంతర్జాతీయ శాంతి, భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగిస్తున్నాయని ప్రకటన పేర్కొంది. అయితే భారత్ ఈ సంయుక్త ప్రకటనకు మద్దతు తెలిపింది. అయితే భారత్ తన ద్వైపాక్షిక ప్రకటనల్లో అమెరికా, ఇజ్రాయెల్ పేర్లను నేరుగా ప్రస్తావించకుండా ఇరాన్ సార్వభౌమత్వానికి మద్దతు, సమస్యలకు రాజకీయదౌత్య పరిష్కారమే మార్గమని తన వైఖరిని కొనసాగించింది. కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరిగిన 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) శిఖరాగ్ర సమావేశంలో భారత్‌కు అనూహ్య ప్రశంసలు లభించాయి. బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో భారత్‌ను ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన దేశాల సరసన నిలిపారు. చైనా, రష్యాతో పాటు భారత్‌ను మూడు కీలక శక్తులుగా అభివర్ణించారు. ఎస్‌సిఒ వేదికపై లుకాషెంకో మాట్లాడుతూ సభ్య దేశాలన్నీ సమానమే అయినప్పటికీ, చైనా, భారత్, రష్యా మూడు అత్యంత శక్తివంతమైన దేశాలని గుర్తించాల్సి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మూడు దేశాలు ఆర్థికంగా బలమైనవి, వనరులు కలిగినవి, అణ్వస్త్ర సామర్థ్యం ఉన్న దేశాలని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యల్లో అమెరికాను ఆ మూడు దేశాల జాబితాలో ప్రస్తావించకపోవడం అంతర్జాతీయంగా ఆసక్తిని రేకెత్తించింది. ఎస్‌సిఒ సదస్సులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భద్రత, కనెక్టివిటీ, అవకాశాలపై భారత్ ప్రాధాన్యతలను వివరించారు. ఉగ్రవాదం, తీవ్రవాదం, వేర్పాటువాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలకు తావు ఉండకూడదని భారత్ మరోసారి స్పష్టం చేశారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తదితర నేతల సమక్షంలో మోడీ, ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంగా ఉపయోగించే శక్తులను ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. యుద్ధాలకు ముగింపు పలికి చర్చలు, దౌత్యం ద్వారా సమస్యలను పరిష్కరించాల్సిన అవసరాన్ని మోడీ పునరుద్ఘాటించారు. మొత్తంగా బిష్కెక్ ఎస్‌సిఒ సదస్సు.. భారత్‌ను కీలక ప్రపంచ శక్తిగా లుకాషెంకో అభివర్ణించడం, ఇరాన్ అంశంపై సంయుక్త ప్రకటన, ఉగ్రవాదంపై మోడీ స్పష్టమైన వైఖరి, రష్యాచైనాలతో భారత్ దౌత్య చర్చలు వంటి పరిణామాలతో అంతర్జాతీయంగా

# భారత్‌ను హిందూదేశంగా ప్రకటించాలి

## పద్మభూషణ్ గ్రహీత సాధ్వి రితంబర

**పూరీ, సెప్టెంబరు 2:** భారత్ సాంస్కృతిక విలువలు, సంప్రదాయాలు, జీవన విధానం పరంగా ఇప్పటికే హిందూ దేశంగా ఉందని పద్మభూషణ్ అవార్డు గ్రహీత సాధ్వి రితంభర అన్నారు. రాజకీయంగానూ భారత్‌ను హిందూ దేశంగా ప్రకటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పూరీలో బుధవారం శ్రీ జగన్నాథుడిని దర్శించుకున్న అనంతరం ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. పూరీలోని బాలియాపండాలోని సెవెన్ హిల్స్‌లో ఏడు రోజుల పాటు భాగవత కథ నిర్వహించేందుకు సాధ్వి రితంభర వచ్చారు. ఈ సందర్భంగా హిందూ రాష్ట్రం డిమాండ్‌పై జరుగుతున్న రాజకీయ చర్చపై ఆమె స్పందించారు. భారతదేశ మెజారిటీ ప్రజల ఆలోచనల్లో 'వసుధైవ కుటుంబకమ్' భావన ఉందన్నారు. ప్రపంచమంతా ఒకే కుటుంబమనే ఈ సిద్ధాంతాన్ని రాజకీయ పార్టీలు ప్రపంచానికి పరిచయం చేయాలని చెప్పారు. సనాతన ధర్మంలోని ప్రాథమిక సిద్ధాంతాలను ప్రోత్సహించడం ద్వారా 'వసుధైవ కుటుంబకం సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించవచ్చని సాధ్వి రితంభర అన్నారు. భారతీయ సంప్రదాయాలు, ఆచారాలు, సామూహిక చైతన్యంలో హిందూ దేశ భావన ఇప్పటికే ఉందని చెప్పారు. భారత రాజ్యాంగంలో శ్రీరామచంద్రుడి ప్రస్తావన నుంచి 'సత్యమేవ జయతే వరకు దేశ సాంస్కృతిక భావజాలం కనిపిస్తోందని ఆమె అన్నారు. హిందువుల సంక్షేమమే భారత సంక్షేమమని వ్యాఖ్యానించారు. భావాలు, ప్రవర్తన, జీవన విధానం పరంగా భారత్ హిందూ దేశంగానే ఉందని.. రాజకీయంగా కూడా హిందూ దేశంగా ప్రకటించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆవుల సంరక్షణపైనా ఆమె మాట్లాడారు. గోవధ, మహిళలపై హింస, గర్భంలోని ఆడ శిశువుల హత్య జరిగే చోట శాంతి, సంతోషం ఉండవని అన్నారు. ప్రభుత్వాలు ఇతర మార్గాల్లో ఆదాయం పొందవచ్చని.. గోమాంసం విక్రయాల ద్వారా ఆదాయం పొందడం తీవ్రమైన పాపమని వ్యాఖ్యానించారు. జగన్నాథుడి దర్శనం తనకు ఎంతో భావోద్వేగ అనుభూతిని ఇచ్చిందని సాధ్వి రితంభర తెలిపారు. పూరీ సమన్వయానికి ప్రతీకగా నిలిచే పవిత్ర క్షేత్రమని ఆమె పేర్కొన్నారు.

# బర్త్‌రైట్ సిటిజెన్‌షిప్‌కు ట్రంప్ చెక్ నిబంధనలు మరింత కఠినం

**వాషింగ్టన్, సెప్టెంబరు 2:** అమెరికాలో పుట్టే పిల్లలకు లభించే ఆటోమేటిక్ పౌరసత్వం విషయంలో అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ యంత్రాంగం మరో సంచలన నిర్ణయానికి తెరదీస్తోంది. అమెరికాలో జన్మించిన చిన్నారులకు పాస్‌పోర్ట్ కావాలంటే ఇకపై కేవలం వారి బర్త్ సర్టిఫికేట్ మాత్రమే సరి పోదు. దరఖాస్తు చేసుకునే సమయంలో తల్లి దండ్రులు కూడా తమ పౌరసత్వాన్ని లేదా అధికారిక ఇమ్మిగ్రేషన్ హోదాను కచ్చితంగా నిరూపించుకోవాల్సి ఉంటుందనే ప్రతిపాదన వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన ముసాయిదా మార్గదర్శకాలను యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ సిద్ధం చేస్తోంది. కేవలం పిల్లలకు అమెరికా పౌరసత్వం సంపాదించడం కోసమే చాలామంది విదేశీయులు గర్భవతిగా ఉన్న సమయంలో పర్యాటక వీసాలపై యూఎస్ వస్తుంటారు.



# రామ్ మందిర్ సిఇఒగా మాజీ ఐఎఎఫ్ అధికారి జితేంద్ర మిశ్రా

**అయోధ్య, సెప్టెంబరు 2:** అయోధ్యలోని రామ్ మందిర్‌కు తొలి పూర్తికాల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా మాజీ భారత వైమానిక దళ (ఐఎఎఫ్) అధికారి జితేంద్ర మిశ్రా నియమితులయ్యారు. మొత్తం 5,585 దరఖాస్తుల నుంచి ఎంపిక చేసిన ముగ్గురు అభ్యర్థుల షార్ట్‌లిస్ట్‌లో మిశ్రాను సీఈఓగా ఎంపిక చేశారు. ఆలయ విరాళాల నిధుల దుర్వినియోగం జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఎనిమిది మంది అరెస్టు కావడం, రామ్ మందిర్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ రాజీనామా చేయడం వంటి పరిణామాల అనంతరం అయోధ్యలో ట్రస్ట్ సమావేశమైంది. ఈ సమావేశంలోనే సీఈఓ నియామకంపై నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఖాళీగా ఉన్న మూడు ట్రస్టీ పదవులను భర్తీ చేసే అంశంపైనా చర్చించారు. ట్రస్ట్ అధ్యక్షుడు మహంత్ నృత్య గోపాల్ దాస్, స్వామి కమలనయన్ దాస్, తాత్కాలిక ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ మోహన్, ట్రస్టీ మహంత్ దినేంద్ర దాస్, కోశాధికారి స్వామి గోవింద్ దేవ్ గిరి తదితరులు సమావేశానికి హాజరయ్యారు. ట్రస్ట్ మత వ్యవహారాల కమిటీలో సభ్యుడైన స్వామి కమలనయన్ దాస్ సమావేశానికి ముందు మాట్లాడుతూ ఆలయ కార్యకలాపాలు సజావుగా కొనసాగడమే తన ప్రధాన ప్రాధాన్యత అని తెలిపారు. ట్రస్ట్ డీడ్‌లో సవరణలు చేయడం, మీడియా ప్రతినిధిని నియమించడం, ఇతర పరిపాలనా అంశాలపై కూడా సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. ట్రస్ట్ అధ్యక్షుడి నివాసంలో ఈ సమావేశం జరిగింది.

# అమెరికాలో శాశ్వత నివాసానికి 179 యేళ్ల నిరీక్షణ



**వాషింగ్టన్, సెప్టెంబరు 2:** అమెరికాలో ఉద్యోగం చేస్తూ శాశ్వత నివాసం పొందాలనుకునే భారతీయ నిపుణులకు ఎదురుచూపులు మరింత పెరిగాయి. గ్రీన్‌కార్డ్ కోసం దరఖాస్తు చేసే కొందరు భారతీయులు 179 ఏళ్ల వరకు వేచి చూడాల్సి రావచ్చని 'నేషనల్ ఫౌండేషన్ ఫర్ అమెరికన్ పాలసీ తాజా అంచనా వెల్లడించింది. అమెరికా ఇమ్మిగ్రేషన్ వ్యవస్థలో ఇతర దేశాల వారితో పోలిస్తే భారతీయులకే అత్యంత సుదీర్ఘ నిరీక్షణ ఉంటోందని తెలిపింది. డిసెంబరు 2025 నాటికి ఉద్యోగ ఆధారిత ఇమ్మిగ్రేషన్ పెండింగ్ దరఖాస్తులు 12 లక్షలు దాటాయి. వీటిలో దాదాపు 10 లక్షల మంది భారతీయులే ఉన్నారు. అంటే మొత్తం పెండింగ్ దరఖాస్తుల్లో భారతీయుల వాటా 79 శాతంగా ఉంది. జనవరి 2026 లేదా ఆ తర్వాత లేబర్ సర్టిఫికేషన్ దరఖాస్తు లేదా ఉద్యోగ ఆధారిత ఇమ్మిగ్రెంట్ పిటిషన్ దాఖలు చేసిన భారతీయులకు ఈబీ2 కేటగిరీలో గ్రీన్‌కార్డ్ రావడానికి 179 ఏళ్లు, ఈబీ3లో 38 ఏళ్లు, ఈబీ1లో 5 ఏళ్లు పట్టే అవకాశం ఉందని ఎన్ఎఫ్ఏపీ పేర్కొంది. అమెరికా చట్టాల ప్రకారం ప్రతి ఏడాది ఉద్యోగ ఆధారిత గ్రీన్‌కార్డులకు సుమారు 1.40 లక్షల పరిమితి ఉంది. ఇందులో ఉద్యోగితో పాటు అతడి కుటుంబ సభ్యులకూ గ్రీన్ కార్డులు ఉంటాయి. మరోవైపు దేశాల వారీగా కూడా కోటా పరిమితులు ఉన్నాయి. జనాభా భారీగా ఉన్న భారత్ వంటి దేశాలకు చిన్న దేశాలతో సమానంగా పరిమిత సంఖ్యలో గ్రీన్‌కార్డులు లభిస్తుండటంతో సమస్య మరింత తీవ్రమవుతోంది. చైనాకు చెందిన ఈబీ2 దరఖాస్తుదారులకు సుమారు 25 ఏళ్ల నిరీక్షణ ఉండొచ్చని ఎన్ఎఫ్ఏపీ అంచనా వేసింది. చైనా ఈబీ3 దరఖాస్తుదారులకు దాదాపు 7 ఏళ్ల సమయం పడొచ్చని తెలిపింది. భారతీయుల ఈబీ2 క్యూ ఎలా పెరిగిందో గత గణాంకాలు కూడా చెబుతున్నాయి.

2016లో 47,601 మంది భారతీయుల ఈబీ2 పిటిషన్లను యూఎస్‌సీఐఎస్ క్లియర్ చేసింది. కుటుంబ సభ్యులతో కలిపి ఇది దాదాపు 98,594 మందికి సమానం. అయితే ఆ ఏడాది కేవలం 4,407 మంది భారతీయులకే ఈబీ2 శాశ్వత నివాసం లభించింది.



# నేపాల్‌లో వరద బాధితులకు సోనూసూద్ సాయం

## వరద ఉపద్రవాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన బాలీవుడ్ నటుడు

**ముంబయి, సెప్టెంబరు 2:** బాలీవుడ్ నటుడు సోనూ సూద్ నేపాల్ వరద బాధితలకు సహాయక సామగ్రి అందిస్తున్నారు. నేపాల్‌లో ఆయన సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. నేపాల్ వెళ్లిన నటుడు సోనూ సూద్ బుధవారం ఉదయం త్రిశూలీ బజార్‌ను సందర్శించారు. సోనూసూద్ ఛారిటీ క్లబ్ తరపున ఆయన సాయం చేస్తున్నారు. ఆగస్టు 26వ తేదీన సంభవించిన వరదల్లో త్రిశూలీ నది పరివాహక ప్రాంతంలో ఉన్న త్రిశూలీ గ్రామం, బజార్ పూర్తిగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. కళ్లముందు చాలా విధ్వంసం జరిగిందని, దాని తీవ్రత మరీ అధికంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. త్రిశూలీ నదిలో బురద, బండరాళ్లతో కూడిన వరద పోటెత్తుతున్నా ఓ ఇళ్లు మాత్రం చెక్కుచెదరకుండా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఆ లైట్ గ్రీన్ హౌజ్‌ను ఇప్పుడు మిరాకిల్ హౌజ్‌గా పిలుస్తున్నారు. ఆ ఇంటి సమీపానికి నటుడు సోనూ సూద్ చేరుకున్నారు. వరదల సమయంలో ఆ మిరాకిల్ ఇళ్లు ఎలా సజీవంగా నిలిచిందో చూడవచ్చు అని అయన అన్నారు. ఆ ఇంట్లో ఆరుగురు పైకప్పుపై నిలుచుని ప్రాణాలు కాపాడుకున్నారు. సుమారు 9 గంటలు శ్రమించిన తర్వాత తాము త్రిశూలీ ప్రాంతానికి చేరుకున్నట్లు సోనూ సూద్ చెప్పాడు. ఇక్కడ చాలా మంది ఇండ్లు , కుటుంబాలు కోల్పోయారని, వారిని చూస్తుంటే బాధేస్తుందన్నారు. చాలా కఠినమైన ప్రదేశాలకు చేరుకుని, వీలైనంత సహాయం చేయనున్నట్లు సోనూ సూద్ చెప్పాడు.

## రష్యాపై అతిపెద్ద డ్రోన్లదాడి చేసి తీరుతాం: జెలెన్‌స్కీ

**కీవ్, సెప్టెంబరు 2:** రష్యాఉక్రెయిన్ యుద్ధం మరోసారి అత్యంత ఉద్రిక్త రూపం దాల్చింది. రష్యాపై మునుపెన్నడూ లేని రీతిలో అతిపెద్ద డ్రోన్ దాడులు చేయడానికి సిద్ధమైనట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించడం అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది. ఏ క్షణంలోనైనా ఈ దాడులు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున రష్యా గగనతలం పౌర విమానయానానికి ఎంతమాత్రం సురక్షితం కాదని, మాస్కోలోని విమానాశ్రయాలు కూడా తమ లక్ష్యాలలో భాగమేనని ఆయన స్పష్టం చేశారు. పౌర విమానాలు తమ టార్గెట్ కాదనే ఉద్దేశంతోనే ముందస్తుగా ఈ బహిరంగ హెచ్చరిక జారీ చేశామని, అంతర్జాతీయ విమానయాన సంస్థలు, విదేశీ ప్రభుత్వాలు ఈ పరిస్థితిని తీవ్రంగా పరిగణించి ఆ ప్రాంతంలో ప్రయాణాలను తక్షణమే నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. రష్యా స్వయంగా ప్రారంభించిన యుద్ధం వల్లే నేడు ఆ దేశానికి ఈ దుస్థితి ఎదురైందని ఆయన వ్యాఖ్యానించారు. జెలెన్‌స్కీ చేసిన ఈ బహిరంగ హెచ్చరికలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.


# భారత్ అభివృద్ధి ఇతర దేశాలకు పాఠం!

## ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్‌బంగా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** భారత్ అభివృద్ధి ప్రయాణం ఇప్పుడు మరో దేశానికి పాఠంగా మారే స్థాయికి చేరుకుందని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా అన్నారు. భారత్ సాధించిన అనుభవాలను ఇతర దేశాలతో పంచుకునే అవకాశాలు పెరిగాయని చెప్పారు. జీ20 ఆర్థిక మంత్రుల సమావేశం సందర్భంగా ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ 2047 నాటికి వికసిత్ భారత్‌గా ఎదగాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ ప్రయాణంలో దేశ ఆర్థిక వృద్ధి మాత్రమే కాకుండా ప్రపంచ ఆర్థిక, రాజకీయ వ్యవహారాల్లో భారత్ పొందే స్థానం కూడా కీలకమని బంగా చెప్పారు. పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో ప్రభావాన్ని పెంచుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భారత్ డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ను బంగా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆధార్ నుంచి బ్యాంకు ఖాతాల వరకు ఏర్పడిన డిజిటల్ వ్యవస్థను ఇతర దేశాలు అధ్యయనం చేయవచ్చని చెప్పారు. వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగం కూడా ప్రపంచానికి ఉపయోగపడే మరో నమూనా అని అన్నారు. తాను ఇటీవల ఉత్తరప్రదేశ్లో పర్యటించినప్పుడు చిన్న రైతులకు అవసరమైన వ్యవసాయ ఇన్పుట్స్ అందించేందుకు సహకార సంఘాలు, గూగుల్, ప్రపంచ బ్యాంకు కలిసి పనిచేస్తున్న విధానాన్ని చూశానని బంగా తెలిపారు. టెక్నాలజీ సాయంతో ఈ సేవలను పెద్ద సంఖ్యలో రైతులకు చేరువ చేయడం మంచి ప్రయత్నమని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను డిజిటల్ వ్యవస్థలతో ప్రాంతీయ ఆసుపత్రులు, వైద్యులతో అనుసంధానించవచ్చని ఆయన వివరించారు. మౌలిక వసతులు, విద్య, నైపుణ్యాలు, ఆరోగ్యం, నియంత్రణ సంస్కరణలు, ప్రైవేటు పెట్టుబడుల సమీకరణ వంటి రంగాల్లో భారత్తో ప్రపంచ బ్యాంకు కలిసి పనిచేస్తోందన్నారు.

# పిఎఫ్ ట్రస్టులకు మరోసారి కార్మికశాఖ వెసులుబాటు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ పరిధిలోని ప్రావిడెంట్ ఫండ్ ట్రస్టులకు కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ భారీ ఊరట కల్పించింది. ఆదాయపు పన్ను చట్టం కింద గుర్తింపు పొంది, ఈపీఎఫ్ చట్టం ప్రకారం అధికారిక మినహాయింపు ఉత్తర్వులు లేని పీఎఫ్ ట్రస్టుల కోసం వన్ టైమ్ పరిష్కార పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద అర్హులైన ట్రస్టులు తమ మినహాయింపు హోదాను క్రమబద్ధీకరించుకునేందుకు డిసెంబర్ 28వ తేదీ వరకు గడువు విధించింది. ఈ మేరకు 2026 జూన్ 29న కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆదాయపు పన్ను చట్టం1961 కింద గుర్తింపు ఉండి, ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్స్ అండ్ మిసిలేనియస్ ప్రావిజన్స్ (ఈపీఎఫ్ ఎంపీ) యాక్ట్ 1952లోని సెక్షన్ 17 లేదా కోడ్ ఆన్ సోషల్ సెక్యూరిటీ (సీఓఎస్ఎస్), 2020లోని సెక్షన్ 143 కింద అధికారిక మినహాయింపు లేని పీఎఫ్ ట్రస్టులకు ఈ అమ్నెస్టీ పథకం వర్తిస్తుంది. ఇది ఒక పరివర్తన చర్యగా, ఆరు నెలల పాటు అందుబాటులో ఉంటుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. పథకం అమలుకు సంబంధించిన పూర్తి కార్యాచరణ మార్గదర్శకాలతో ఈపీఎఫ్ఓ 2026 జులై 11న ఒక సర్క్యులర్ జారీ చేసింది. ఈ పథకం ద్వారా ట్రస్టులు తమ హోదాను గడిచిన కాలానికి కూడా వర్తించేలా క్రమబద్ధీకరించుకోవచ్చు. దీంతో పాటు కోడ్ ఆన్ సోషల్ సెక్యూరిటీ, 2020లో నిర్దేశించిన పలు నిబంధనల నుంచి కూడా మినహాయింపు లభిస్తుంది. ముఖ్యంగా కనీస ఉద్యోగుల సంఖ్య, కనీస కార్పస్ పరిమాణం, మూడేళ్ల పాటు నిబంధనలు పాటించాలనే షరతుల నుంచి ఉపశమనం కలుగుతుంది. క్రమబద్ధీకరణ తర్వాత సంబంధిత సంస్థలు మినహాయింపు పొందిన సంస్థగా లేదా మినహాయింపు లేని సంస్థగా కొనసాగేందుకు అవకాశం ఉంటుంది. ఈ అమ్నెస్టీ పథకంపై అర్హులైన పీఎఫ్ ట్రస్టులకు అవగాహన కల్పించేందుకు ఈపీఎఫ్ఓ విస్తృత ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) వంటి వృత్తిపరమైన సంస్థల సహకారాన్ని తీసుకుంటోంది. సంస్థల చట్టబద్ధమైన, ఆడిట్‌లు చార్టర్డ్ అకౌంటెంట్లు ట్రస్టులను గుర్తించగలరన్నారు.



# మేధస్సుతోనే ఐదునిమిషాల్లో 120 దేశాల టైమ్ లెక్కింపు!

## ప్రపంచ రికార్డుసాధించిన అహ్మదాబాద్ యువకుడు

**అహ్మదాబాద్, సెప్టెంబరు 2:** నగరానికి చెందిన 21 ఏళ్ల విద్యార్థి యశ్ హేమంగ్ బక్షీ అసాధారణ మేధోసంపత్తితో ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరం, చార్ట్ లేదా ఇతర సహాయం లేకుండా కేవలం తన మెదడుతోనే 120 దేశాల స్థానిక సమయాన్ని కేవలం 5 నిమిషాల 14 సెకన్లలో లెక్కించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. అరగంట, 45 నిమిషాల తేడాలున్న సంక్లిష్టమైన టైమ్ జోన్‌లను సైతం పరిగణనలోకి తీసుకుని ఈ ఘనత సాధించడం విశేషం. ఆహ్వానితులు, రికార్డు అధికారుల సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వరల్డ్ రికార్డ్ యూనియన్ ప్రతినిధి షరీఫా హనీఫా ఈ రికార్డును అధికారికంగా ప్రకటించారు. ఇంతకుముందు కూడా యశ్ తన పేరు మీద రికార్డులు నెలకొల్పాడు. భారత కాలమానం ఆధారంగా 101 దేశాల స్థానిక సమయాన్ని 14 నిమిషాల 42 సెకన్లలో లెక్కించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించాడు. ఇప్పుడు ఆ రికార్డును తానే అధిగమించి 120 దేశాల సమయాన్ని కేవలం 5.14 నిమిషాల్లో లెక్కించి సరికొత్త బెంచ్‌మార్క్‌ను సృష్టించాడు. యశ్ ఈ ఘనత సాధించడం వెనుక అతని గురువు కమలేష్ సుర్తి మార్గదర్శకత్వం ఎంతగానో ఉంది. విద్యార్థులలోని సహజ ప్రతిభను గుర్తించి, బట్టీ పద్ధతులపై కాకుండా దానికే పదునుపెట్టడంపై ఆయన దృష్టి సారిస్తారు.

Ref B1/105/2026 dt.02.09.2026

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

### ఫారం నెం -VII

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునస్థాపనలో న్యాయపరమైన నష్ట పరిహారం పొందే హక్కు , పారదర్శకత చట్టం లో సెక్షన్ -19(1) మరియు
ఆంధ్ర ప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 25, సబ్ రూల్ 1 ని అనుసరించి.

### రూఢి ప్రకటన

ఈ క్రింది షెడ్యూల్ లో నిర్దిష్ట పరిచిన భూములను మరియు వాటి విస్తీర్ణం ఎ.121.16 సెంట్లు భూమిని ప్రజా ప్రయోజనముకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురుయ్యే నిమ్మితం ఏలూరు జిల్లా, **బుట్టాయిగూడెం మండలం, అంతర్వేదిగూడెం** గ్రామమునకు సంబందించిన భూములు అవసరంయానవి స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు, రాజమహేంద్ర వరం, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు బావించి నందున 2013 వ సంవత్సరం 30 వ చట్టం లో 15 వ విభాగమునసనుసరించి సంబదిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు, రాజమహేంద్ర వరం, వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూల్ దాఖల భూములను ప్రజా ప్రయోజనాల నిమ్మితం భూసేకరణ గావించుటకు నిర్ణయించారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ లను సమకుర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013 వ సంవత్సరం 30 వ చట్టం లో 19(1) వ విభాగమునునుసరించి చేయబడినది.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు, రాజమహేంద్ర వరం, 30 వ చట్టం లో 19(1) వ విభాగమునుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూల్ దాకలు భూములు మరియు వాటి విస్తీర్ణం ఎ.121.16సెంట్లు భూమని ప్రజా ప్రయోజనముకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురుయ్యే నిమ్మితం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

### షెడ్యూల్

| జిల్లా: ఏలూరు | | | | మండలం : బుట్టాయిగూడెం | | గ్రామం: అంతర్వేదిగూడెం | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క్రమ సంఖ్య | సర్వే నంబరు | భూసేకరణ క్రింది విస్తీర్ణం (య.సెంట్లు) | భూమి తరగతి | సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా | భూమితో సంబంధం ఉన్న వ్యక్తి పేరు / ఆసక్తి గల వారు మరియు చిరునామ | సరిహద్దులు తూర్పు | పడమర | ఉత్తరము | దక్షిణం | చెట్లు కట్టడములు ఇతరముల వివరములు |
| 1 | 485-1 | 0.87 | మెరక | దేవర మాధురి రుతు | దేవర మాధురి రుతు | 482, 483 | 493 | 489, 484 | 480, 481 | జామాయిల్ తోట, తాడి-12, వేప -10 |
| | 485-4 | 11.62 | | | | 482, 483 | 493 | 489, 484 | 480, 481 | |
| 2 | 487 | 5.68 | మెరక | దేవర సరస్వతి (లేటు) | 1.దేవర రాజారావు, 2.దేవర మాధురి రుతు, 3.దేవర ప్రేమ ప్రసాద్, 4.దేవర రజిత గ్రాసిల్ల | 448 | 448 | 448 | 486 | జామాయిల్ తోట, తాడి -5, మారుజాతి -2 |
| 3 | 509-5 | 5.12 | మెరక | దేవర రాజారావు | దేవర రాజారావు | 509-3 | 510 | 508 | 509-4 | జామాయిల్ తోట |
| 4 | 510-3 | 5.31 | మెరక | దేవర రాజారావు | దేవర రాజారావు | 509-3 | 512 | 511 | 510-2 | జామాయిల్ తోట |
| 5 | 511 | 4.67 | మెరక | దేవర రజిత గ్రాసిల్ల | దేవర రజిత గ్రాసిల్ల | 508 | 512 | 513 | 510-3 | జామాయిల్ తోట, వెదురు పొదలు -10 |
| 6 | 512-2B | 6.72 | మెరక | దేవర రజిత గ్రాసిల్ల | దేవర రజిత గ్రాసిల్ల | 510-3, 511 | 520 | 513 | R.F | జామాయిల్ తోట, టేకు -20 |
| 7 | 513-2 | 5.44 | మెరక | దేవర రజిత గ్రాసిల్ల | దేవర రజిత గ్రాసిల్ల | 507, 511 | 520 | 520 | 512 | జామాయిల్ తోట, మారుజాతి -10, టేకు -10 |
| 8 | 545-1 | 4.14 | మెరక | దేవర రాజారావు | దేవర రాజారావు | 348 | 546 | 347 | 550, 544 | జామాయిల్ తోట, మారుజాతి -18, తాడి -160, చింత -6, బోరు -1 |
| 9 | 593-2 | 5.00 | మెరక | గుగ్గులోతు ఉదయ లక్ష్మి | గుగ్గులోతు ఉదయ లక్ష్మి | 520 | 582 | 581 | 595 | బోరు-2, పామాయిల్ తోట, ఇనుప గేటు -1, విస్సా -1, ఇనుప సిమెంట్ పోల్స్ -350, PVC పైప్ లైన్, డ్రిప్ |
| 10 | 651-1 | 3.71 | మెరక | దేవర రజిత గ్రాసిల్ల | దేవర రజిత గ్రాసిల్ల | 654 | 651-3 | 651-2 | 648 | జామాయిల్ తోట, టేకు-64, కొబ్బరి-10, మామిడి-1, ఈత -2, బర్బెడ్ ఫెన్సింగ్ సిమెంట్ పోల్స్ |
| 11 | 651-2 | 2.12 | మెరక | దేవర సరస్వతి (లేటు) | 1.దేవర రాజారావు, 2.దేవర మాధురి రుతు, 3.దేవర ప్రేమ ప్రసాద్, 4.దేవర రజిత గ్రాసిల్ల | 653 | 652 | 653 | 651-1 | జామాయిల్ తోట, టేకు-53, కొబ్బరి-9, మామిడి -2, ఈత -3, బర్బెడ్ ఫెన్సింగ్ సిమెంట్ పోల్స్ |
| 12 | 653-1 | 11.14 | మెరక | దేవర మాధురి రుతు | దేవర మాధురి రుతు | 661 | 651, 652 | 662, 648 | 654 | టేకు-12, కొబ్బరి-2, తాడి-10, జామాయిల్ తోట, మామిడి -1, నుయ్యి-2 |
| 13 | 654 | 13.18 | మెరక | దేవర ప్రేమ ప్రసాద్ | దేవర ప్రేమ ప్రసాద్ | 657 | 651 | 661, 653 | 655, 656 | జామాయిల్ తోట, టేకు-65, కొబ్బరి-1, మామిడి-1, వేప-2, మారుజాతి-10, బోరు-1, షెడ్ -1, నుయ్యి -1, బర్బెడ్ ఫెన్సింగ్ సిమెంట్ |
| 14 | 658-1 | 2.74 | మెరక | దేవర రాజారావు | దేవర రాజారావు | 565 | 660 | 658-2 | 658/3 | టేకు-30, జామాయిల్ తోట, బర్బెడ్ ఫెన్సింగ్ సిమెంట్ |
| 15 | 658-2 | 4.84 | మెరక | దేవర రాజారావు | దేవర రాజారావు | 564, 648 | 660 | 659 | 658-1 | టేకు-47, జామాయిల్ తోట, వేప -2 |
| 16 | 659 | 11.27 | మెరక | దేవర సరస్వతి (లేటు) | 1.దేవర రాజారావు, 2.దేవర మాధురి రుతు, 3.దేవర ప్రేమ ప్రసాద్, 4.దేవర రజిత గ్రాసిల్ల | 648 | 662, 663, 664 | 648 | 660, 658 | టేకు-12, కొబ్బరి-12, వేప-2, తాడి-5, బర్బెడ్ ఫెన్సింగ్ సిమెంట్ పోల్స్, జామాయిల్ తోట, లిఫ్ట్ |
| 17 | 660 | 6.96 | మెరక | దేవర సరస్వతి (లేటు) | 1.దేవర రాజారావు, 2.దేవర మాధురి రుతు, 3.దేవర ప్రేమ ప్రసాద్, 4.దేవర రజిత గ్రాసిల్ల | 658 | 661 | 659 | 657 | టేకు-25, వేప-1, మారుజాతి-10, బర్బెడ్ ఫెన్సింగ్ సిమెంట్ పోల్స్, జామాయిల్ తోట, బోరు -1, తాడి -15 |
| 18 | 661-1 | 6.33 | మెరక | దేవర ప్రేమ ప్రసాద్ | దేవర ప్రేమ ప్రసాద్ | 660 | 661-2, 661 | 662 | 657, 661 | టేకు-16, బర్బెడ్ ఫెన్సింగ్ సిమెంట్ పోల్స్, జామాయిల్ తోట |
| 19 | 661-2 | 4.30 | మెరక | దేవర ప్రేమ ప్రసాద్ | దేవర ప్రేమ ప్రసాద్ | 661-1 | 653 | 662 | 654 | టేకు-6, బర్బెడ్ ఫెన్సింగ్ సిమెంట్ పోల్స్, జామాయిల్ తోట |
| మొత్తం : | 121.16 | | | | | | | | | |

ఈ భూములు ప్లాను స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ వి.ఆర్ పురం యూనిట్-II, చింతూరు నందు ఉంచబడినది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో తనిఖీ చేసుకోవచ్చును.ఈ భూసేకరణ వలన నిర్వాసితులయిన ఎవ్వరును లేరు.

బొగ్గు గనులు, ఇనుప రాయి, పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపంద సదరుభూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటె అటువంటి భూములలో ప్రాజెక్ట్ నిర్మాణమునకు అవసరమైన భుబాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

Place: వి.ఆర్.పురం యూనిట్ - 2
Date : 02-09-2026

కె.ఆంజనేయులు
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్,
వి.ఆర్.పురం యూనిట్ - 2, చింతూరు.

వి.అభిషేక్ ఐ.ఎ.ఎస్
స్పెషల్ కలెక్టర్ (భూ.సే) (ఎఫ్.ఎ.సి),
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్,
రాజమహేంద్రవరం

# సంక్షేమం,మౌలిక వసతుల కల్పన పై ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్సీ ఆలపాటి

**తెనాలి మున్సిపాలిటీ సెప్టెంబర్ 2(ప్రభాతవార్త):** రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం, మౌలిక వసతుల కల్పన కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్టు శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం ఇంటింటి ప్రచారంలో భాగంగా సోమవారం, పట్టణంలోని 7,8వార్డులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎంఎల్సీ ఆలపాటి మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత



కల్పించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించి ప్రజల నుండి వినతులను స్వీకరించిన శాసన మండలి సభ్యులు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ ఆలపాటి రాజేంద్రప్రసాద్. ఈ సందర్భంగా రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి నేతల సహకారంతో రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకువచ్చి యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించటానికి తీవ్రంగా కృషి చేస్తున్నారని ప్రజలు కూడా గమనించి కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్,వసంతం అశోక వర్ధన్, 7, 8వార్డుల నాయకులు, కొప్పురావూరి హరి కిషోర్, తాడి బోయిన శ్రీనివాసరావు,మల్లికార్జున రావు మునగ నరసింహా, దర్శి అనంత మోహన్, శ్రీరామ్ సుభాష్ బాబు గుమ్మడి భావన,వెల్లంకి సాయి వాణి, మునగ వెంకటేశ్వరమ్మ,జొన్నాదుల మహేష్,డా.వేమూరి శేషగిరిరావు ,తదితరులు పాల్గొన్నారు.

# గ్రాండ్ అలూమ్నీ సూపర్ సక్సెస్

**ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు2, (ప్రభాతవార్త):** ఏఎన్‌యులో బుధవారం జరిగిన గ్రాండ్ అలూమ్నీ (పూర్వ విద్యార్థుల సమ్మేళనం) సూపర్ సక్సెస్ అయ్యింది. వర్సిటీలో చదువుకున్న పూర్వ విద్యార్థుల రాకతో ప్రాంగణమంతా పండుగ వాతావరణం కనిపించింది. అన్ని విభాగాల్లో విద్యార్థులు వారివారి అనుభవాలను గుర్తుచేసుకుంటూ ఆనందంలో గడిపారు. మధ్యాహ్నం డైక్మన్ హాల్‌లో జరిగిన సమావేశానికి రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జస్టిస్ జి.రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వర్సిటీ అభివృద్ధిలో బోధన, బోధనేతర సిబ్బంది పాత్ర అత్యంత కీలకమన్నారు. తమకు విద్యనందించిన విద్యా సంస్థకు పూర్వ విద్యార్థులు తిరిగి ఏమి అందించగలరనే ఆలోచనతో ముందుకు సాగాలని సూచించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ ఆచార్య నాగార్జునను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో రావాలన్నారు. గాంధీ అధ్యయన కేంద్రం అభివృద్ధికి సహకరించాలని సూచించారు. మాజీ ఎంఎల్‌సి టి.డి.జనార్ధన్ మాట్లాడుతూ 5దశాబ్దాల తరువాత పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలుసుకోవడం చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. నేటి విద్యార్థులు విద్యార్థత్వంతో పాటు మానవతా విలువలను అలవర్చుకుని సమాజానికి ఉపయోగపడే గొప్ప వ్యక్తులుగా ఎదగాలన్నారు. వీసి ఆచార్య కె.గంగాధరరావు మాట్లాడుతూ వర్సిటీ పిలుపుపై గౌరవంతో వచ్చిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రెక్టార్ శివరాం ప్రసాద్ మాట్లాడుతూ గ్రాండ్ అలూమ్నీని సూపర్ సక్సెస్ చేసిన పూర్వ విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ వేడుకల్లో రాష్ట్ర సిఐడి డిజిపి డాక్టర్ ఎ.ఎస్.రవిశంకర్ అయ్యన్నార్, ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ రత్నషీలామణి, కార్యదర్శి తిరుపతిరావు, మాజీ డిజిపి బండి మరియకుమార్, ప్రముఖ పారిశ్రామికవేత్త ఎం.ప్రేమ్‌కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, ఇసి మెంబర్ ఆచార్య త్రిమూర్తిరావు, అలూమ్నీ డైరెక్టర్ ఆచార్య వి.చంద్రశేఖరరావు, అసిస్టెంట్ డైరెక్టర్ ఆచార్య ఎ.కృష్ణసత్య, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎం.సురేష్‌కుమార్, ఆచార్య పిపిఎస్.పాల్‌కుమార్, ఆచార్య సి.హెచ్.లింగరాజు, ఆచార్య తేజోమూర్తి, ఆచార్య నిరుపమ, కోఆర్డినేటర్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

# ఏఎన్‌యు వద్ద వైఎస్ఆర్‌కు ఘన నివాళులు

**ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు2, (ప్రభాతవార్త):** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డికి వర్సిటీ వద్ద వైఎస్ఆర్ సిపి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ 17 వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న పొన్నూరు వైఎస్ఆర్‌సిపి ఇన్‌చార్జి అంబటి మురళీకృష్ణ మాజీ సీఎం వైఎస్. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యను అందించిన ఘనత వైఎస్ఆర్‌కు దక్కుతుందన్నారు. ఏఎన్‌యు అభివృద్ధికి ఆయన ఎనలేని కృషి చేశారని గుర్తుచేశారు. ఇంజనీరింగ్, ఫార్మసీ విద్యకు వైఎస్ఆర్ పునాది వేశారన్నారు.



గత పాలనలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, నూతన కోర్సులు వచ్చాయని, నేడు ఇన్‌చార్జ్ పాలనలో అవినీతితో వర్సిటీ కూరుకుపోయిందన్నారు. వైఎస్ఆర్‌సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రవిచంద్ర మాట్లాడుతూ ఏఎన్‌యు అన్నివిధాల అవినీతిని మారిందని ఆరోపించారు. రాజధాని ప్రాంతంలోని ఈ ప్రభుత్వ యూనివర్సిటీలోనిత్యం వివాదాలు జరుగుతున్నా మంత్రి లోకేష్‌కు పట్టడం లేదన్నారు. రెండేళ్ళు దాటినా వీసిని నియమించలేని స్థితిలో విద్యాశాఖ ఉందని ఎద్దేవా చేశారు. వైఎస్ఆర్‌సిపి విద్యార్థి విభాగం వర్సిటీ అధ్యక్షుడు పంతగాని రమేష్ మాట్లాడుతూ వర్సిటీలో అనేక అక్రమాలు జరిగాయని పేర్కొన్నారు. వైఎస్ఆర్ పేరు తొలగింపు సరికాదన్నారు. దూరవిద్యలో అక్రమాలు జరిగినా పట్టించుకోకపోవడం అసమర్థ పాలనను గుర్తు చేస్తుందన్నారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# మహానేతకు ఘన నివాళి

**తాడేపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. మంగళగిరి వైయస్సార్సీపీ నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు హాజరై నివాళులర్పించారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. మంగళగిరి పట్టణ బస్టాండ్ సెంటర్ లోని వైఎస్సార్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఈ కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల్ సోమిరెడ్డి, మంగళగిరి మండల అధ్యక్షులు నాలి వెంకటకృష్ణ, దుగ్గిరాల మండల అధ్యక్షులు తాడిపోయిన శివగోపయ్య, తాడేపల్లి మండల అధ్యక్షులు అమర నాగయ్య తదితరులు పాల్గొన్నారు. నవులూరు 1,2 గ్రామాల్లో గ్రామ అధ్యక్షులు గంగయ్య, బుల్లా కోటేశ్వరరావు ఆధ్వర్యంలో, ఆత్మకూరులో గ్రామ అధ్యక్షులు కొల్లి శ్యాం కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో, చినకాకానిలో గ్రామ అధ్యక్షులు మల్లవరపు కాంతారావు ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి కార్యక్రమాల్లో దొంతిరెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ముఖ్య అతిథులుగా పాల్గొని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు

# మహానేత వైఎస్ఆర్‌కు ఘన నివాళులు

**దుర్గి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** మాచర్ల నియోజకవర్గం,దుర్గి మండలంలోని పోలేపల్లి గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోలేపల్లి వైఎస్సార్‌సీపీ నాయకులు పిన్నెల్లి నరసింహారావు మాట్లాడుతూ..డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో పేదలు,రైతులు, కార్మికులు,మహిళలు,విద్యార్థులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు.ప్రజల జీవితాలను నేరుగా ప్రభావితం చేసేలా సంక్షేమ పథకాలను అమలు చేసి,పేద కుటుంబాలకు అండగా నిలిచారని తెలిపారు.వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేద కుటుంబాలకు ఖరీదైన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారని, 108 అత్యవసర సేవలు, 104 ఆరోగ్య సేవలు వంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు కూడా వైద్య సేవలను చేరువ చేశారని పేర్కొన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం కల్పించారని, జలయజ్ఞం ద్వారా సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిస్తూ రైతులకు మేలు చేసేందుకు కృషి చేశారని గుర్తు చేశారు.అలాగే పేదలకు పక్కా ఇళ్లు అందించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం, రైతులకు ఉచిత విద్యుత్, మహిళల స్వయం ఉపాధికి పావలా వడ్డీ రుణాలు, పేద కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించే పింఛన్ల వంటి పలు సంక్షేమ కార్యక్రమాలకు వైఎస్సార్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందన్నారు.వైఎస్సార్ పాలనలో అమలైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ ప్రజల జ్ఞాపకాల్లో నిలిచిపోయాయని పిన్నెల్లి నరసింహారావు అన్నారు.పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన మహానేత వైఎస్సార్ సేవలు, ఆశయాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వైఎస్సార్‌కు నిజమైన నివాళి ఆయన ఆశయాలను కొనసాగించడమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మహానేత వైఎస్సార్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.

# పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా మంగళగిరిలో భారీ బైక్ ర్యాలీ

**మంగళగిరి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని



మంగళగిరిలో జనసేన శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఉత్సాహభరిత వాతావరణంలో బైక్ ర్యాలీ కొనసాగింది. జనసేన జెండాలతో ద్విచక్ర వాహనాలపై పార్టీ శ్రేణులు ర్యాలీలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ర్యాలీ సందర్భంగా పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నినాదాలు చేశారు.ఈ ర్యాలీ పాత మంగళగిరి సీతారామ కోవెల నుంచి ప్రారంభమై మిద్దె సెంటర్ మీదగా నరసింహ స్వామి టెంపుల్, ద్వారకా నగర్, వడ్లపూడి సెంటర్, సిఎన్ఆర్ షాపింగ్ మాల్ మీదగా ఆర్ఆర్ కన్వెన్షన్ వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో మునగపాటి మారుతీ రావు, చిట్టెం అవినాష్, స్థానిక జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అచ్చంపేటలో ఘనంగా వైఎస్ఆర్ 17వ వర్ధంతి

**అచ్చంపేట సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త) :** పేదల పెన్నిధి, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా అచ్చంపేటలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు ముఖ్య అతిథిగా హాజరై వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. వైఎస్సార్



అనేది కేవలం మూడు అక్షరాల పేరు కాదని, రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన పేరు అని అన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖరరెడ్డి పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, బలహీన వర్గాల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ, విద్యార్థుల ఉన్నత విద్యకు ప్రాధాన్యత కల్పిస్తూ ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతుల సంక్షేమానికి ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. వైఎస్సార్ పాలనలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు నేటికీ ప్రజల జ్ఞాపకాల్లో నిలిచిపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ చిలకా చంద్రయ్య, వైస్ కన్వీనర్లు సుంకర శ్రీనివాస్‌రెడ్డి, నల్లపాటి సూరయ్య, జడ్పీటీసీ విజయ్ ప్రతాప్‌రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షుడు షేక్ కమల్ సైదా, మాజీ సర్పంచ్‌లు కంబాల వీరబాబు, ఆర్లా రెడ్డి, మండల నాయకులు నెల్లూరి చంద్రబాబు, బీరువాల జానీ, ఎక్కిరాల మురళి, రౌతు గోపి, పున్నారావు, కొమరాల రమేష్, తిమోతి, సక్సెన్, షేక్ నాగులు తదితరులతో పాటు వివిధ గ్రామాలకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు వైఎస్ఆర్

**రాజుపాలెం, సెప్టెంబరు 2 (ప్రభాతవార్త):** దివంగత మాజీ ముఖ్యమంత్రి, ప్రియతమ నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని రాజుపాలెం మండలంలోని రాజుపాలెం గ్రామంతో పాటు పలు గ్రామాల్లో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటాలను ఏర్పాటు చేసి పాలాభిషేకం నిర్వహించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని పలు గ్రామాల్లో ఉదయం నుంచే టెంట్లు ఏర్పాటు చేసి వైఎస్ఆర్ చిత్రపటాల ఎదుట కేక్‌లు కట్ చేసి పిల్లలు, పెద్దలు, వృద్ధులు, వికలాంగులకు కేక్‌లు, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ మాజీ అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి



సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ తేలుగుట్ల రాజేశ్వరి చంద్రమోళి, బాస్ లింగారెడ్డి, వేపూరి శ్రీనివాసరావు, బండి కోటి నాగిరెడ్డి, బాస్ రమణారెడ్డి, నాయకులు షేక్ కమాల్ బాషా, చింతచెట్టు శుభాని, బక్కలి అబ్దుల్, ఉప్పలపాటి షేక్ సాదుల్లా, సమీరా ఈవెంట్ ఆర్గనైజర్ మేనేజర్ సైదా తదితర నాయకులు, మహిళలు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# చేనేత సహకార సంఘాల పై ప్రభుత్వాల నిరక్ష్యం తగదు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సహకార సంఘాల ప్రతినిధులు



**మంగళగిరి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** చేనేత సహకార సంఘాల పట్ల ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిరక్ష్య వైఖరి కారణంగా సహకార రంగం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుని మనుగడ సాగించడమే కష్టంగా మారిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సహకార సంఘాల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ, చేనేత సహకార సంఘాల ప్రతినిధుల సమావేశం బుధవారం మంగళగిరి పట్టణంలోని శ్రీ మార్కండేయ కళ్యాణ మండపంలో నిర్వహించిన చేనేత సహకార సంఘాల ప్రతినిధుల సమావేశంలో సంఘాల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సహకార సంఘాలకు దశాబ్దాలుగా పాలకవర్గ ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. రాజకీయ పదవులకు కాలపరిమితి పూర్తయిన వెంటనే ఎన్నికలు నిర్వహిస్తున్న విధంగానే సహకార సంఘాలకు కూడా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్రవ్యాప్తంగా 1,000కు పైగా ఉన్న చేనేత సహకార సంఘాల్లో సుమారు 300 సంఘాలు ఇప్పటికే మూతపడ్డాయని, మిగిలిన సంఘాలు సైతం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని తెలిపారు.

# ఎస్ఆర్ఎంలో సందడిగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**మంగళగిరి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** నీరుకొండలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీఏపీలో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు బుధవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. యూనివర్సిటీ స్టూడెంట్స్ అఫైర్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో వందలాది మంది విద్యార్థులు,



అధ్యాపకులు, ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్, కిరణ్మయి దంపతులు వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, బృందగానాలు విశేషంగాటఆకట్టుకున్నాయి. "అచ్యుతం... కేశవం... కృష్ణ దామోదరం..." అంటూ విద్యార్థులు ఆలపించిన భక్తిగీతాలకు విశేష స్పందన లభించింది.శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యం ప్రేక్షకులను అబ్బురపరిచింది. సంప్రదాయ వస్త్రధారణ, భక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలతో యూనివర్సిటీ ప్రాంగణం ఆధ్యాత్మిక, సాంస్కృతిక శోభను సంతరించుకుంది.అనంతరం నిర్వహించిన వివిధ సాంస్కృతిక పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అద్భుతమైన ప్రతిభను కనబరిచిన విద్యార్థులను వీసీ ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్, కిరణ్మయి దంపతులు అభినందించారు.తాడేపల్లిలోని ఇస్కాన్ ఆలయం నుంచి విచ్చేసిన కృష్ణ భక్తులు, ప్రభువుల పర్యవేక్షణలో భక్తులకు మహా ప్రసాదం వితరణ చేశారు. భక్తి, సంస్కృతి, ఉత్సాహభరితమైన కార్యక్రమాలతో జన్మాష్టమి వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వినాయక్, స్టూడెంట్స్ అఫైర్స్ విభాగం డైరెక్టర్ రేవతి బాలకృష్ణన్, అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**సత్తెనపల్లి (సెప్టెంబర్ 2, ప్రభాతవార్త):** జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో నిర్వహించారు.వేడుకలను కొండమోడు ఎక్స్ రోడ్డులోని ప్రసిద్ధ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం నుంచి ప్రారంభించారు. పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ బొర్రా వెంకట అప్పారావు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.అనంతరం కొండమోడు ఎక్స్ రోడ్డు నుంచి జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు ద్విచక్ర వాహనాలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జనసేన జెండాలు చేతబూని, పవన్ కళ్యాణ్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తూ ర్యాలీ ధూళిపాలలోని జనసేన పార్టీ కార్యాలయానికి చేరుకుంది.ధూళిపాల జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్‌పై జనసేన యువజన విభాగం అధికారిక లోగోను నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు పార్టీ శ్రేణుల సమక్షంలో తిలకించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో పవన్ కళ్యాణ్ జన్మదిన కేక్‌ను కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు.పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో 2019 సాధారణ ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున సత్తెనపల్లి నియోజకవర్గంలో ధైర్యంగా పోటీ చేసిన అభ్యర్థులను పార్టీ కార్యాలయంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు.పవన్ కళ్యాణ్ సేవా మార్గాన్ని అనుసరిస్తూ జన్మదిన వేడుకలకు విచ్చేసిన అభిమానులు, స్థానిక ప్రజల కోసం భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో జనసేన పార్టీ ముఖ్య నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్ సంస్థపై సమగ్ర దర్యాప్తు చేయాలి

**మంగళగిరి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చేతిలో తాము మోసపోయామని ఆరోపిస్తూ,తమకు రావాల్సిన మెచ్యూరిటీ మొత్తాలను ఇప్పించాలని బాధితులు డిమాండ్ చేశారు.బుధవారం తాడేపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బాధితుల తరఫున నెల్లూరు నుండి వచ్చిన ఏజెంట్లు పి.మధుసూదన రావు, సుభాషిణి, బిల్లా లక్ష్మి దేవి, నాగేంద్ర కుమార్, ప్రసాద్ తదితరులు మాట్లాడారు. విశాఖపట్నానికి చెందిన మళ్లా విజయ్ ప్రసాద్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న సంస్థలో తాము కష్టార్జితాన్ని పెట్టుబడిగా పెట్టామని తెలిపారు. మెచ్యూరిటీ గడువుపూర్తయినప్పటికీ చాలామందికి ఒప్పందాల ప్రకారం రావాల్సిన మొత్తాలు, ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.సంస్థ కార్యకలాపాలు, మెచ్యూరిటీ బకాయిలకు సంబంధించి గతంలో వివిధ రాష్ట్రాల్లో కేసులు నమోదైనట్లు, సంస్థ వ్యవహారాలు కేంద్ర దర్యాప్తు సంస్థల పరిశీలనకు వెళ్లినట్లు తమకుతెలిసిందన్నారు.బెయిల్‌పై విడుదలైన తర్వాత కూడా సంవత్సరాలు గడుస్తున్నా బాధితుల బకాయిలు చెల్లించలేదని ఆరోపించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి సంస్థ వ్యవహారాలపై సమగ్ర, నిష్పాక్షిక దర్యాప్తు చేపట్టాలని కోరారు. సంస్థకు సంబంధించిన ఆస్తుల పూర్తి వివరాలను గుర్తించి, వాటి విక్రయం ద్వారా వచ్చే మొత్తాలను బాధితుల బకాయిల చెల్లింపులకే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బాధితులు పి. మధుసూదన రావు,ఎం.పద్మమ్మ, ఎస్.కె. షరీఫ్, ఎస్. శ్రీనివాసులు, ఈ. సుభాషిణి, బి.లక్ష్మీదేవి, ఎస్.శ్రీనివాసులు, కె. బ్రహ్మయ్య, సిహెచ్. చెన్నకేశవులు,తదితరులు పాల్గొన్నారు.





# ఉద్యోగుల పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## -ఏపీ జేఏసీ సమావేశంలో పలు డిమాండ్లపై తీర్మానాలు

**సత్తెనపల్లి (సెప్టెంబర్ 2, ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏపీ జేఏసీ అధ్యక్షులు ఆలపర్తి విద్యాసాగర్ పిలుపు మేరకు సత్తెనపల్లి తాలూకా ఏపీఎన్జీఓ హోమ్‌లో తాలూకా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై చర్చించి పలు డిమాండ్లతో తీర్మానాలు చేశారు. ఉద్యోగులందరికీ తక్షణమే పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయాలని, తాత్కాలిక భృతి ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్




చేశారు.అలాగే నాలుగు సంవత్సరాల సరెండర్ లీవ్ బకాయిలను విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు, సరైన ప్రమోషన్ ఛానల్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఆర్టీసీ కార్మికుల పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. మిగిలిన పెండింగ్ డిమాండ్లపై కూడా సమావేశంలో చర్చించారు.సమావేశంలో ఆమోదించిన తీర్మానాలను జిల్లా, రాష్ట్ర జేఏసీ అధ్యక్షులకు తెలియజేయాలని నిర్ణయించారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర జేఏసీ కమిటీ నిర్ణయం మేరకు చేపట్టే అన్ని కార్యక్రమాలకు తాలూకా పరిధిలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు తప్పక హాజరై విజయవంతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు.కార్యక్రమంలో సత్తెనపల్లి తాలూకా జేఏసీ అధ్యక్షులు పెండెం మణిరావు, కార్యదర్శి ఎస్. అంబేద్కర్, ఎస్టీయూ నాయకులు పి. వెంకయ్య, పీఆర్టీయూ నాయకులు వాసుబాబు, ఏపీటీఎఫ్ నాయకులు శివరెడ్డి, ఎస్సీ, ఎస్టీ యూనియన్ నాయకులు ఆగస్టస్ బాబు, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు కేబీఆర్‌జే ప్రసాదరావు, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘ నాయకులు బిట్ర కొండలు, కరీముల్లా, సందేపోగు శ్రీనివాసరావు, దేవేంద్ర, అశోక్‌కుమార్, వైద్య ఆరోగ్యశాఖకు చెందిన కోటేశ్వరరావు, రోశయ్య, చందు, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప రాజనీతిజ్ఞుడు,పాలనాదక్షుడు వైఎస్సార్

**గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త :** డాక్టర్ వై.రాజశేఖర్‌రెడ్డి గొప్ప రాజనీతిజ్ఞుడు,పాలనాదక్షుడు,మానవతావాది,ప్రజల మనిషి,పేదల పెన్నిధి అని ధైర్యం,దార్శనికత కలగిన గొప్ప నాయకుడని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో సినీయర్ ఇంజనీర్ ఎన్.సదాశివమ్ మాట్లాడుతూ వైఎస్సార్ అనగానే తెలుగు ఠీవి ఉట్టిపడే తెల్లని పంచెకట్టులో,ఎల్లవేళలా చెరగని చిరుమందహాసంతో తెలుగువారందరికీ గుర్తుకొస్తారన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ వైఎస్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్నంతకాలం అహర్నిశలు ప్రజల కోసం తపించేవారని,వారితో మమేకమై సమాజంలోని అన్ని వర్గాల వారి ఉన్నతిని ఆశించి ఎన్నో పథకాలను అమలు చేశారన్నారు. పేద,బలహీన వర్గాల పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్,ఆరోగ్యశ్రీ,రూ. 2లకే కిలో బియ్యం పథకం లాంటివి వైఎస్సార్ కి మంచిపేరు తెచ్చిపెట్టాయన్నారు.కార్యక్రమంలో విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య,జీవనసంధ్య అధ్యక్షుడు కృష్ణారావు,వెంకటరత్నం లు వైఎస్సార్‌కి ఘనంగా నివాళులర్పించారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**తాడేపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ నాయకుల ఆధ్వర్యంలో



నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో ఏపీఎం ఎస్ఐ డిసి చైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# ఉండవల్లిలో తప్పిన ఘోర ప్రమాదం

**తాడేపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** సాయిబాబా గుడి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పెనుమాక గ్రామానికి చెందిన సోమయ్య తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు...పెనుమాక గ్రామానికి చెందిన సోమయ్య ఉండవల్లిలోని సాయిబాబా గుడి వద్ద నుంచి తన ద్విచక్ర వాహనంపై నివాసానికి బయలుదేరారు...అదే సమయంలో విజయవాడ నుంచి అమరావతి వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు అతివేగంగా వచ్చి ఆయన బైక్‌ను ఢీకొట్టింది...ఈ ఘటనలో ద్విచక్ర వాహనం తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ అదృష్టవశాత్తు సోమయ్యకు ప్రాణాపాయం తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు... ఈ ప్రాంతంలో ఆర్టీసీ బస్సుల అతివేగంపై ప్రయాణికులు స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.బస్సుల వేగానికి అంతులేకపోవడంతో ఇప్పటికే పలువురు అమాయకులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఎన్నో ఉన్నాయని గుర్తుచేస్తున్నారు...ఇన్ని ప్రమాదాలు జరుగుతున్నా ఆర్టీసీ అధికారులు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారని మండిపడుతున్నారు

# చిలకలూరిపేటలో ఘనంగా మహానేత వైఎస్ఆర్ 17వ వర్ధంతి

**చిలకలూరిపేట, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త :** దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి గారి 17వ వర్ధంతిని పురస్కరించుకుని చిలకలూరిపేట నియోజకవర్గంలో మాజీ మంత్రివర్యులు శ్రీమతి విడదల రజిని గారి ఆధ్వర్యంలో ఘనంగా నివాళుల



కార్యక్రమాలు నిర్వహించారు.ముందుగా మాజీ మంత్రి శ్రీమతి విడదల రజిని గారి నివాసం వద్ద వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఉన్న వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.తదనంతరం గుర్రలచావిడి, తూర్పు మాలపల్లి, సుభానీ నగర్, పురుషోత్తమపట్నం అడ్డరోడ్డు, సుగాలి కాలనీలలో ఏర్పాటు చేసిన వైయస్ఆర్ విగ్రహాలకు విడదల రజిని గారు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మహానేత వైయస్ఆర్ అందించిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి, మహిళలు, విద్యార్థులు, అణగారిన వర్గాల సంక్షేమం కోసం వైయస్ఆర్ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల కోసం జీవించిన మహానేత వైయస్ఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.అనంతరం ప్రశాంతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహానేత వైయస్ఆర్ సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ పేదలకు, నిరుపేదలకు అండగా నిలవడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో చిలకలూరిపేట నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేత వైయస్ఆర్‌కు ఘన నివాళులు అర్పించారు

# పేట బైపాస్ వద్ద మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం

## సీఎం లోకేశ్ నినాదాలతో హోరెత్తిన పరిసరాలు - కార్యకర్తలకు అభివాదం చేస్తూ నూతనోత్సాహం నింపిన మంత్రి

**చిలకలూరిపేట, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త :** చిలకలూరిపేట:రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్‌కు చిలకలూరిపేట బైపాస్ వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు, అభిమానులు అపూర్వ రీతిలో ఘన స్వాగతం పలికారు.నరసరావుపేట పర్యటన నిమిత్తం జాతీయ రహదారి మీదుగా వెళ్తున్న మంత్రి కాన్వాయ్ పట్టణ బైపాస్ వద్దకు చేరుకోగానే పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘనంగా ఎదురెళ్లారు. ఈ సందర్భంగా అభిమానులు, కార్యకర్తలు "సీఎం లోకేష్.. సీఎం లోకేష్" అంటూ నినదించడంతో ఆ ప్రాంతమంతా ఒక్కసారిగా మార్మోగింది. కార్యకర్తల ఉత్సాహాన్ని గమనించిన మంత్రి లోకేష్, కారు పైకి వచ్చి అందరికీ రెండు చేతులెత్తి అభివాదం చేస్తూ ఆప్యాయంగా పలకరించారు.నాయకులు, కార్యకర్తల్లో పూర్తి ఉత్సాహం నింపుతూ ఆయన అక్కడి నుంచి నరసరావుపేట కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు.



ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ప్రముఖులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వం తగిన ప్రోత్సాహం ఇస్తే మరిన్ని క్యాంపులు నిర్వహిస్తాం

## రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు ఆదర్శ్

**చిలకలూరిపేట, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త :** రోటరీ క్లబ్ అఫ్ గుంటూరు ఆదర్శ్ వారి ఆధ్వర్యంలో మంగళవారం మా ఇఎన్‌టి హాస్పిటల్, హైదరాబాద్ వారి సహకారంతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్,మారుతినగర్ నందు ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు ముక్కు, చెవి, గొంతు వ్యాధుల నివారణకు వైద్య శిబిరం నిర్వహించడమైనది. ఈ క్యాంపు ను గుంటూరు జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ శ్రీమతి రీ. విజయలక్ష్మి ప్రారంభిస్తూ రోటరీ, ప్రభుత్వం కలసి ఇటువంటి క్యాంపులు చేయడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తు లో మరిన్ని క్యాంపులు చేయాలని అందుకు తమ సహకారం ఉంటుందన్నారు.క్లబ్ అధ్యక్షురాలు అన్నే శివకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం తగిన ప్రోత్సాహం ఇస్తే మరిన్ని క్యాంపులు చేస్తామన్నారు. హైదరాబాద్ నుండి వచ్చిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు.167 మంది పిల్లలు రకరాల ఆరోగ్య సమస్యలతో వచ్చినవాళ్ళల్లో ముఖ్యంగా వినికిడి సమస్యలతో అయిదు గురిని గుర్తించామని అందులో ఒకరికి వినికిడి పూర్తి లోపం వుంది. ఆపరేషన్ ఉచితంగా చేస్తామని తెలియచేసారు.ఈ క్యాంపులో సుజాత, మారుతీ నగర్ డాక్టర్ వి కృష్ణ సుజిత్,సూపర్వైజర్ శ్రీదేవి, ఆషా వర్కర్లు, అంగన్వాడీ టీచర్స్ తివిలీ నర్సులు తగిన సహకారం అందించారు.లీతితి నివిగి హాస్పిటల్ నుండి డాక్టర్



హర్షిల్, ఆడియోలోజిస్ట్ నరేష్, మధుకర్, అఖిల్ తదితరులు వైద్య సేవలు అందించారు.క్లబ్ కార్యదర్శి జవ్వాది జయశ్రీ, కోశాధికారి విజయ వెంకటలక్ష్మి, సభ్యులు అశోక, సునీత, నందిపాటి వాణి క్యాంపు అవసరాలను పర్యవేక్షించారు. పది లక్షల రూపాయల విలువైన కోక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ ఒకరికి అవసరమైనది. అది ఉచితంగా చేయడానికి రోటరీ మా ఇఎన్‌టి హాస్పిటల్ ముందుకు వచ్చాయి.

# పవన్ కళ్యాణ్ ఆశయ సాధనే యువతకు నిజమైన స్ఫూర్తి

**చిలకలూరిపేట, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త :** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం అభిమానులకు, జనసైనికులకు నిజమైన పండుగ రోజని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కోకన్వీనర్ పెంటేల బాలాజి పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని యువత ప్రజాసేవలో ముందడుగు వేయడానికి ఇదే సరైన తరుణమని ఆయన పిలుపునిచ్చారు.బుధవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని పెంటేల బాలాజి ఆధ్వర్యంలో పట్టణంలో వేడుకలు అంబరాన్నంటాయి. పెంటేల బాలాజి కార్యాలయం వద్ద ప్రారంభమైన భారీ బైక్ ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగింది. పార్టీ శ్రేణులు, అభిమానులు, జనసైనికులు భారీ సంఖ్యలో పాల్గొని పవన్ కళ్యాణ్‌కు అనుకూలంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.



ఈ సందర్భంగా పట్టణంలోని పలు కూడళ్లలో జనసైనికులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌లను పెంటేల బాలాజి కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

**ఏపీ గ్రీన్ కమిటీ ఛైర్మన్ నాగబాబు కు ఘన స్వాగతం**

ఏపీ గ్రీన్ కమిటీ ఛైర్మన్ నాగబాబు చిలకలూరిపేటకు వచ్చిన సందర్భంగా జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కోకన్వీనర్ పెంటేల బాలాజి ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. భారీ ర్యాలీగా వెళ్లి జనసైనికులు అపూర్వ స్వాగతం పలికారు. పూలమాలలు వేసి, బాణాసంచా కాల్చి సందడి చేశారు. అనంతరం పట్టణంలోని ఆర్‌వీఎస్‌సీవీఎస్ హైస్కూల్లో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో బాలాజి పాల్గొన్నారు.

**రేపటి తరం భవిష్యత్తు కోసం పవన్‌కళ్యాణ్**

అనంతరం జరిగిన సభలో పెంటేల బాలాజి మాట్లాడుతూ.. సమాజ మార్పు కోసం, రేపటి తరం భవిష్యత్తు కోసం నిస్వార్థంగా పోరాడిన ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. ఓటమి ఎదురైనా మొక్కవోని ధైర్యంతో నిలబడి, ఈ రోజు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ యువతకు ఆదర్శంగా నిలిచారన్నారు. కేవలం వేడుకలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాల ద్వారా ప్రజలకు అండగా నిలవడమే జనసేనాని ఇచ్చే నిజమైన కానుకని స్పష్టం చేశారు.రాబోయే రోజుల్లో మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు, ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటానని , ఏ కష్టం వచ్చినా కలిసి పోరాడదాం, కలిసి ముందుకు సాగుదామని బాలాజి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో విద్య ప్రయోజనాలు నైతికతలపై సెమినార్

**చిలకలూరిపేట, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త :** గుంటూరులోని ఏటుకూరు రోడ్డులో గల మలినేని ఇంజనీరింగ్ ఉమెన్స్ కళాశాలలో బుధవారం మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ కోర్సులో చేరిన సుమారు 700 మంది విద్యార్థినిలకు ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో విద్య ప్రయోజనాలు నైతికతలపై సెమినార్ జరిగింది. ఈ సెమినార్ లో ఇన్నర్ వీల్ అధ్యక్షురాలు తోటకూర రామ సీత మాట్లాడుతూ విద్యార్థులు తమ బాధ్యతలు మరువకూడదని, నైతిక ప్రవర్తనతో తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, విద్యనే ప్రధాన లక్ష్యంగా ఎంచుకొని ఉన్నత స్థితికి ఎదగాలని, సమాజంలో గౌరవప్రదమైన స్థానమును పొందాలని అన్నారు. ఖిఖిస్వాతంత్రోద్యమంలో రక్తం చిందించిన విప్లవ వీరులుఖిఖిఅను అంశంపై తోటకూర వెంకటనారాయణ చే విద్యార్థినిలకు అవగాహన సదస్సు జరిగింది. దేశ స్వాతంత్రం కోసం రక్తం చిందించిన విప్లవ వీరుల ప్రాణ త్యాగం మనం మర్చిపోకూడదని ఆయన అన్నారు. వారి ప్రాణత్యాగంతో సాధించిన ప్రజాస్వామ్యాన్ని మనం పరిరక్షించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు తోటకూర రామ సీత, రిటైర్డ్ ప్రిన్సిపాల్ తోటకూర వెంకటనారాయణ,శ్రీహర్ష, రిటైర్డ్ లెక్చరర్ నాగులపాటి చంద్రశేఖర రావు, రొటేరియన్ ఆళ్ళ వేమన రెడ్డి,మలినేని ఉమెన్స్ కళాశాల చైర్మన్ మలినేని పెరుమాళ్, అధ్యాపకులు కిషోర్,రామాంజనేయులు, హరి, ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంజనీరింగ్ విద్యార్థి అదృశ్యం

## మంచినీళ్ల చెరువు కట్టపై బ్యాగు, చెప్పులు లభ్యం.. తీవ్ర ఆందోళనలో తల్లిదండ్రులు.. గాలింపు చర్యలు ముమ్మరం



**చిలకలూరిపేట, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త :** స్థానిక మంచినీళ్ల చెరువు వద్ద ఓ ఇంజనీరింగ్ విద్యార్థి అదృశ్యమైన ఘటన పట్టణంలో తీవ్ర కలకలం రేపింది.ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం పల్లెమల్లి గ్రామానికి చెందిన గంపినేని అభిలాష్ (21), గుంటూరులోని ఓ ప్రైవేట్ కళాశాలలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువు తున్నాడు. చిలకలూరిపేట ఎన్టీఆర్ నగర్‌లో గది అద్దెకు తీసుకుని నివాసముంటున్న అభిలాష్, నాలుగు రోజుల క్రితం బంధువుల శుభకార్యానికి వెళ్లి వచ్చిన తర్వాత అకస్మాత్తుగా కనిపించకుండా పోయాడు.ఈ క్రమంలో బుధవారం ఉదయం చెరువు వద్ద విధులకు వెళ్లిన మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి గట్టుపై అనుమానాస్పదంగా ఒక బ్యాగు, చెప్పులు కనిపించాయి. ఆ బ్యాగును పరిశీలించగా అందులో పుస్తకాలు, అభిలాష్‌కు సంబంధించిన ఆధార్ కార్డు లభ్యమయ్యాయి. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది స్థానిక పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక ఆధారాలు సేకరించారు. అభిలాష్ చెరువులో దూకి ఉంటాడనే అనుమానంతో గజఈతగాళ్లను రంగంలోకి దించి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. చేతికందిన కుమారుడి ఆచూకీ తెలియకపోవడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరవుతున్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని, ఇది ప్రమాదవశాత్తు జరిగిందా లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. చెరువు పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజీలను సైతం పరిశీలిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# 6వ సౌత్ జోన్ నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో సత్తా చాటిన మోడ్రన్ స్టెల్లార్ విద్యార్థులు

**చిలకలూరిపేట, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త :** తెలంగాణ ఫ్లయింగ్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 298 2026 నుండి 3082026 వరకు జరిగిన 6వ సౌత్ జోన్ నేషనల్ ఛాంపియన్షిప్ కు 5 రాష్ట్రాలు పాల్గొనగా ,ఆంధ్రప్రదేశ్ టీం సబ్ జూనియర్ విభాగంలో మొదటి స్థానం (గోల్డ్ మెడల్)మరియు జూనియర్ విభాగంలో ద్వితీయ స్థానం (సిల్వర్ మెడల్) సాధించారు. విజయం సాధించిన సబ్ జూనియర్ విభాగంలో చిలకలూరి పేటకు చెందిన మోడ్రన్ స్టెల్లార్ విద్యార్థులు తి. అభినయ శ్రావణ్ (7వ తరగతి) దీ. యస్వంత్ (8వ తరగతి). మోహిత్ సాయి (8వ తరగతి) ఆంధ్రప్రదేశ్ జట్టుకు విజయం సాధించడానికి కృషి చేశారు మరియు జూనియర్స్ విభాగంలో . దేవ హర్షిత్ (10వ తరగతి),తీ. వరుణ్ సాయి (9వ తరగతి) ఆంధ్రప్రదేశ్ జూనియర్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు. విద్యార్థుల విజయం పట్ల మోడ్రన్ విద్యాసంస్థల అధినేత చేబ్రోలు మహేష్ , డైరెక్టర్ ప్రత్యూష ,ప్రిన్సిపల్ తీ.విజయలక్ష్మి ప్రసూన, పి ఈ టి గీ. నవీన్ ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు




# నాగబాబును మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నేత మండలనేని చరణ్ తేజ

**చిలకలూరిపేట, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త :** చిలకలూరిపేట పట్టణంలోని ఆర్వీఎస్ సీవీఎస్ హైస్కూల్‌లో నిర్వహించిన హరితవనం కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హరిత కార్య నిర్వహణ ఛైర్మన్, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు ముఖ్య అతిథిగా



పాల్గొని పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు నివాసానికి విచ్చేసిన నాగబాబును నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మండలనేని చరణ్ తేజ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కొణిదెల నాగబాబుతో మండలనేని చరణ్ తేజ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న హరిత కార్యక్రమాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో జనసేన శ్రేణులు చురుగ్గా పాల్గొనాలని నాగబాబు సూచించగా, నియోజకవర్గంలో పచ్చదనం పెంపునకు, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని చరణ్ తేజ తెలిపారు.

# రాజన్న అడుగుజాడల్లో నడుద్దాం రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేద్దాం

**-చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ.**

**చిలకలూరిపేట, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త :** రాజన్న చిరకాల వాంఛ, చిట్ట చివరి కోరిక అయిన రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడం రాజన్న ముద్దుబిడ్డ షర్మిలమ్మ ను తొలి మహిళా ముఖ్యమంత్రిగా చూడటమే లక్ష్యంగా పనిచేయడమే వై. యస్ రాజశేఖర్ రెడ్డి కి మన మర్పించే నిజమైన ఘనమైన నివాళి అవుతుందని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 17 వర్ధంతి కార్యక్రమం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ప్రసన్న అధ్యక్షతన చిలకలూరిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగింది.



రాజన్నకు రాజకీయ ఔన్నత్యాన్నిచ్చిన గాంధీ నెహ్రూ కుటుంబాన్ని అమితంగా ప్రేమించే రాజన్న రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే జీవిత లక్ష్యం అని ప్రకటించి నిజాయితీని చాటుకున్న నేతగా చరిత్ర పుటల కెక్కారని అన్నారు. రాజన్న ఆశయ సాధన తన లక్ష్యంగా ఎంచుకొని షర్మిలమ్మ కాంగ్రెస్ జెండా పట్టుకుని రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసి తీరుతామని ప్రతిజ్ఞ చేయడం ద్వారా నిజమైన రాజకీయ వారసురాలయ్యారని అన్నారు. వై. యస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా పార్టీ కార్యాలయంలో ని వైయస్సార్ చిత్రపటానికి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ప్రసన్న రాష్ట్ర కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఉప్పుటూరి అనిల్ కుమార్ పల్నాడు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రెడ్డెం నర్సిరెడ్డిలు పూలమాలలు వేయగా భాస్కర్ సెంటర్లోని వైయస్సార్, సోమేపల్లి విగ్రహాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు చే రెడ్డి శ్రీరామ్ రెడ్డి, కోవూరి శ్రీధర్, షేక్ కరిమూన్ అద్దంకి అనిల్ కుమార్ విశ్రాంత ఉపాధ్యాయులు అజయ్ కుమార్ పూలమాలలు వేసి ఘన

# పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా 137వ సారి అన్నప్రసాద వితరణ

**సత్తెనపల్లి (సెప్టెంబర్ 2, ప్రభాతవార్త):** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని సత్తెనపల్లి పట్టణంలోని శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం మెట్ల వద్ద డొక్కా సీతమ్మ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని 137వ సారి నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం 12.30 గంటలకు జనసేన నాయకుడు, కార్యక్రమ నిర్వాహకుడు అప్పాపురపు నరేంద్ర




ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది నిరుపేదలకు ఉచితంగా భోజనం పంపిణీ చేశారు. అనంతరం పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. దాతల సహకారంతో డొక్కా సీతమ్మ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్న అప్పాపురపు నరేంద్ర సేవలను పలువురు అభినందించారు. నిరుపేదలకు నిరంతరం ఉచితంగా ఆహారం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించదలచిన దాతలు 9059447414 నంబర్‌లో సంప్రదించాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో అప్పాపురపు సూర్యకుమారి, కట్టమూరి అప్పారావు, టీఎన్ఆర్ తొమ్మాండ్రు నాగేశ్వరావు, వేమా ప్రసాద్, వనమా నాగేశ్వరావు, శిఖ కొలనునాళం అప్పారావు, నాళం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద ఘటన పై సమగ్ర రోడ్డు సర్వే

**చిలకలూరిపేట, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త :** జరిగిన రోడ్డు ప్రమాద ఘటన పై సమగ్ర రోడ్డు సర్వే జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీ బి.సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు రవాణా, నేషనల్ హైవే అథారిటీ మరియు స్థానిక పోలీసు వారితో కలిసి ప్రమాదము జరిగిన స్థలాన్ని అధ్యయనం చేసినాము. ఇలాంటి ప్రమాదములు జరుగుచున్న కూడళ్ళలో వివిధ ప్రభుత్వ శాఖల వారు తీసుకొనవలసిన జాగ్రత్తలు మరియు చర్యల గురించి, ప్రధాన కూడళ్ళలో పోలీస్ సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయడం గురించి సమగ్రంగా చర్చించి సమగ్ర నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపించడం జరిగింది.ఈ కార్యక్రమములో స్థానిక మోటార్ వాహనముల అధికారి, వి.గోపాల్, విబీతి। టెక్నికల్ మేనేజర్ వెంకటేశ్వర్లు, విబీతి। రెసిడెన్సియల్ ఇంజనీర్ ప్రసాద్, విబీతి। అసిస్టెంట్ ఇంజనీర్ అశోక్, చిలకలురిపేట్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ హాజరతయ్య పాల్గొన్నారు.



# శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో గోశాల ఏర్పాటు

**చిలకలూరిపేట, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త :** చిలకలూరిపేట చిలకలూరిపేట పట్టణం జాతీయ రహదారి చిన్న పసుమర్రు ఒగేరుకు దక్షిణాన వున్నా అయ్యప్ప స్వామి దేవస్థానంలో



నూతనంగా నిర్మించిన గోశాలను బింగి మల్లికార్జున రావు ఆలయ కమిటీ చైర్మన్ వెలంపల్లి రవిశంకర్ తో కలసి ప్రారంభించారుఅనంతరం అన్నప్రసాద వితరణ ప్రారంభించారు కార్యక్రమం లో చిలకల రామలింగేశ్వర రావు తవ్వాచలపతి రావు తవ్వా నాగ మల్లేశ్వర రావు నాగబైరు జగన్ మోహన్ రావు కమ్మిలి శివరామ కృష్ణ వేదపండితులు శనగవరపు కిరణ్ వింజనంపాటి సాయి హనుమంత చార్యులు రామదుగు సాయి ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు

# విద్యా భవన్ వద్ద ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నిరసన

## -ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ రద్దు చేయాలి -ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి

**మంగళగిరి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళగిరి ఆత్మకూరులోని ఖివిద్యాభవన్‌ఖి ఎదుట ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు నిరవధిక ధర్నా నిర్వహించారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ఖిటెట్‌ఖి పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని, వివిధ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల అర్హత పరీక్ష (టెట్)కు సంబంధించిన నిబంధనలను జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి (విదిగిని) 2010లో ప్రవేశపెట్టిందన్నారు. మొదట్లో 1 నుండి 8 తరగతులు బోధించే వారికే పరిమితమైన ఈ నిబంధనను, జాతీయ విద్యావిధానం2020కు అనుగుణంగా 12వ తరగతి వరకు విస్తరించారన్నారు. 2011 కంటే ముందు నియమితులై సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పాస్ కావాలనే నిబంధన ఏదీ లేదని, సుప్రీంకోర్టు తీర్పులను తప్పుగా అన్వయిస్తూ ఇన్ సర్వీస్ టీచర్లపై ఈ పరీక్షను బలవంతంగా రుద్దుతున్నారని ఆరోపించారు. ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ గతంలో ప్రజాప్రతినిధులకు మెమోరాండంలు సమర్పించిందని గుర్తు చేశారు. కొందరు పార్లమెంటు సభ్యులు లోక్‌సభలో ఈ సమస్యను లేవనెత్తగా, దీనిపై పరిశీలిస్తామని విద్యాశాఖ మంత్రి ప్రకటించారు. అలాగే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాకు విద్యావేత్తలు, వివిధ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.ఇన్ సర్వీస్ టీచర్లకు ప్రత్యేకంగా టెట్ నిర్వహించాలని, ఆఫ్‌లైన్‌లో నిర్వహించి మార్కులను తగ్గించాలని ఏపీటీఎఫ్ విద్యాశాఖకు విజ్ఞప్తి చేయగా, ప్రత్యేక టెట్ నిర్వహిస్తామని హామీ లభించిందని, కానీ ఇటీవల విడుదలైన ప్రత్యేక టెట్ నోటిఫికేషన్ ఎటువంటి మార్పులు లేకుండా పాత నిబంధనలతోనే రావడం వల్ల ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయారు. తమిళనాడు ప్రభుత్వం తరహాలోనే మన రాష్ట్రంలో కూడా ఇన్ సర్వీస్ వారిని టెట్ నుండి మినహాయిస్తూ శాసనసభలో తీర్మానం చేయాలని ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని, పాస్ మార్కులను 40 శాతానికి తగ్గించి ఆఫ్‌లైన్ విధానంలో పరీక్ష పెట్టాలని, మ్యాథ్స్, సైన్స్ బోధించే వారికి వారి సబ్జెక్టుల్లోనే పరీక్ష నిర్వహించాలనే ప్రధాన డిమాండ్లతో ఈ నిరసన నిర్వహించారు. రాష్ట్రవిద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించి తమ డిమాండ్లను నెరవేర్చాలని, లేనిపక్షంలో విజయవాడలో పెద్ద ఎత్తున ధర్నాకు దిగుతామని ఏపీటీఎఫ్ నాయకులు తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ లింగారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యామసుందర్ రెడ్డి, అశోక్ కుమార్, ఈవి రామారావు, ఎం.అనిత, పి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శులు మక్కెన శ్రీనివాసరావు, ఎన్ రవికుమార్, పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాదరావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు వి.రాధిక, కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివరావు, రాష్ట్ర పూర్వ కార్యదర్శి రఘుబాబు, మరియు ఐ వి సారధి తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**సత్తెనపల్లి (సెప్టెంబర్ 2, ప్రభాతవార్త):** పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.అనంతరం అమరావతి బస్టాండ్ సమీపంలోని లైబ్రరీ ఎదురుగా ఉన్న డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సత్తెనపల్లి పట్టణ అధ్యక్షుడు దాసరి జ్ఞానరాజుపాల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదంశెట్టి వేదాద్రి మాట్లాడుతూ.. డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళల సంక్షేమానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.కార్యక్రమంలో కొత్త లక్ష్మయ్య, కూరపాటి సంబశివరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### లండన్ స్క్వాష్ క్లాసిక్: ప్రీక్వార్టర్స్‌లోకి

# అనాహత్, రామిత్

**లండన్:** భారత ఆటగాళ్లు అనాహత్ సింగ్, రమిత్ టాండన్‌లు తమ లండన్ స్క్వాష్ క్లాసిక్ ప్రచారాన్ని విజయవంతంగా ప్రారంభించారు. పీఎస్ఏ గోల్డ్ టోర్నమెంట్‌లో వరుస గేమ్‌లలో విజయం సాధించి ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోగా, వీర్ చోత్రాని బుధవారం జరిగిన తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాడు. మహిళల ప్రపంచ ర్యాంకింగ్‌లో 20వ స్థానంలో ఉన్న, ప్రస్తుత జూనియర్ ప్రపంచ ఛాంపియన్ అనాహత్ ఆధిపత్య ప్రదర్శన కనబరిచింది. ప్రపంచ ర్యాంకింగ్‌లో 30వ స్థానంలో ఉన్న ఈజిప్ట్ క్రీడాకారిణి మెట్వాలీని 11-3, 11-2 తేడాతో ఓడించడానికి ఆమెకు కేవలం 11 నిమిషాలు మాత్రమే పట్టింది. అనాహత్ ప్రారంభం నుండే ఆటపై పట్టు సాధించి, మెట్వాలీకి ఏ మాత్రం అవకశం ఇవ్వలేదు.

మొతటి గేమ్‌ను వేగంగా గెలుచుకున్న అనాహత్ రెండో గేమ్‌లో కూడా అంతే ఆధిపత్యం ప్రదర్శించి తదుపరి రౌండ్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. ఇక పురుషుల విభాగంలో






ప్రపంచ 42వ ర్యామిత్ టాండన్ కూడా ఒక్క గేమ్ కూడా కోల్పోకుండా ముందంజ వేశాడు. 20 నిముషాల పాటు జరిగిన తొలి రౌండ్ పోరులో ఖతార్ కు చెందిన అబ్దుల్లా అల్-తమీమిని 11-6, 11-7 తేడాతో ఓడించాడు. రెండు గేమ్‌లలోనూ ఆధిపత్యం కొనసాగించిన టాండన్, ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకున్నాడు. అయితే, ప్రపంచ 38వ ర్యాంకర్ వీర్ చోత్రానీకి నిరాశ ఎదురైంది. హోరా హోరీగా జరిగిన స్ట్రెయిట్‌గేమ్ పోరులో స్విట్జర్లాండ్‌కు చెందిన యానిక్ విల్హెల్మీ చేతిలో అతను స్వల్పతేడాతో ఓడిపోయాడు. ప్రపంచ ర్యాంకింగ్‌లో 34వస్థానంలో ఉన్న విల్హెల్మి, రెండు గేమ్‌లను కూడా 11-9 అనే ఒకే విధమైన తేడాతో గెలుచుకుని, చోత్రాని కెరీర్‌కు అకాల ముగింపు పలికాడు.

## చైనా మాస్టర్స్‌లో శ్రీకాంత్ ముందంజ

**షెన్‌జెన్ (చైనా):** చైనా మాస్టర్స్ 2026లో భారత్ క్రీడాకారులు కిదాంబి శ్రీకాంత్ రౌండ్ 16కి చేరుకోగా, ఓటమితో లక్ష్యసేన్ టోర్నీ నుండి నిష్క్రమించాడు. ప్రపంచ మాజీ నంబర్ 1 కిదాంబి శ్రీకాంత్, బుధవారం చైనాలోని షెన్‌జెన్‌లో జరుగుతున్న టోర్నమెంట్ మొదటి రౌండ్‌లో ప్రపంచ నంబర్ 21 చి యు జెన్‌ను 21-16, 21-15 తేడాతో వరుస గేమ్‌లలో ఓడించి, బిడబ్ల్యూఎఫ్




వరల్డ్ టూర్‌లో తన మొదటి విజయాన్ని నమోదు చేసుకున్నాడు. ఇక భారత షట్లర్ లక్ష్యసేన్‌పై 21-14, 21-17 తేడాతో సునాయాసంగా స్ట్రెయిట్ గేమ్స్‌లో విజయం సాధించి విక్టర్ రెండో రౌండ్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకున్నాడు. మరోవైపు, భారత అగ్రశ్రేణి పురుషుల డబుల్స్ జోడీ సత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టిలు మలేషియాకు చెందిన ఆరిఫ్‌కాంగ్‌పై 21-11, 21-16 తేడాతో విజయం సాధించి తదుపరి రౌండ్‌కు దూసుకెళ్లారు. మహిళల సింగిల్స్‌లో, తన్వి శర్మ కూడా డెన్మార్క్‌కు చెందిన అమలీ షుల్జ్‌ను 21-16, 21-17 తేడాతో ఓడించి ఘన విజయంతో ప్రారంభించింది. అయితే, దేవికా సిహాగ్ బల్గేరియాకు చెందిన కలోయానా నల్బంటోవా చేతిలో 18-21, 15-21 తేడాతో ఓటమి పాలైంది. మిక్స్‌డ్ డబుల్స్‌లో, భారత జంట ధ్రువ్ కపిల, తనిషా క్రాస్టోలు యువ థాయ్ జంట టోన్‌రుగ్ సేహోంగ్, టోన్‌కిడ్ సేహోంగ్‌లపై 21-8, 21-9 తేడాతో ఆధిపత్యం చెలాయించి విజయం సాధించారు. మరో మిక్స్‌డ్ డబుల్స్ జంట రుత్విక గద్దె, రోహన్ కపూర్‌లు చైనీస్ తైపీ జంట గువాన్ జున్ వు, లీ చియా సిన్‌ల చేతిలో 16-21, 18-21 తేడాతో ఓడిపోయి మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించారు.

ఆట



### టెస్టు ర్యాంకింగ్స్‌లో..

## గిల్, బుమ్రాకు

# షాక్

### అత్యుత్తమ ర్యాంక్‌లో రిషబ్ పంత్

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) తాజాగా విడుదల చేసిన టెస్టు ర్యాంకింగ్స్‌లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. టీమిండియా ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా వరుసగా రెండో వారం కూడా ఒక స్థానాన్ని కోల్పోయాడు. గత మూడు టెస్టు మ్యాచ్‌లకు దూరంగా ఉండటంతో బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో బుమ్రా మూడో స్థానానికి పడిపోయాడు. న్యూజిలాండ్ పేసర్ మ్యాట్ హెన్రీ బుమ్రాను అధిగమించి రెండో స్థానానికి చేరుకున్నాడు. ఇక శ్రీలంకతో జరిగిన టెస్టు సిరీస్‌లో రాణించలేకపోయిన టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ర్యాంకింగ్స్‌లో ప్రతికూల ఫలితాన్ని ఎదుర్కొన్నాడు. సిరీస్‌లోని మూడు ఇన్నింగ్స్‌ల్లో కలిపి కేవలం 74 పరుగులు మాత్రమే సాధించడంతో గిల్ రెండు స్థానాలు దిగజారి తొమ్మిదో ర్యాంక్‌కు పడిపోయాడు. ప్రస్తుతం టెస్టు బ్యాటింగ్ విభాగంలో ఏడో స్థానంలో ఉన్న వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ మాత్రమే భారత్ నుంచి అత్యుత్తమ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. అలాగే పాకిస్థాన్‌తో జరిగిన రెండో టెస్టులో ఇంగ్లాండ్ పేసర్ ఆలీ రాబిన్సన్ సంచలన బౌలింగ్‌తో ఆ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించడంతో బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో నేరుగా ఐదో స్థానానికి చేరుకున్నాడు. భారత్‌పై టెస్టు విజయంలో కీలక పాత్ర పోషించిన శ్రీలంక ఆటగాడు సోనాల్ దినుషా బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఏకంగా 29 స్థానాలు ఎగబాకి 25వ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నాడు. బ్యాటింగ్ విభాగంలో హ్యారీ బ్రూక్ నంబర్1 స్థానంలో కొనసాగుతుండగా, జో రూట్ ఒక స్థానం కోల్పోయి మూడో స్థానానికి పడిపోయాడు.

# రోహిత్ శర్మ ఎంట్రీ, హార్దిక్ ఔట్

### ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా తిలక్












**న్యూఢిల్లీ:** వచ్చే ఐపీఎల్ టోర్నీలో ముంబై ఇండియన్స్ జట్టు సత్తా చాటేలా ప్రణాళికలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కెప్టెన్సీ బాధ్యతల నుంచి హార్దిక్ పాండ్యాను తప్పించి కొత్తవారికి అవకాశం కల్పించేలా చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో తిలక్ వర్మ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఐపీఎల్ టోర్నీలో ముంబై ఇండియన్స్ జట్టు వరుస వైఫల్యాలతో ఇప్పటికే తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. హార్దిక్ పాండ్య సారథ్యంలో ఆ జట్టు ఘోరంగా వైఫల్యం చెందింది. అయితే, వచ్చే ఐపీఎల్ టోర్నీ నాటికి ముంబై ఇండియన్స్ జట్టును బలోపేతం చేసే దిశగా ఫ్రాంచైజీ చర్యలు చేపట్టింది.

కెప్టెన్‌గా కొత్తవారిని ఎంపిక చేసేందుకు ముంబయి కసరత్తు చేస్తోందని సమాచారం. ఈ క్రమంలో కెప్టెన్సీ బాధ్యతల నుంచి హార్దిక్ పాండ్యాను తప్పించి కొత్తవారికి అవకాశం కల్పించేలా చర్చలు జరుగుతున్నాయి. ఇదే సమయంలో జట్టు నాయకుడి రేస్‌లో తిలక్ వర్మ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆ బాధ్యతలను రోహిత్ శర్మ తీసుకున్నట్లు తెలుస్తోంది. కొత్త కెప్టెన్ ఎంపికలో రోహిత్ కీలక పాత్ర పోషిస్తున్నారని, ఈ క్రమంలో అతను రెండు పేర్లను జట్టు యాజమాన్యంకు సూచించినట్లు సమాచారం. అందులో సీనియర్ ప్లేయర్ జస్ప్రీత్ బుమ్రా, యువ ఆటగాడు తిలక్ వర్మ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, బుమ్రా కంటే తిలక్ వర్మవైపు జట్టు యాజమాన్యం మొగ్గు చూపుతున్నట్లు వెల్లడైంది. జట్టు దీర్ఘకాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తిలక్ వర్మకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తేనే బాగుంటుందని రోహిత్ శర్మతో పాటు, జట్టు యాజమాన్యం సైతం భావిస్తున్నట్లు క్రికెట్ వర్గాల్లో చర్చ జరుగుతుంది. దీంతో రాబోయే ఐపీఎల్ టోర్నీలో ముంబై ఇండియన్స్ కెప్టెన్ గా తిలక్ వర్మ బాధ్యతలు చేపట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి. మరోవైపు హార్దిక్ పాండ్యా ట్రేడ్ విషయంలో ముంబై ఇండియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ తో చర్చలు జరిపడం విశేషం. ఆ చర్చల్లో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ను డీల్‌లో భాగంగా తీసుకునే ప్రతిపాదన వచ్చినట్లు తెలుస్తోంది. అయితే గ్రీన్ వర్క్‌లోడ్‌పై ఆందోళనల కారణంగా ముంబై ఆ ప్రతిపాదనపై ఆసక్తి చూపలేదని నివేదికలు పేర్కొంటున్నాయి. దీంతో హార్దిక్‌ను ట్రేడ్ చేయకుండా ఆటగాడిగా జట్టులో కొనసాగించి, కెప్టెన్సీ మరొకరికి అప్పగించాలని ముంబయి ఫ్రాంచైజీ భావిస్తున్నట్లు చర్చ సాగుతోంది.

### యుఎస్ ఓపెన్: రెండో రౌండ్‌కు

# కోకో గౌఫ్, మిర్రా ఆండ్రీవా



**న్యూయార్క్:** యుఎస్ ఓపెన్‌లో కోకో గౌఫ్, మిర్రా ఆండ్రీవా రెండో రౌండ్‌కు చేరుకున్నారు. నాలుగో సీడ్ కోకో గాఫ్, పట్టుదల గల టర్కీ క్రీడాకారిణి జెనెప్ సోన్మెజ్‌పై 6-3, 6-4 తేడాతో సునాయాసంగా విజయం సాధించి, రెండో రౌండ్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకుని తన యూఎస్ ఓపెన్ ప్రయాణాన్ని ప్రారంభించింది. తన ఎనిమిదవ యూఎస్ ఓపెన్ మెయిన్ డ్రాలో పోటీ పడుతున్న 22 ఏళ్ల అమెరికన్ క్రీడాకారిణి, అద్భుతమైన ఫామ్‌తో ఈ టోర్నమెంట్‌లోకి అగ్రశ్రేణి పోటీదారులలో ఒకరిగా ప్రవేశించింది. ఈ టోర్నమెంట్‌లో సోన్మెజ్‌పై గౌఫ్ అద్భుతంగా ప్రారంభించింది, తన తొలి సర్వీస్ గేమ్‌లోనే రెండు ఏస్‌లు, ఒక సర్వీస్ విన్నర్‌ను సాధించింది. ఆమె తన సర్వ్‌పై పట్టు నిలుపుకొని, 4-2 ఆధిక్యం కోసం ఒక బ్రేక్‌ను దక్కించుకుని, 32 నిమిషాల్లోనే మొదటి సెట్‌ను ముగించింది. ప్రపంచ ర్యాంకింగ్‌లో 53వ స్థానంలో ఉన్న సోన్మెజ్, రెండవ సెట్‌లో తన ఆటతీరును పెంచి, గౌఫ్ లయను దెబ్బతీయడానికి దూసుకెళ్లింది. ఆరంభంలోనే బ్రేక్ ఎదుర్కొన్న ఆమె, ఆ తర్వాత కోలుకుని మూడు బ్రేక్‌పాయింట్ అవకాశాలను సృష్టించుకుంది. అయితే, గౌఫ్ ఆ మూడింటినీ కాపాడుకుని, 16వ పాయింట్ వద్ద తన సర్వ్‌ను నిలబెట్టుకుంది. తిరిగి గౌఫ్ పుంజుకుని 4-3 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది మరియు తన ఆధిక్యాన్ని నిలబెట్టుకుని విజయాన్ని పూర్తి చేసింది. అంతకుముందు, ఐదవ సీడ్ మిర్రా ఆండ్రీవా, ప్రపంచ నంబర్ 36 జానిస్ టెన్‌ను 6-2, 6-2 తేడాతో ఓడించి అద్భుతమైన ఆరంభాన్ని సాధించింది. 19 ఏళ్ల ఈ రష్యన్ క్రీడాకారిణి న్యూయార్క్‌లో వరుసగా నాలుగో ఏడాది కూడా రెండో రౌండ్‌కు చేరుకుంది.




వాణిజ్యం

### కృత్రిమ మేధ ఉద్యోగాలకు

# భారీ డిమాండ్


**న్యూఢిల్లీ,సెప్టెంబరు 2:** భారత్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌సంబంధిత ఉద్యోగాలకు డిమాండ్ పెరుగుతోంది. దీంతో ఈ రంగంలో పనిచేసే ఉద్యోగుల జీతాలు 2024 నుంచి 2026 మధ్య ఏకంగా 23 శాతం పెరిగాయి. అదే సమయంలో కొన్ని సంప్రదాయ టెక్నాలజీ ఉద్యోగాల్లో వేతనాలు తగ్గినట్లు ఉద్యోగాల వేదిక ఫౌండిట్ వెల్లడించింది. 2025లో ఎఐ ఉద్యోగాల జీతాలు యేడాది ప్రాతిపదికన 12 శాతం పెరిగాయి. ట్రాక్ చేసిన విభాగాల్లో ఇదే అత్యధిక వృద్ధి. కంప్యూటర్ అండ్ నెట్‌వర్క్ సెక్యూరిటీ, సెమీకండక్టర్లలో 9 శాతం చొప్పున వేతనాలు పెరిగాయి. మరోవైపు కంప్యూటర్ హార్డ్‌వేర్, ఈకామర్స్ రంగాల్లో జీతాలు తగ్గాయి. ఐటీ సర్వీసెస్‌లో మాత్రం పెద్దగా మార్పు కనిపించలేదు. ఎఐ రంగంలో 3 యేళ్ల అనుభవం ఉన్న ఉద్యోగులకు యేడాదికి రూ.8.87 లక్షల నుంచి రూ.15.41 లక్షల వరకు వేతనం లభిస్తోంది. 15 యేళ్లకు పైగా అనుభవం ఉన్నవారికి ఇది రూ.70.99 లక్షల నుంచి రూ.89.24 లక్షల వరకు చేరుతోంది. ప్రత్యేక నైపుణ్యాలు అవసరమైన కంపెనీలు, ఎఐ స్టార్టప్‌లు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు ఎక్కువగా ఉండటంతో దేశంలో అత్యధిక జీతాలు అందించే మార్కెట్‌గా బెంగళూరు నిలిచింది. అక్కడ సీనియర్ ఎఐ నిపుణులకు రూ.61.70 లక్షల నుంచి రూ.91.25 లక్షల వరకు వేతనం లభిస్తోంది. ఢిల్లీ, ముంబైతో పోలిస్తే ఇది దాదాపు 10-15 శాతం ఎక్కువ. హైదరాబాద్ కూడా వేగంగా ఎదుగుతున్న మార్కెట్‌గా నివేదిక పేర్కొంది. సైబర్ సెక్యూరిటీలో సీనియర్ ఉద్యోగులకు రూ.97.81 లక్షల వరకు వేతనం లభిస్తోంది. ట్రాక్ చేసిన విభాగాల్లో ఇదే అత్యధిక వేతన పరిమితి. ఇదే సమయంలో ఐటీ, ఐటీ సర్వీసెస్‌లో 3 యేళ్ల అనుభవం ఉన్నవారి జీతాలు రూ.2.68 లక్షల నుంచి రూ.5.08 లక్షల వరకు ఉన్నాయి. 15 యేళ్లకు పైగా అనుభవం ఉన్నవారికి రూ.57.55 లక్షల నుంచి రూ.72.13 లక్షల వరకు లభిస్తున్నాయి. ఈ రెండు విభాగాల్లో గతేడాది జీతాలు 1శాతం తగ్గాయి.

## 0.5శాతానికి పెరిగిన కరెంటుఖాతా లోటు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** భారత్ కరెంట్ అకౌంట్ లోటు ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 4.2 బిలియన్ డాలర్లకు, అంటే జిడిపిలో 0.5 శాతానికి పెరిగింది. గత యేడాది ఇదే త్రైమాసికంలో ఈలోటు 3.4 బిలియన్ డాలర్లు లేదా జిడిపిలో 0.4శాతంగా నమోదైంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన ప్రాథమిక బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్ గణాంకాల్లో ఈ వివరాలు వెల్లడయ్యాయి. కమోడిటీ వాణిజ్యలోటు భారీగా పెరగడమే క్యాడ్ విస్తరణకు ప్రధాన కారణంగా నిలిచింది. సేవల రంగం నుంచి పెరిగిన నికర ఆదాయం, వ్యక్తిగత నగదు బదిలీలు పెరిగినప్పటికీ పెరిగిన వాణిజ్య లోటును పూర్తిగా భర్తీ చేయలేకపోయాయి. తొలి త్రైమాసికంలో భారత్ వస్తు వాణిజ్య లోటు 86.1 బిలియన్ డాలర్లకు పెరిగింది. గత యేడాది ఇదే కాలంలో ఇది 68.9 బిలియన్ డాలర్లుగాఉంది. ఈ త్రైమాసికంలో వస్తు ఎగుమతులు 112.7 బిలియన్ డాలర్ల నుంచి 132 బిలియన్ డాలర్లకు పెరిగాయి. అదే సమయంలో దిగుమతులు 181.6 బిలియన్ డాలర్ల నుంచి 218 బిలియన్ డాలర్లకు చేరాయి. వాణిజ్య లోటులో ప్రధాన భాగమైన పెట్రోలియం, ఆయిల్, లూబ్రికెంట్స్ లోటుకూడా 32.2 బిలియన్ డాలర్ల నుంచి 37.6 బిలియన్ డాలర్లకు పెరిగింది. వాణిజ్య లోటు పెరుగుదలకు సేవల రంగం నుంచి వచ్చిన నికర ఆదాయం కొంతవరకు అడ్డుకట్ట వేసింది. నికర సేవల ఆదాయం గత యేడాది తొలి త్రైమాసికంలోని 47.9 బిలియన్ డాలర్ల నుంచి 51.6 బిలియన్ డాలర్లకు పెరిగింది. సేవల ఎగుమతులు 97.4 బిలియన్ డాలర్ల నుంచి 106.2 బిలియన్ డాలర్లకు, దిగుమతులు 49.5 బిలియన్ డాలర్ల నుంచి 54.6 బిలియన్ డాలర్లకు పెరిగాయి.

# స్టాక్ మార్కెట్లపై యుద్ధమేఘాలు




## సెన్సెక్స్, నిఫ్టీల్లో అమ్మకాల జోరు

**ముంబయి, సెప్టెంబరు 2:** పశ్చిమాసియాలో ముదిరిన యుద్ధ మేఘాలు భారత స్టాక్ మార్కెట్లను కుదిపేశాయి. అమెరికా, ఇరాన్ మధ్య రాజుకున్న దాడుల విలయం దెబ్బకు బుధవారం దేశీయ సూచీలు భారీ పతనాన్ని చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న ప్రతికూల సంకేతాలు, క్రూడ్ ఆయిల్ ధరలు భయపెట్టే స్థాయిలో పెరగడంతో ఇన్వెస్టర్లు భారీగా అమ్మకాలకు ఒడిగట్టారు. బిఎస్ఇ సెన్సెక్స్ 373.90 పాయింట్లు క్షీణించి 76,570.35 పాయింట్లవద్ద స్థిరపడితే నిఫ్టీ 50 సూచీ కూడా141.35 పాయింట్లు క్షీణించి 23,914,45 పాయింట్లవద్ద ట్రేడింగ్ ముగించింది. మూడు సెషన్లలో సెన్సెక్స్ 0.90శాతం, నిఫ్టీ 1.08శాతం క్షీణించాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీ 0.55శాం, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా 0.51శాతం చొప్పున క్షీణించాయి. బిఎస్ఇలో 1914 షేర్లు లాభపడితే 2428 షేర్లు క్షీణించగా 242 షేర్లు స్థిరంగా కొనసాగాయి. బ్రెంట్‌ముడిచమురు అక్టోబరు సెటిల్‌మెంట్‌ధర 22 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 94.87 డాలర్లుగా కొనసాగితే విదేశీ కరెన్సీ మార్కెట్‌లో భారత్ రూపాయి 95.97వద్ద స్థిరపడింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్స్‌ధరలు 0.89శాతం పెరిగి రూ.1,50,378కి చేరాయి.

అమెరికా జరిపిన వైమానిక దాడులకు ప్రతిగా ఇరాన్ విరుచుకుపడటంతో అంతర్జాతీయ చమురు మార్కెట్ భగ్గుమంది. బ్రెంట్ క్రూడ్ ధర ఏకంగా 5 శాతం వరకు ఎగబాకి బ్యారెల్‌కు 95.4 నుండి 96 డాలర్ల స్థాయికి చేరింది. చమురు అవసరాల కోసం విదేశాలపైనే ఎక్కువగా ఆధారపడే మన భారతదేశానికి ఇది కోలుకోలేని దెబ్బ. చమురు ధరలు పెరిగితే దేశంలో ద్రవ్యోల్బణం పెరగడంతో పాటు, దిగుమతి బిల్లులు భారం కావడం ఖాయం. ఆసియా వ్యాప్తంగా ఉన్న ప్రధాన స్టాక్ మార్కెట్లు అన్నీ నష్టాల బాటపట్టాయి. సౌత్ కొరియా కోస్పి ఏకంగా 3 శాతానికి పైగా పడిపోగా, జపాన్ నిక్కీ కూడా అదే బాటలో పతనమైంది. అటు అమెరికాలోని వాల్ స్ట్రీట్ మార్కెట్లు, యూఎస్ 10 ఇయర్స్ బాండ్ రాబడులు 4.79 శాతానికి చేరుకోవడం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. అమెరికాలో వడ్డీ రేట్లు మళ్లీ పెరిగే అవకాశం ఉందన్న సంకేతాలతో విదేశీ ఇన్వెస్టర్లు భారత మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను వెనక్కి తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. చమురు ధరల ధాటికి పెట్రోలియం, పెయింట్స్, టైర్, విమానయాన రంగానికి చెందిన కంపెనీల షేర్లు విపరీతంగా నష్టపోయాయి.

హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్, ఐఒసి వంటి ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు సియట్, జేకే టైర్, ఎంఆర్ఎఫ్ వంటి టైర్ తయారీదారులు, పెయింట్ రంగంలో ఏషియన్ పెయింట్స్, విమానయాన దిగ్గజం ఇండిగో షేర్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఈ పతనంలోనూ ప్రభుత్వ రంగ దిగ్గజం కోల్ ఇండియా మెరుపులు మెరిపించింది. ఆగస్టు నెలలో బొగ్గు సరఫరా 5.5 శాతం పెరిగిందన్న వార్తలతో పాటు, తన అనుబంధ సంస్థ ఐపీఓ ప్రతిపాదనల కారణంగా కోల్ ఇండియా షేరు ఏకంగా 3.6 శాతం లాభంతో ముగిసింది.

### ఐసిఐసిఐ బ్యాంక్‌కు

# విదేశీ డిపాజిట్లలో ర్యాలీ

### బైరేటింగ్ ఇచ్చిన యుబిఎస్, సిటీ సంస్థలు




**ముంబయి,సెప్టెంబరు 2:** ప్రైవేట్ రంగ ప్రముఖ బ్యాంక్ ఐసిఐసిఐ బ్యాంక్ విదేశీ డిపాజిట్ల ద్వారా గతనెలాఖరునాటి మొత్తం 17.88 బిలియన్ డాలర్లు సమీకరించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ప్రకటించిన రాయితీ స్వాప్ సదుపాయం ముగిసిన తేదీ కూడా ఆగస్టు 31నే కావడం గమనార్హం. ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో దేశ బాహ్య రంగాన్ని బలోపేతం చేయడం, విదేశీ మారక ద్రవ్య లభ్యతను పెంచడం కోసం ఆర్‌బిఐ జూన్‌లో ఈ సదుపాయాన్ని ప్రకటించింది.ఆర్థిక మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం ఆగస్టు 21 నాటికి దేశంలోని బ్యాంకులు ఎఫ్‌సిఎన్‌ఆర్(బి) డిపాజిట్ల రూపంలో 65.40 బిలియన్ డాలర్లు సమీకరించాయి.ఐసిఐసిఐ బ్యాంక్‌పై బ్రోకరేజీల విశ్వాసంఎఫ్‌సీఎన్‌ఆర్(బి) డిపాజిట్ల సమీకరణలో ఐసిఐసిఐ బ్యాంక్ అంచనాలను మించి రాణించడంతో అంతర్జాతీయ బ్రోకరేజీ సంస్థలు యుబిఎస్, సిటీ బ్యాంక్‌పై సానుకూలంగా ఉన్నాయి. ఇరు సంస్థలు ఐసిఐసిఐ బ్యాంక్‌కు బై రేటింగ్ కొనసాగించాయి. యుబిఎస్ షేర్‌కు రూ.1,800, సిటీ రూ.1,770 టార్గెట్ ధరను నిర్ణయించాయి.బ్యాంక్ 17.88 బిలియన్ డాలర్ల ఎఫ్‌సీఎన్‌ఆర్(బి) డిపాజిట్లను సమీకరించడం అంచనాలకు మించి ఉందని యుబిఎస్, సిటీ పేర్కొన్నాయి. ఈ భారీ సమీకరణతో ఐసిఐసిఐ బ్యాంక్ బ్యాలెన్స్‌షీట్‌ను గణనీయంగా విస్తరించుకునే అవకాశం ఉందని అభిప్రాయపడ్డాయి. సిటీ అంచనా ప్రకారం ఈ డిపాజిట్ల ర్యాలీవల్ల 2027 ఆర్థిక సంవత్సరంలో నికర వడ్డీ ఆదాయం, ప్రీ ప్రొవిజన్ ఆపరేటింగ్ ప్రాఫిట్‌లు 2.53 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. రానున్న రెండు త్రైమాసికాల్లో బ్యాంక్ మొత్తం నికరవడ్డీమార్జిన్ 10-20 బేసిస్ పాయింట్లు తగ్గే అవకాశం ఉందని సిటీ పేర్కొంది. ఈమార్జిన్ తగ్గుదల బ్యాంక్ వేగవంతమైన వృద్ధికి సంబంధించిన వ్యూహాత్మక పరిణామమేనని యూబీఎస్, సిటీ అభిప్రాయపడ్డాయి. భవిష్యత్తులో సేకరించిన నిధులను ఎంత వేగంగా రుణాలుగా మళ్లిస్తారు, తక్కువ వ్యయంతో లభించిన డిపాజిట్లను ఎంత సమర్థవంతంగా వినియోగిస్తారు అన్నదానిపైనే మార్జిన్ల పునరుద్ధరణ ఆధారపడి ఉంటుందని పేర్కొన్నాయి.

### భారత్‌లో మూడురెట్లు పెరిగిన

## యుఎస్ పెట్టుబడులు



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 2:** భారతీయ సెక్యూరిటీల్లో అమెరికా పెట్టుబడులు గత పదేళ్లలో మూడురెట్లకు పైగా పెరిగింది.2015లో 130బిలియన్ డాలర్లుగా ఉన్న అమెరికా పెట్టుబడుల విలువ 2025 నాటికి 390 బిలియన్ డాలర్లకు చేరినట్లు అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ విడుదల చేసిన డేటా స్పష్టంచేస్తోంది. అమెరికా పెట్టుబడిదారులకు గణనీయమైన పోర్ట్‌ఫోలియో ఎక్స్‌పోజర్ ఉన్న 30 దేశాల జాబితాలో భారత్ 12వ స్థానంలో నిలిచింది. అమెరికా పెట్టుబడులు అత్యధికంగా కేమన్ దీవుల్లో ఉన్నాయి. అక్కడ అమెరికా పెట్టుబడుల విలువ 3.073 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. ఆ తర్వాత బ్రిటన్‌లో 2.007 ట్రిలియన్ డాలర్లు, కెనడాలో 1.886 ట్రిలియన్ డాలర్లు, జపాన్‌లో 1.483 ట్రిలియన్ డాలర్లు, ఐర్లాండ్‌లో 1.182 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు ఉన్నాయి.2025 చివరి నాటికి విదేశీ సెక్యూరిటీల్లో అమెరికా పోర్ట్‌ఫోలియో పెట్టుబడులపై నిర్వహించిన వార్షిక సర్వే ప్రాథమిక గణాంకాలను విడుదల చేశారు. ఈ సర్వేను అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్, ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ న్యూయార్క్, ఫెడరల్ రిజర్వ్ సిస్టమ్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సంయుక్తంగా నిర్వహించాయి. 2025 చివరి నాటికి విదేశీ సెక్యూరిటీల్లో అమెరికా పెట్టుబడుల మొత్తం విలువ సుమారు 19.3 ట్రిలియన్ డాలర్లుగా నమోదైంది. ఇందులో 15.3 ట్రిలియన్ డాలర్లు విదేశీ ఈక్విటీల్లో, 3.6 ట్రిలియన్ డాలర్లు దీర్ఘకాలిక రుణ సెక్యూరిటీల్లో, 0.4 ట్రిలియన్ డాలర్లు స్వల్పకాలిక రుణ సెక్యూరిటీల్లో ఉన్నాయి. భారతీయ ఈక్విటీల్లో అమెరికా పోర్ట్‌ఫోలియో పెట్టుబడుల విలువ 2025 చివరి నాటికి 380 బిలియన్ డాలర్లుగా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14